www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
శుక్రవారం 04 ఏప్రిల్ 2025
సంపుటి :06 సంచిక : 303 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH




## థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటన

- బ్యాంకాక్ చేరుకున్న ప్రధాని మోడీ


**న్యూఢిల్లీ,ఏప్రిల్3( వెలుతురు):**
ప్రధాని మోడీ బ్యాంకాక్ చేరుకున్నారు. అక్కడ ఘనస్వాగతం లభించింది. రెండు దేశాల పర్యటన కోసం గురువారం బయల్దేరి వెళ్లారు. గురువారం నుంచి థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ ఎయిర్‌పోర్టులో దిగగానే మోడీకి ఘనస్వాగతం లభించింది. థాయ్‌లాండ్ అధికారులతో పాటు 2 లో..

## అకాల వర్షాల పై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

- కీలకంగా చర్యలు తీసుకోండి అంటూ సీ ఎస్ కు ఆదేశాలు
- హైదరాబాద్ నగరం తో పాటు పలు జిల్లాలలో కురుస్తున్న వర్షం పై కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి: సీఎం



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 3:**
అకాల వర్షాల వల్ల హైదరాబాద్ నగరంలో ఉత్పన్నమైన పరిస్థితులను ఎదుర్కొనడానికి అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, 2 లో..






*ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రోజు రానే వచ్చింది. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న విమానాశ్రయ కల నెరవేరబోతోంది. అడవుల జిల్లా ఆదిలాబాద్‌లో త్వరలోనే విమానం ఎగరబోతోంది. ఆదిలాబాద్ పౌరవిమానాశ్రయానికి వాయుసేన గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో అటు ప్రజలు ఇటు పార్టీలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఆరు నెలల వ్యవధిలోనే రెండు ఎయిర్‌పోర్టులకు అనుమతులు సాధించడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికి దక్కిన ఫలితమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హర్షం వ్యక్తం చేయగా, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ నగేష్ కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.*

# నెరవేరబోతున్న దశాబ్దాల కల

### “ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ నగేష్ కేంద్రానికి ప్రత్యేక కృతజ్ఞతలు ”

**హైదరాబాద్, ఏప్రిల3( వెలుతురు):**
ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఓకే చెప్పింది. విమానాశ్రయంతో పాటు వాయుసేన శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు లేఖలో తెలిపింది. ఈ శుభవార్తతో ఆదిలాబాద్ ప్రజానీకం మురిసిపోతోంది. పార్టీలకు అతీతంగా ఆదిలాబాద్ విమానశ్రయ ఏర్పాటు అంశంపై హర్షం వ్యక్తమవుతోంది. మామునూరు ఏర్పాటు తరహాలోనే ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ అనుమతుల ఘనత మాదంటే మాదంటున్నాయి అధికార, ప్రతిపక్షాలు. ఏది ఏమైనా దశాబ్దాల కల నెరవేరబోతుండటంతో ఇన్నాళ్లకైనా అడవుల జిల్లాకు మంచి రోజులు రాబోతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తోంది జిల్లా ప్రజానీకం. ఆదిలాబాద్ విమానశ్రయ కల ఇప్పటి కాదు.. స్వాతంత్ర్యానికి ముందే ఇక్కడ విమానాలు ఎగిరిన ఘన చరిత్ర జిల్లా సొంతం. నిజాం కాలంలో యుద్ధవిమానాలకు ఊపిరిపోసిన చరిత్ర ఆదిలాబాద్‌కు ఉంది. 1930లోనే యుద్ధభూమికి వెళ్లే యుద్ధ విమానాలకు ఇంధనం నింపడానికి ఏకంగా 369 ఎకరాల భూమిలో ఏరోడ్రోమ్‌ను స్థాపించారు అప్పటి నిజాం రాజులు. 1947లో స్వాతంత్ర్యానంతరం ఈ ఏరోడ్రమ్ భారత వైమానిక దళం నియంత్రణలోకి వెళ్లాయి. 1970 చివరి వరకు పైలట్లకు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగించే హెలికాప్టర్లకు ఇంధనం నింపే కేంద్రంగా ఉపయోగించారు. 2014లో ఏరోడ్రోమ్‌ను పూర్తి స్థాయి వైమానిక దళ స్టేషన్‌గా మార్చాలని IAF ప్రతిపాదించింది. అదిగో అప్పటినుండి ఇప్పటి దాకా ఆ ఏరోడ్రమ్ లో ఎప్పుడెప్పుడు విమానం ఎగురుతుందా.. మా జిల్లా తలరాత ఎప్పుడు మారుతుందా అని ఎదురు చూడటం తప్ప, కల సాకారమయ్యే ఆశ కనిపించడం లేదంటూ



ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చింది జిల్లా ప్రజానీకం. ఎట్టకేలకు వాయి సేన గ్రీన్ సిగ్నల్ తో ఆకాశమంతా ఆశలను మోసుకొచ్చినట్లైంది. 2 లో..

## సుప్రీం ఆదేశాలను పాటిస్తాం
### స్పష్టం చేసిన మంత్రులు

**హైదరాబాద్,ఏప్రిల్3( వెలుతురు):**
సుప్రీంత ఆదేశాల మేరకు నడుచుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు కంచ గచ్చిబౌలి భూములపై డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఐటీ-, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుల సంయుక్త ప్రకటన చేశారు. కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు కోర్టు ఆదేశాలను పాటిస్తామని తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం 2 లో..

## గచ్చీబౌలి భూములపై ప్రభుత్వానికి షాక్

- చెట్ల నరికివేతపై ధర్మాసనం సీరియస్
- చట్టాన్ని ఎలా చేతుల్లోకి తీసుకుంటారు
- ఎలాంటి పనులు చేపట్టవద్దన్న సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ,ఏప్రిల్3( వెలుతురు):**
కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దంటూ స్టే విధించింది.




తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది. 2 లో..

## రాష్ట్రంలో పలుచోట్ల వర్షం

- ఉరుములు,మెరుపులతో భారీ వాన
- పాలమూరు జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి
- హైదరాబాద్‌లో భారీ వర్షంతో పలు ప్రాంతాలు జలమయం
- ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారుల ఇక్కట్లు
- అధికారులను అప్రమత్తంచేసిన సిఎం రేవంత్
- నగరంలో తక్షణ చర్యలు చేపట్టాలన్న మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఏప్రిల్3 ( వెలుతురు):**
రాష్ట్రంలోని పలు జిల్లాలో పిడుగులు, మెరుపులతో అకాల వర్షం కురిసింది. మహబూబ్‌నగర్ జిల్లాలో పిడుగుపడి ఇద్దరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. అమ్రాబాద్ ఉమ్మడి మండలంలోని పదర




కోడోనిపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం పిడుగుపడింది. కండ్లగుంట గ్రామ సమీపంలో వేరుశనగ పంట పొలాల్లో కూలి పనులు చేస్తుండగా పిడుగుపడి సుంకరి సైదమ్మ, వీరమ్మ అనే కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా సుంకరి లక్ష్మమ్మకు తీవ్ర 2 లో..

## డిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులను కలిసిన బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.





**ఢిల్లీ వెలుతురు ఏప్రిల్ 03:**
గురువారం రోజున ఢిల్లీలోని పార్లిమెంట్ హౌస్ లో కేంద్ర రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి గారిని మరియు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు గారిని పార్లమెంట్ 2 లో..

## తిరుపతి-పళని బస్ సర్వీస్ ప్రారంభం

- పుణ్యక్షేత్రాల సందర్శనకు మంచి అవకాశం
- మంగళగిరిలో ప్రారంభించిన డిప్యూటి సిఎం పవన్



**అమరావతి,ఏప్రిల్3( వెలుతురు):**
తిరుపతి - పళని బస్సు సర్వీసును డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభోత్సవం చేశారు. భక్తుల అవసరాలను అర్థం చేసుకున్నాను.. అందుకే తిరుపతి-పళని బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నాం అన్నారు.. మంగళగిరి జనసేన కార్యాలయంలో తిరుపతి - పళని బస్సు 2 లో..

## డ్రోన్ కార్పొరేషన్ స్వతంత్ర విభాగంగా ఏర్పాటు

- అనకాపల్లి జిల్లాలో క్యాపిటివ్ పోర్టుకు అనుమతి
- ప్రీమియం హోటళ్ల బార్ లైసెన్స్ ఫీజు తగ్గింపు
- మీడియా నూతన అక్రిడేషన్ల నిబంధనలకు ఆమోదం
- ఎపి కేబినేట్‌లో పలు అంశాలపై చర్చ

**అమరావతి, ఏప్రిల్3 ( వెలుతురు):**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. డ్రోన్ కార్పొరేషన్ స్వతంత్ర విభాగంగా ఏర్పాటుకు



ఆమోదం తెలిపారు. అనకాపల్లి జిల్లాలో క్యాపిటివ్ పోర్టుకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. విద్యుత్ శాఖలో రూ.710 కోట్ల రుణం కోసం హడ్కోకి ప్రభుత్వ గ్యారెంటీ ఇస్తూ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. సాగర్ ఎడుమ కాలువ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీలో త్రీస్టార్ సహా ఇతర ప్రీమియం హోటళ్ల అభివృద్ధికి బార్ లైసెన్స్ ఫీజు తగ్గింపు ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖల్లో వివిధ జీవోల రేటిఫికేషన్‌కు కూడా ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. మీడియా అక్రిడేషన్ల నూతన నిబంధనలకు ఆమోదం తెలిపింది. నాగార్జునసాగర్ ఎడమ కాలువపై చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భాగంగా వెంపాడులో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సుమారు రూ.45 కోట్ల నిధుల 2 లో..

## రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

- సభలో ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్
- బిల్లు రాజ్యాంగంపై దాడి అన్న సోనియా



**న్యూఢిల్లీ,ఏప్రిల్3 ( వెలుతురు):**
సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎగువసభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. ఈ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది.



విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. రాజ్యసభలోనూ దీనిపై చర్చ కోసం 8 2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## అకాల వర్షాల పై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

ఈదురుగాలుల కారణంగా తలెత్తిన పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ సహాయక చర్యల కోసం అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు,నగరంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రదేశాల్లో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్ఎంసీ, పోలీసు, హైడ్రా విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సీఎం ఆదేశించారు.

విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి సరఫరాను పునరుద్ధరించాలని చెప్పారు. జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అన్నారు. పోలీసులు క్షేత్రస్థాయిలో ఉండి ట్రాఫిక్ సమస్యను ఎక్కడికక్కడ పరిష్కరించాలని చెప్పారు.పలు జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లా కలెక్టర్లు, పోలీసు యంత్రాంగం, ఇతర అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## సుప్రీం ఆదేశాలను పాటిస్తాం

కోరిన సమాచారాన్ని గడువులోపు పంపిస్తామని వెల్లడించారు. సుప్రీంకోర్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి విశ్వాసం ఉందని.. న్యాయం గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులపై కఠినంగా వ్యవహరించవద్దని అదనపు డీజీ సైబరాబాద్ కమిషనర్లను మంత్రులు ఆదేశించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వం వేలం వేయడాన్ని నిరసిస్తూ విద్యార్థిలోకం నిరసన వ్యక్తం చేస్తుంది. ఈ నేపథ్యంలో కంచ గచ్చిబౌలి ఐఈ÷ఖ భూముల విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఐ-ష.. కంచ గచ్చిబౌలి స్థలాల్లో ఎలాంటి పనులు చేయొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. వెంటనే పనులన్నీ ఆపేయాలని.. హైకోర్ట్ రిజిస్టర్ ఇచ్చిన నివేదికలో చాలా కీలక అంశాలు ఉన్నాయని సుప్రీంకోర్టు తెలిపింది. ప్రభుత్వం నెల రోజుల్లో నిపుణుల కమిటీ- వెయ్యాలని ఆదేశించింది. 6 నెల్లలోపు కమిటీ నివేదిక ఇవ్వాలని సూచించింది. ఫారెస్ట్ ను నాశనం చేసే కార్యక్రమం జరుగుతోంది. చెట్లు-.. నెమళ్ళు.. పక్షులు.. వన్య ప్రాణులు ఉన్నాయి. వంద ఎకరాలను ఎలా కొట్టేశారు. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా సీఎస్ బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు మంత్రులు స్పందించారు. సుప్రీం ఆదేశాలు పాటిస్తామని అన్నారు.

## డిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులను కలిసిన బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

హౌస్ లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాదు జిల్లా లోని జాతీయ రహదారుల విషయమై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి గారిని కలసి వినతి పత్రం అందించడం జరిగింది. ఆదిలాబాద్ విమానయానా ఏర్పాటు దృష్ట్యా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గారిని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్,, ఆదిలాబాద్ ఎంఎల్ఏ పాయల్ శంకర్, ముధోల్ ఎంఎల్ఏ పవార్ రామరావు పాటిల్ మరియు సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు లు పాల్గొన్నారు.

## గచ్చీబౌలి భూములపై ప్రభుత్వానికి షాక్

మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. దీన్ని చాలా సీరియస్ అంశంగా పరిగణించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది. విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను ఉన్నత న్యాయస్థానం పరిశీలించింది. అలాగే మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు అమికస్ క్యూరీ పరమేశ్వర్ ఉంచగా.. వాటినీ పరిశీలించింది. కాగా, ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఇంత అత్యవసరంగా భూముల్లో చెట్లు- తొలగించి పనులు చేపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 15న నియమించిన కమిటీలోని అధికారులు సైతం సమాధానం చెప్పాలని హుకుం జారీ చేసింది. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటు-ందని తెలిపింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా.. చెట్లు కొట్టేసే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది. వందల కొద్దీ యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఏంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం చేపట్టిన పనులపై స్టే విధించింది ఉన్నత న్యాయస్థానం. అయితే సుప్రీంకోర్టు తీర్పుపై హెచ్‌సీయూ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గాలంటూ డిమాండ్ చేస్తున్నారు. గో బ్యాక్ పోలీస్ అంటూ నినాదాలు చేస్తున్నారు. భారీ వర్షంలోనూ నిరసనలు తెలుపుతున్నారు. విద్యార్థుల నినాదాలతో యూనివర్శిటీ ప్రాంగణం దద్దరిల్లుతోంది.

## తిరుపతి-పళని బస్ సర్వీస్ ప్రారంభం

సర్వీస్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు.. ముఖ్య అతిథిగా డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ హాజరుకాగా.. ఈ కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎండీ ద్వారకా తిరుమలరావు పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వేద ఆశీర్వచనం చేశారు వేద పండితులు.. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. మురుగన్ ఆలయాల సందర్శనలో భాగంగా పళని ఆలయానికి వెళ్లినప్పుడు కొందరు భక్తులు తిరుపతి బస్సు కావాలని విజ్ఞప్తి చేశారు.. భక్తుల విజ్ఞప్తి మేరకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లగానే ఆమోదించారు.. తిరుపతి - పళని బస్సు సర్వీస్ ప్రారంభించటం ఆనందకరంగా ఉందన్నారు.. మురుగన్ భక్తుల కోరిక బలీయంగా ఉంది కాబట్టే అనుకున్న అర గంటలోనే శాంక్షన్ వచ్చింది.. ఇది భక్తులకు చాలా సౌకర్యంగా ఉంటుంది.. ఎంతో కాలంగా పళని వాసులు తిరుపతి బస్సు సర్వీస్ కోసం ఎదురు చూశారు.. ఫిబ్రవరిలో నేను వెళ్లిన సమయంలో భక్తుల అవసరాలను అర్థం చేసుకుని బస్సు ఏర్పాటు- చేశాం అన్నారు.. కొత్త సర్వీస్ తో ప్రయాణ సమయం తగ్గుతుంది.. ఈ బస్సుతో సమీప ఆలయాలు కూడా సందర్శించవచ్చు.. ఈ బస్సు వల్ల రెండు ప్రాంతాల భక్తులకు ఉపయోగకరంగా ఉంటు-ంది.. బస్సు సర్వీస్ కు తోడ్పడిన సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్..ధన్యవాదాలు తెలిపారు

## డ్రోన్ కార్పొరేషన్ స్వతంత్ర విభాగంగా ఏర్పాటు

మంజూరుకు ఆమోదం తెలిపింది. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును జలహారతి కార్పొరేషన్ పేరిట ప్రత్యేక వాహక ప్రాజెక్టుగా పరిగణిస్తూ ఎపి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్‌ను (ఏపీడీసీ) ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటె-డ్ (ఏపీఎస్ఎఫ్ఎల్) నుంచి విడదీసి స్వతంత్ర సంస్థగా ఏర్పాటు- చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో డ్రోన్ సంబంధిత అంశాలన్నింటికీ నోడల్ ఏజెన్సీగా ఏపీడీసీ వ్యవహరించనుంది. యువజన, పర్యాటక శాఖ జీవోల ర్యాటిఫికేషన్‌కు ఆమోదం తెలిపింది. జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు- చేసేందుకు ఆమోదం. జలహారతి కార్పొరేషన్ ద్వారా పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు రూపకల్పనకు ఆమోదం ఇచ్చింది. ఈ సమావేశంలో డిప్యూటీ- సిఎం పవన్ కళ్యాణ్, ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, వివిధశాఖల మంత్రులు, ప్రభుత్వ ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటన

భారతీయులు భారీ స్వాగతం పలికారు. తొలుత రెండు రోజుల పాటు థాయ్‌లాండ్‌లో మోడీ పర్యటించనున్నారు. థాయ్‌లాండ్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో మోడీ పాల్గొనన్నారు. పర్యటనలో భాగంగా థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో కూడా భేటీ అయి ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. ఇక సాయంత్రం బిమ్‌స్టెక్ సదస్సులో మోడీ పాల్గొంటారు. ఈ సదస్సులో భారత్‌తో పాటు- థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొననున్నారు. ఇక ఈ సదస్సులో సాంకేతిక, ఆర్థిక సహకారంపై చర్చించనున్నారు.

# నెరవేరబోతున్న దశాబ్దాల కల

2017లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఏరోడ్రోమ్‌ను ఆనుకుని ఉన్న కచ్చంటి, ఖానాపూర్, తంతోలి, అనుకుంట గ్రామాల పరిధిలో 1,592 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు గుర్తించడంతో విమానాశ్రయ ఆశలకు ఊపిరిపోసినట్టైంది. 2018లో ఇదే హామీని ఎన్నికల్లో తెర మీదకి తెచ్చిన బీజేపీ, ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో 2019లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో విమానాశ్రయం ఏర్పాటుకు ఉన్న పరిస్థితులపై ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్ అమిత్ కుమార్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నీరజ్ గుప్తాలతో కూడిన బృందం సర్వే చేసి ఓ రిపోర్ట్ ను కేంద్రానికి పంపింది. తాజాగా 2023 లోను బీజేపీ ఎన్నికల హామీలోకి చేరిన విమానశ్రయ ఏర్పాటు తాజాగా ఎయిర్ క్రాఫ్ట్ కు కేంద్రం, వాయిసేన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆదిలాబాద్ జిల్లా వాసుల కల నెరవేరే సమయం ఆసన్నమైంది. విమానాశ్రయం ఏర్పాటుకోసం ఇప్పటికే ఆదిలాబాద్ శివారులో 369 ఎకరాలు విమానాశ్రయ భూములు ఉన్నాయి. వీటితో పాటు ఎయిర్ స్ట్రిప్ నిర్మాణానికి ఆదిలాబాద్ శివారులోని ఖానాపూర్‌లో 481.16 ఎకరాల పట్టా భూములు, 50 ఎకరాల అసైన్డ్ భూములు, అనుకుంటలో 535.38 ఎకరాల పట్టా భూములు, 34.04 ఎకరాల అసైన్డ్ భూములు, తంతోలిలో 261.27 ఎకరాల పట్టా భూములు, 5.02 ఎకరాల అసైన్డ్ భూములు కేటాయించాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. మొత్తంగా 1590 ఎకరాల్లో విమానశ్రయాన్ని నిర్మాణం చేయాలని అధికారులు 2019 లోనే కేంద్రానికి రిపోర్ట్ పంపించారు. విద్యుత్, నీరు, రోడ్లు, భవనాల కోసం 40 కోట్ల నిధులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. 2019కి ముందు నుండే ఈ ప్రాంతంలో బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి అనుమతులు నిలిపేశారు. ఎయిర్‌ఫోర్స్ విభాగం అధికారులు కూడా ఇప్పటికే 12 సార్లు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో విమానాశ్రయం నెలకొల్పితే ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని.. అంతర్జాతీయ స్థాయిలో ఈ మూడు జిల్లాలకు గుర్తింపు వస్తుందని.. ఉత్తర భారతంతో తెలంగాణకు రాకపోకలు పెరిగి వ్యాపారంతో పాటు ఉన్నతాధికారులు, జాతీయ నాయకుల తాకిడి పెరుగుతుందని అంతా కోరుకుంటున్నారు. ఇటీవల ఎంపీ నగేశ్ ఇటీవల పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని కలిసి వినతి పత్రం అందించడం.. అటు రాష్ట్ర ప్రభుత్వం తరుపున సీఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని పలు మార్లు ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ కు అనుమతులు ఇవ్వాలంటూ కోరడం.. శాసన సభలో ఆదిలాబాద్ విమానశ్రయ అంశాన్ని లేవనెత్తడం జరిగాయి. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సైతం ఆదిలాబాద్ అభివృద్దికి, విమానాశ్రయ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కలిసిరావాలని కోరడం.. అందరూ ఆశించినట్టుగానే కేంద్రం నుండి ఆదిలాబాద్ విమానాశ్రయ ఏర్పాటుపై సానుకూల ప్రకటన రావడంతో అన్నీ అనుకున్నవి అనుకున్నట్టుగా జరిగితే త్వరలోనే ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ ఆశలు నెరవేరినట్టే.

# రాష్ట్రంలో పలుచోట్ల వర్షం

(మొదటి పేజీ తరువాయి..)

గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొని ఉన్నాయి. గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న హైదరాబాద్ నగరవాసులను వరుణుడు పలకరించాడు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలో వర్షం కురిసింది. దీంతో నగర వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. హిమాయత్‌నగర్, కోఠి, అమీర్‌పేట, బోరబండ, జూబ్లీహిల్స్, ఎల్బీనగర్, హయత్‌నగర్, మేడ్చల్, విద్యానగర్, కోఠి, అబిడ్స్ తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఖైరతాబాద్‌లోని మెర్క్యూరీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. అకాల వర్షంతో హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాష్ట్ర సచివాలయం ముందుభాగం చెరువును తలపిస్తోంది. ఛార్మినార్‌లోని ఓ మినార్‌పై నుంచి కొంత మట్టి కిందపడింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. వివిధ చోట్ల రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మలక్‌పేట వంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. రాజ్‌భవన్ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింద భారీగా నీరు చేరింది. పలుచోట్లు- చెట్లు- కూలిపోయాయి. స్తంభాలు ఒరిగిపోయాయి. ఖైరతాబాద్- పంజాగుట్ట మధ్య వాహనాల రాకపోకు నిలిచిపోయాయి. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని హైదరాబాద్ నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ ను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు- ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల పై నీటి నిల్వలు లేకుండా ట్రాఫిక్ సమస్య, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, విభాగాలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేపట్టే సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో హైదరాబాద్ లో ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు.

జీహెచ్ ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎర్రమంజిల్ ప్రాంతంలో చెట్టు- కూలడంతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ ఐఆర్టి టీమ్స్ వాటిని క్లియర్ చేసింది. సెక్రటేరియట్, రాజ్ భవన్ రోడ్, మసబ్ ట్యాంక్ పరిసర ప్రాంతాలతో పాటు- నగరంలో ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు వెంట వెంటనే నీటిని తొలగించాలని ఆదేశించారు. ప్రధాన రోడ్లపై వరద ప్రభావం వల్ల ట్రాఫిక్ ఏర్పడిందని అరగంటలోపు వాటర్ క్లియర్ చేస్తామని అధికారులు తెలిపారు. డ్రైనేజీ పొంగిపొర్లకుండా రఫూశి జెట్టింగ్ మిషన్స్ ద్వారా అరికడుతున్నారు. పోలీస్, జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, విద్యుత్ అధికారులు సమన్వయం చేసుకొని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# రాజ్యసభకు చేరినవక్ఫ్ సవరణ బిల్లు

(మొదటి పేజీ తరువాయి..)

గంటలు కేటాయించారు. అవసరమైతే సమయాన్ని పెంచనున్నారు. అనంతరం ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం ఉండటంతో బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుంది. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంపై నిస్సిగ్గుగా దాడి జరిగిందని అభిప్రాయపడ్డారు. గురువారం రాజ్యసభలోకి వెళ్లే ముందు సోనియాగాంధీ మీడియాతో మాట్లాడారు. సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే వక్ఫ్ బిల్లును ఆమోదించినట్లు-గా వ్యాఖ్యానించారు. దిగువ సభలో బిల్లును బుల్డోజర్ చేశారని చెప్పారు. అలాగే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కూడా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకే సభలోకి తీసుకొస్తున్నారని సోనియాగాంధీ ధ్వజమెత్తారు. మోడీ నిర్ణయాలు కారణంగా దేశం అగాధంలోకి నెట్టబడుతోందని.. ఈ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం కాగితంపైనే ఉంటుంది.. అందుకే దాన్ని బుల్డోజర్ చేయడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయం కోసం ఎంపీలంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని.. తరచుగా గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. బుధవారం బిల్లుపై పార్లమెంట్‌లో వాడీవేడీగా చర్చ జరిగింది. దాదాపు 12 గంటల పాటు- అధికార-ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా ఓటింగ్ పడడంతో ఆమోదం పొందింది. బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు- వేయగా.. 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఇక గురువారం ఈ బిల్లు రాజ్యసభకు రానుంది. ఇక్కడ కూడా దాదాపు 8 గంటల పాటు-చర్చ జరగనుంది. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లుప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- (జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది.

## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు
# ముగిసిన ఇరుపక్షాల వాదనలు

- తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ,ఏప్రిల్3( వెలుతురు):**

తెలంగాణలో పార్టీ మారిన పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై విచారణ పూర్తయ్యింది. సుప్రీం తీర్పును రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై గురువారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇదే అంశంపై బుధవారం కూడా సుదీర్ఘవిచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. స్పీకర్ తరఫున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. గురువారం స్పీకర్ కార్యదర్శి తరఫున సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ కార్యదర్శి తరఫున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించే విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవని సింఘ్వి తెలిపారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైనదని, ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని అన్నారు. అలాగే రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమైనదని, ప్రస్తుత ఆ అంశానికి సరిపోదని సింఘ్వి కోర్టుకు తెలిపారు. దీంతో రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుని అనర్హత విధించిందని జస్టిస్ గవాయ్ తెలిపారు. మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ అంటే ఏంటి అని సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. న్యాయవాదులు ఇలాంటి కేసుల విషయంలో వ్యవహరించే విధానం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతోందని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఇటీవల సీఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటలను కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది మరోసారి ప్రస్తావించారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావని, స్పీకర్ తరపున కూడా చెపుతున్నా అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను న్యాయవాది ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచి అయినా రక్షణ ఉంటుందని వ్యాఖ్యానించారని న్యాయవాది అన్నారు. దీంతో ముఖ్యమంత్రి కనీసం స్వీయ నియంత్రణ పాటించలేరా అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. గతంలో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని, ఆ తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా అని జస్టిస్ గవాయ్ అన్నారు. దీంతో అభిషేక్ మను సింఘ్వి మాట్లాడుతూ ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతం అని ధర్మాసనం పక్కన పెట్టింది. సీఎం మాటలు కోర్టు దిక్కారం కింద తీసుకోవాల్సి వస్తుందని జస్టిస్ గవాయ్ అన్నారు. మేము సంయమనం పాటిస్తున్నామని, మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు పిర్యాదు చేసిన తర్వాత కోర్టులో కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూసారని సింఘ్వి అన్నారు. సింగిల్ జడ్జి ఇచ్చిన సూచనలను సానుకూలంగా తీసుకుని ఉంటే కేసు ఇక్కడివరకు వచ్చేది కాదని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి విచారణకు వచ్చిన తర్వాతే నోటీసులు ఇచ్చారని గవాయ్ అన్నారు. ఈ క్రమంలో మణిపూర్ వ్యవహారం, రాణా కేసుతో పాటు మరికొన్ని అంశాలను అభిషేక్ సింఘ్వి కోర్టుకు వివరిస్తూ వాదనలు ముగించారు. అభిషేక్ మను సింఘ్వి వాదనలు ముగియడంతో.. పిటీషనర్ల తరపున కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది ఆర్యామ సుందరం మరోసారి చివరి వాదనలు వినిపించారు. మహారాష్ట్ర వ్యవహారం సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ నిర్ణయంపై సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చిందన్నారు. స్పీకర్‌కు తగిన ఆదేశాలు ఇవ్వడానికి సుప్రీంకోర్టుకు అన్ని అధికారాలు ఉన్నాయన్నారు. సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ తప్పక తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని రాజ్యాంగ ధర్మాసనం తీర్పులో పేర్కొందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. జనవరిలో సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించాక స్పీకర్ నోటీసులు ఇచ్చారని, మూడు వారాలు సమయం ఇచ్చారని, ఆ మూడు వారాల సమయం కూడా పూర్తి అయిందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. నోటీసులు పంపిన సమాచారం కూడా ప్రతిపక్ష నేతకు ఇవ్వలేదని న్యాయవాది పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు మరోసారి ప్రస్తావించారు. దీనిపై న్యాయవాది ముకుల్ రోహత్గీ అభ్యంతరం చెప్పారు. ధర్మాసనం కూడా తాము ఆ విషయంలోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణ సుప్రీంకోర్టులో ముగిసింది. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. అయితే 8 వారాల్లోగా తీర్పు ఇవ్వాలని సుప్రీం కోర్టును న్యాయవాది ఆర్యమ సుందరం కోరారు.



# కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ తో భేటీ అయిన రాష్ట్ర పీసీసీ చీఫ్, మంత్రులు, ఎమ్మెల్యేలు





(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 3:**

కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డా. వీరేంద్ర కుమార్ తో భేటి అయిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ,బీసీ ఎమ్మెల్యేలు.రాష్ట్రంలో కుల గణన చేసి అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్లు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపడం జరిగిందని మహేష్ కుమార్ కేంద్ర మంత్రికి వివరించారు. కేంద్రం ఆమోదించి రిజర్వేషన్లు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఢిల్లీలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,బీసీ ఎమ్మెల్యేలతో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బండి సంజయ్ బీసీ రిజర్వేషన్లు రాష్ట్రమే చేసుకోవచ్చు అని చెప్తున్నారు.మీరు కేంద్ర మంత్రి గా రాష్ట్రమే చేసుకోవచ్చు అని చెప్తే ఒక నిమిషంలో అమలు చేసి చూపిస్తామనీ పొన్నం ప్రభాకర్ తెలిపారు,బలహీన వర్గాల శాఖ మంత్రి గా కేంద్ర మంత్రి బండి సంజయ్ రిక్వెస్ట్ చేస్తున్న మీరు రాష్ట్రమే బీసీ రిజర్వేషన్లు పెంచుకోవచ్చు అని అన్న మాటలకు అనుగుణంగా కేంద్రం నుండి ఒక మాట ఇస్తే 24 గంటల్లో మా ప్రభుత్వం దానిని అమలు చేసి చూపెడుతుందన్నారు,ఇద్దరు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి ఎంపీలు అరవింద్ , లక్ష్మణ్,ఈటెల రాజేందర్ తెలంగాణ నుండి ఉన్నారు,ముస్లింలకు సంబంధించి రిజర్వేషన్లు వర్తించద్దు అని బీజేపీ అనుకుంటే మీరు అమలు చేస్తున్న ews 10 శాతం రిజర్వేషన్లలో ముస్లింలు కూడా ఉన్నారు కదా అని మంత్రి ప్రశ్నించారు,మీరే 10 శాతం ews రిజర్వేషన్లలో ముస్లింలను కాదని రిజర్వేషన్లు అమలు చేస్తున్నారా...? దాని గురించి బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడడం లేదన్నారు, మీరు ఆంధ్రప్రదేశ్ లో టిడిపి తో పొత్తు ఉన్న ప్రభుత్వంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి.. దానిని తీసివేసే దమ్ము ఉందా..?ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మీరు కూటమి లో ఉన్నారనీ గుర్తు చేశారు,రంజాన్ కి కొద్ది సమయం ఉద్యోగులకు రిలీఫ్ ఇస్తే ఆంధ్రపదేశ్ తెలంగాణ లో జీవో ఇస్తేబండిసంజయ్మాట్లాడుతున్నారు. చెల్లని ఓట్లు రానీ మెజార్టీ వస్తే రంజాన్ గిఫ్ట్ అంటున్నారు . నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 70 ముస్లిం అల్పదాయక వర్గాల మైనార్టీలకు ఈబీసీ రిజర్వేషన్లు ఇచ్చారు,దీనికి బండి సంజయ్ సమాధానం చెప్పాలన్నారు, ఢిల్లి ,మహారాష్ట్ర లో రిజర్వేషన్లు లేవా..? అది రద్దు చేసే దమ్ముందా.. దూదేకుల ఇతర ముస్లిం వర్గాలు బీసీ లలోకి కొత్తగా వచ్చాయా 42 శాతం రిజర్వేషన్ల లో ఎబిసిడీ పాపులేషన్ ప్రకారం డివైడ్ అవుతాయనీ అన్నారు ,కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండి మేము బిల్లు పెట్టినప్పుడు మిమ్మల్ని అడుగుతున్నాం.. ఈప్రశ్నలు అన్ని శాసన సభలో చర్చ జరిగాయనీ తెలిపారు ,ఏకగ్రీవంగా జాతీయ పార్టీగా మద్దతు ఇచ్చారు,కేంద్రం స్టాండ్ ఒక విధంగా రాష్ట్రం స్టాండ్ ఒక విధంగా ఉండదు,మీ ఎమ్మెల్యేలు శాసనసభలో బిల్లు పెట్టినప్పుడు ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చారనీ చెప్పారు,అసెంబ్లీ ప్రొసీజర్ ఇస్తాం..కేంద్ర పార్టీ అనుమతి ఇవ్వకుండా జరగలేదు,బీజేపీ ఆర్గ్యుమెంట్స్ డ్రామా.మీరు కూటమి లో ఉన్న ప్రభుత్వం దగ్గర రిజర్వేషన్లు తొలగించి ఇక్కడికి రండి అని పొన్నం ప్రభాకర్ అన్నారు,బండి సంజయ్,కిషన్ రెడ్డి మీరు కేంద్ర మంత్రులుగా బీసీ ప్రధాని అని చెప్పుకునే నరేంద్ర మోడీ ews రిజర్వేషన్లు దేశం మొత్తం మీద 13 శాతం ఉన్న వారికి 10 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారు ఇదేం పద్ధతిదఅందులో మైనార్టీలకు రిజర్వేషన్లు ఉన్నాయా లేదా.. అప్పుడు ఎట్లా ఆమోదం తెలిపారు,ముక్కు నేలకు రాయాలి.. మీరు హిందువుల గురించి మాట్లాడతారు,ఆర్థిక పరమైన అంశాల మేరకే రిజర్వేషన్లు ఇసున్నారు.. మతపరమైన అంశాలు లేవు,వాటి ప్రకారమే రిజర్వేషన్లు చేయాల్ని చెప్తున్నాం.. తెలంగాణ లో ఉన్న 139 కులాల కు ఎబిసిడి గా ఇవ్వబడ్డాయనీ అన్నారు, దాని ప్రకారమే రిజర్వేషన్లు వస్తాయి 10 శాతం వాళ్ళకే రిజర్వేషన్లు ఇస్తున్నారు..బాధ్యత గల కేంద్రమంత్రి మాట్లాడే మాటల...? అంటూ మంత్రి పొన్నం ఆగ్రహం వ్యక్తంచేశారు,ఉదయం లేస్తే మతం..ఎన్నికలస్తే మతం మేము ఉదయం లేస్తే గుడికి వెళ్తాం..మొక్కుతాం..రిజర్వేషన్లకు సంబంధించి బలహీన వర్గాల బిడ్డలం చీము నెత్తురు ఉంది తెలంగాణ డీఎన్ఏ లో ఉందా అని గతంలో కూడా అడిగామన్నారు, గతం లో కూడా తెలంగాణ కు సంబంధించి తలుపులు వేసి తెలంగాణ ఎత్తుకుపోయారు అని చెప్పారు,తలుపులు తీసి తెలంగాణ శాసన సభలో చర్చ చేసి బిల్లు ఆమోదం చేశాం..దీనికి మద్దతు ఇవ్వండి,మీ చిత్తశుద్ధి నిలబెట్టుకోండి అంటూ పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు ,మీకు హృదయ పూర్వక విజ్ఞప్తి చేస్తున్న బండి సంజయ్,ఈటెల రాజేందర్,లక్ష్మణ్, ఆర్వింద్ కుమార్ మీ బాధ్యత .. మతం పేరు వాయిదా వేసే ప్రయత్నం చేస్తున్నారా .? Ews లో ముస్లింల లను చేర్చలేదా.. ఇందిరా సహనీ సహేతుకమైన లెక్కలు కావాలి అన్నారు..తెలంగాణ ప్రభుత్వం సహేతుకంగా లక్ష మంది ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో చేసిన లెక్కలు మా దగ్గర ఉన్నాయి.. సిఎస్ ద్వారా ప్లానింగ్ డిపార్టెంట్ బీసీ కమిషన్ ఆధ్వర్యంలో డెడికేటెడ్ కమిషన్ ద్వారా అప్రూవల్ అయి శాసన సభ లో చట్టం చేసిన తరువాత కూడా శాంటిటి అడిగితే ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసినట్టే శాసన సభలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి మీరు మద్దతు ఇచ్చారుచాలా రాష్ట్రాల్లో 50 శాతం రిజర్వేషన్ల కాప్ దాటింది తెలంగాణ లో ఇంకా 50 శాతం దాటలేదు.. బీసీ లకోసం 50 శాతం కాప్ దాటుతుంది,తెలంగాణ కోసం సకల జనులు కొట్లాడినా మాదిరి బీసీ ల రిజర్వేషన్ల కోసం కొట్లడుతం తెలంగాణ సాధన స్ఫూర్తి . .తెలంగాణ బీసీ రిజర్వేషన్లు పెంపు దేశానికి రోల్ మోడల్ ..అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,

## హెచ్‌సీయూ విద్యార్థుల విజయం!

- రాష్ట్ర ప్రభుత్వం కు చెంప పెట్టు
- సుప్రీమ్ కోర్టు తీర్పు పట్ల హర్షం



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 3:**

హైదరాబాద్ నగర సమీపంలో ఉన్న 4 వందల ఎకరాల భూముల్లో జరిగిన కంచె గచ్చిబౌలి చెట్ల నరికివేతను ఆపేయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది , అయితే ఇక్కడి హెచ్ సీ యు యూనివర్సిటీ విద్యార్థులు చేసిన ఆందోళన ఫలితం,ఇతర సామాజిక వర్గాల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు దీంతో సుప్రీం కోర్టు ఇక్కడి పరిస్థితి హై కోర్టు రిజిస్టర్ ద్వారా పూర్తి స్థాయి నివేదికను సమర్పించింది నేపథ్యంలోనే ప్రభుత్వం తక్షణమే పనులను నిల్పి చేయాలని ఆదేశించింది, దీంతో సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్న హెచ్‌సీయూ విద్యార్థులు.ఇతర సామాజిక వర్గాలు
గత కొన్ని రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ విధ్వంసానికి వ్యతిరేకంగా పోరాడిన విద్యార్థులు.

మాజీ మంత్రి హరీష్ రావు

హెచ్ సి యూ భూముల్లో చెట్ల నరికివేత పై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామనీ మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు,రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలకు ఇది చెంపపెట్టు లాంటిది. నిన్న పార్టీ ఫిరాయింపుల విషయంలో మొట్టికాయలు, నేడు హెచ్ సి యూ భూముల విషయంలో సుప్రీం అక్షింతలు. అధికారం ఉంది కదా అని ఏది పడితే అది చేస్తామంటే, చట్టం చూస్తూ ఊరుకోదనీ హరీష్ రావు వ్యాఖ్యానించారు, పర్యావరణాన్ని కాపాడడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందినపుడు న్యాయస్థానం మార్గదర్శకంగా ఉండడం శుభ పరిణామన్నారు, ఇది విద్యార్థుల విజయం, పర్యావరణ ప్రేమికుల విజయం, సామాజిక వేత్తల విజయమంటూ ఆయన చెప్పారు,హెచ్సీయూ భూములు కాపాడుకునేందుకు ఎంతగానో పోరాటం చేసిన విద్యార్థులకు, తెలంగాణ సమాజానికి అభినందనలను తెలిపిన హరీష్ రావు.

## బండెనక బండి కట్టి.. గులాబీల జెండా పట్టి..

- బీఆర్ఎస్ రజతోత్సవ పాటను ఆవిష్కరించిన పార్టీ అధినేత కేసీఆర్



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 3:**

రచయిత, గాయకుడు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రచించి గానం చేసిన "బండెనక బండి కట్టి – గులాబీల జెండ పట్టి " బీఆర్ఎస్ రజతోత్సవ పాటను బీఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ గురు వారం నాడు ఎర్రవెల్లి నివాసంలో కేసీఆర్ ఆవిష్కరించారు. నాటి నుండి నేటి వరకు బీఆర్ఎస్ ప్రస్థానాన్ని పేర్కొంటూ రజతోత్సవం సందర్భంగా పాటలు, కళారూపాల్ని రూపొందించాలని ఈ సందర్భంగా పార్టీ అధినేత కేసీఆర్ రసమయికి సూచించారు. అందు లో భాగంగానే రసమయి బాలకిషన్ ఈ పాట పాడారు, ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో కురిసిన భారీ వర్షాల పై జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- పొన్నం ప్రభాకర్ ,హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి

( రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 3:**

ఉపరితల ఆవర్తన ప్రభావంతో హైదరాబాద్ లో ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. జీహెచ్ ఎంసీ పరిధిలోని ఆరు జోన్ లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎర్రమంజిల్ ప్రాంతంలో చెట్టు కూలడంతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా డీఆర్ఎఫ్ ,జీహెచ్ఎంసీ ఐఆర్టి టీమ్స్ వాటిని క్లియర్ చేస్తుందని పేర్కొన్నారు. సెక్రటేరియట్ , రాజ్ భవన్ రోడ్ , మసబ్ ట్యాంక్ పరిసర ప్రాంతాలతో పాటు నగరంలో ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు వెంట వెంటనే నీటిని తొలగించాలని ఆదేశించారు. ప్రధాన రోడ్ల పై వరద ప్రభావం వల్ల రోడ్ల పై ట్రాఫిక్ ఏర్పడిందని అరగంట లోపు వాటర్ క్లియర్ చేస్తామని అధికారులు తెలిపారు. డ్రైనేజీ పొంగిపొర్లకుండా hmwssb జెట్టింగ్ మిషన్స్ ద్వారా అరికడుతున్నాయి. పోలీస్ , జీహెచ్ఎంసీ , వాటర్ బోర్డు ,విద్యుత్ అధికారులు సమన్వయం చేసుకొని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.

## ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో హైడ్రా కమిషనర్ పరిశీలన

**హైదరాబాద్,ఏప్రిల్3( వెలుతురు):**

హైడ్రాకు వచ్చిన ఫిర్యాదులపై కమిషనర్ రంగనాథ్ దృష్టి పెట్టారు. గాజులరామారం క్వారీపై కొంతమంది హైడ్రాకు ఫిర్యాదు చేశారు. క్వారీ లీజు ముగిసినా.. స్థలాన్ని ఖాళీ చేయకుండా కొంతమంది కబ్జాకు ప్రయత్నిస్తున్నారని వచ్చిన ఫిర్యాదును హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్ర స్థాయిలో విచారించారు. దీని పక్కనే కబ్జాలో ఉన్న స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్థలాలను కూడా పరిశీలించారు. 400 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలని హైడ్రా కమిషనర్రంగనాథ్అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి మండలం నల్లగండల చెరువునాలాలో పోసిన మట్టిని తొలగించాలని వెర్టెక్స్ నిర్మాణ సంస్థకు ఆదేశాలు జారీ చేశారు. ఇంకా గోపన్నపల్లిలో మేల్లకుంట, పుప్పాల గూడలోని మామసాని కుంటలు కబ్జాకు గురయ్యాయని కంప్లెయింట్ రావడంతో వాటిని కూడా పరిశీలించారు..

## కంచ గచ్చిబౌలి భూములపై ఎంఎల్ సీ విజయ శాంతి వివరణ



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 3:**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిసరాల్లో ఉన్న 4 వందల ఎకరాల భూమిని బిల్లీరావుకు చెందిన ఐఎంజి సంస్థకు 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు కేటాయించడం తెలంగాణ బీజేపీ దృష్టిలో న్యాయం. సహేతుకంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకురాలు, ఎంఎల్ సి విజయ శాంతి విమర్శించారు, ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు ఐఎంజి సంస్థ ఈ 400 ఎకరాల్లో క్రీడా ప్రాంగణం కట్టకుండా.ఈ భూమిని కొట్టేయాలని ప్రయత్నం చేసినప్పుడు తెలంగాణ బీజేపీ నేతలకు అది అన్యాయం అనిపించలేదనీ ఆమె విమర్శించారు,ఎందుకంటే 2004 లో బీజేపీ కూటమిలో టీడీపీ ఉన్నప్పుడే ఐఎంజి సంస్థకు చంద్రబాబు 400 ఎకరాల స్థలాన్ని బదలాయించారనీ ఆమె గుర్తు చేశారు, ఇప్పుడు బీజేపీ నేతలు ప్రస్తావించే తప్పులన్నీ అప్పుడు వాళ్లకు గుర్తు రాలేదనీ చెప్పారు,ప్రస్తుతం ఈ 400 ఎకరాలపై కాంగ్రెస్ ముఖ్యమంత్రులు కొట్లాడి , ఈ భూముల్ని కాపాడి, వాటిని అమ్మి ఆ డబ్బును ప్రభుత్వ ఖజానాలో జమ చేయడం నేరమంటూ తెలంగాణ బీజేపీ నేతలు నానా యాగి చేస్తున్నారనీ మరి 2004లో ఐఎంజి సంస్థకు ఈ భూముల్ని అప్పచెప్పడం తెలంగాణ బీజేపీ నేతల దృష్టిలో నేరం అనిపించలేదా అని విజయ శాంతి ఈ సందర్భంగా ప్రశ్నించారు , అవకాశవాద రాజకీయాలు చేయకుండా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేస్తూ తెలంగాణ సమాజం బీజేపీ నేతలను నిలదీస్తుందనీఆమెవ్యాఖ్యానించారు,

## నకిలీ వీడియోలతో దుష్ప్రచారం

- బిఆర్ఎస్ నేతలపై కేసు నమోదు

**హైదరాబాద్,ఏప్రిల్3( వెలుతురు):**

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదైంది. నకిలీ వీడియోలు ప్రచారం చేస్తున్నారంటూ గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో 400 ఎకరాలకు సంబంధించి వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం భూములను తీసుకోవద్దని, అక్కడున్న చెట్లను తొలగించవద్దని హెచ్‌సీయూ విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ఈ నిరసనలు కాస్త పెద్దఎత్తున ఘర్షణలకు దారి తీశాయి.నిరసన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీ ఛార్జ్ సైతం చేశారు. ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా పెద్దఎత్తున చర్చకు దారి తీసింది. మరోవైపు విద్యార్థుల నిరసనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారాయి. అయితే యూనివర్శిటీలో విద్యార్థుల నిరసనలకు సంబంధించి నకిలీ వీడియోలు వ్యాప్తి చేస్తున్నారంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ దిలీప్, క్రిశాంక్‌పై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఉద్దేశపూర్వకంగా కొంతమంది ఎడిట్ చేసిన వీడియోలు వైరల్ చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అందిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టి గులాబీ పార్టీ నేతలపై కేసు బుక్ చేశారు. దిలీప్, క్రిశాంక్ ఇద్దరూ హెచ్‌సీయూ అధికారులను సంప్రదించకుండా వీడియోలు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వ్యాప్తి చేసినట్లు–పోలీసులు విచారణలో గుర్తించారు. ప్రజల్లో అశాంతిని కలించేలా, ప్రజలను రెచ్చగొట్టేలా భూముల వివాదంపై ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్‌లో పోస్టులు పెట్టారని తెలిపారు. వీరిపై వివిధసెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.



## ఈ నెల 7 న ఎల్ బి నగర్ లో పర్యటించనున్న మంత్రి శ్రీధర్ బాబు

- మధు యాష్కీ గౌడ్



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు , హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 3:**

రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని గురు వారం నాడు కలిసిన ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాష్కీ గౌడ్ ఇతర కాంగ్రెస్ నేతలు , కాగా ఎల్ బి నగర్ నియోజకవర్గ సమస్యల పరిష్కారంపై మంత్రి శ్రీధర్ బాబు తో మధు యాష్కీ గౌడ్ చర్చించారు , అంతేకాకుండా ఎల్బీనగర్ నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు రావాలని మంత్రి శ్రీధర్ బాబు ను ఆహ్వానించారు,సమస్యల పరిష్కారంపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు ఈనెల 7న నియోజకవర్గానికి వస్తానని చెప్పారనీ ఎల్ బి నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు యాష్కీ గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు , ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వర్షానికి మినార్ పెచ్చులూడి కిందపడ్డ పెళ్లలు

**హైదరాబాద్,ఏప్రిల్3( వెలుతురు):**

చార్మినార్ వద్ద పెనుప్రమాదం తప్పింది. గురువారం నగరంలో పడిన భారీ వర్షానికి భాగ్యలక్ష్మి ఆలయం వైపున మినార్ నుంచి పెచ్చులూడి పడ్డాయి. దీంతో పర్యాటకులు భయాందోళనకు గురై.. పరుగులు తీశారు. గతంలో రిపేర్ చేసిన మినార్ నుంచి పెచ్చులూడిపడినట్లు నిర్ధారణ అయింది. సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఊడిపోయిన పెచ్చులను తీసి వేసి అక్కడ క్లీన్ చేశారు. పెచ్చులూడిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని తెలిపారు. మినార్‌కు మరోమారు మరమ్మతులు చేస్తామని పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్ లో ఇవాళ అకాల వర్షం బీభత్సం సృష్టించింది. మధ్యాహ్నం నుంచి ఉరుములతో, మెరుపులతో భారీగా వర్షం కురిసింది. దీంతో రోడ్లపై నీరు ఏరులై పారుతోంది. హైదరాబాద్లో భారీ వర్షం కారణంగా రోడ్లు నీట మునిగాయి. పంజాగుట్ట–ఖైరతాబాద్ ప్రధాన రహదారిపై మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. మెర్క్యూరీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలిపోయింది. అయితే ఈ ప్రమాదం నుంచి ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు.

# సంపాదకీయం..

## హద్దుల్లో ఉంటూ.. పాలన సాగించాలి!

ప్రజాసంక్షేమం, అభివృద్ధి గాలికి పోయింది. ఎవరు అధికారంలో ఉన్నా తమకు అనుకూలమైన పనులు నెరవేర్చుకోవడంలో బిజీగా ఉన్నారు. అన్నీ రాజకీయాల చుట్టే తిరుగుతున్నాయి. ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీం తీర్పు రిజర్వ్ చేసింది. ఏం తీర్పు రాబోతోందో అన్నది సర్వత్రా ఉత్కంఠగా ఉంది. గతంలో ఉన్నట్లుగానే చట్టాలు ఉన్నాయని, కొత్తగా ఉప ఎన్నికలు రావడానికి అవకాశం లేదని సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా వ్యాఖ్యలు చేశారు. దీనిపైనా సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. సిఎంకు నియంత్రణ లేదా అని ప్రశ్నించింది. అంటే నేతలు ఏం మాట్లాడుతున్నారో వారికి అర్థం కావడం లేదు. ఇకపోతే బిసి రిజర్వేషన్లపై ఢిల్లీ వేదికగా మొత్తం ప్రభుత్వమే తరలి వెళ్లి ధర్నా చేసింది. సిఎం రేవంత్ సహా మంత్రులు, కాంగ్రెస్ పరివారం వెళ్లింది. నిజానికి ఇదంతా ఓ పద్ధతి ప్రకారం జరగాల్సిన వ్యవహారం. రాజ్యాంగ విలువలు, నిబంధనలతో కూడుకున్న విషయం. దీనిపై తేల్చండి అంటూ..ఢిల్లీకి వెళ్లారు. ధర్మయుద్ధం అంటూ పెద్దపెద్ద మాటలు మాట్లాడారు. కాంగ్రెస్ తాను ఇచ్చిన,ఇస్తున్న హామీలకు కేంద్రాన్ని బాధ్యులుగా చేసి విమర్శలు చేయడం సరికాదు. ఇకపోతే హైదరాబాద్‌కు ధీటుగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రకటించారు. అక్కడ పరిశ్రమలు, ఐటి సంస్థలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. మరి కొత్తగా ఇప్పుడు వివాదంలోకి వచ్చిన 400 ఎకరాల్లో ఐటి పార్కులు అభివృద్ధి చేస్తామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చెప్పడం దారుణం కాక మరోటి కాదు. ఓ వైపు ఆందోళనలు జరుగు తున్నా, సుప్రీం విచారణ చేస్తున్నా ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించడంలో పాలకులు విఫలం అవుతున్నారు. నిజానికి ఈ 400 ఎకరాలను అర్జంటుగా అమ్మి డబ్బులు చేసుకోవాలన్న ఆత్రుత పాలకుల్లో ఉంది. ఇకపోతే బిఆర్‌ఎస్ నేతలు గత పాపాలను వదిలి కొత్తగా కాంగ్రెస్ మాత్రమే పాపాలు చేస్తున్నదన్న రీతిలో తెగ రెచ్చిపోయి మాట్లాడుతున్నారు. దీంతో తమ పాపాల తాలూకు వాసనలు రాకుండా చూసుకోవాలన్న పనిలో పడ్డారు. అందుకే విపక్ష బిఆర్‌ఎస్ తాను చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతోంది. గతంలో చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటపడడంతో ఎదురుదాడి మంత్రం ప్రయోగిస్తోంది. తామంతా సుద్దపూసలం అన్నట్లుగా కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు పాడిందే పాటగా పాడుతున్నారు. ఓ వైపు దర్యాప్తు సంస్థలు ఒక్కో అవినీతి పుట్టను తవ్వి పెడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్, ప్రాజెక్టుల కుంభకోణాలు,అవినీతి, ధరణి ఇలా ఒక్కటేమిటి అనేక రకాలుగా అవినీతి చెదను గుర్తించారు. వారి పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని విమర్శలు వచ్చాయి. గతంలో కరెంట్, మంచినీళ్లు, సాగునీటి ఆందోళనలను పత్రికల్లో రాకుండా, సోషల్ మీడియాలో రాకుండా మేనేజ్ చేసిన ఘనులు వీరు. ఏదైనా వార్త వస్తే విలేకర్లపై కేసులు పెట్టారు. ఈ క్రమంలో గతంలో, ఇప్పుడు అందరినీ కలుపుకుని అవినీతికి పాల్పడ్డ చెదపురుగులను ఏరిపారేయాల్సిందే. అలాగే రాజకీయంగా వారిని ఎండగట్టాల్సిందే. ప్రజలు నేరుగా బాధితులు కనుక ..ఈ విషయంలో ప్రజలే తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సమతుల్యతను పాటిస్తూ.. ముందుకు సాగాలి. ప్రజాప్రభుత్వమన్న పేరు వచ్చేందుకు కృషి అసలుసిసలు కృషి చేయాలి. ఇంటాబయట విమర్శలను ఎదుర్కొంటున్న క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిజాయితీగా ముందుకు సాగాలి. కఠినంగా వ్యవహరించడం కూడా అలవర్చుకోవాలి. నిర్ణయాలు తీసుకోవడంలో నిక్కచ్చిగా వ్యవహరించాలి. ఎన్నికల హామీలను అమలు చేసేలా వ్యూహాలను అమలు చేసుకోవాలి. ఉచిత పథకాలకు పాతరేయాలి. సన్న బియ్యం ఇస్తున్నామని చంకలు గుద్దుకోకుండా..అర్హులకు అదీ ధరలు పెంచి ఇవ్వాలి. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు కూడా నిజాలు గుర్తించి మసలుకోవాలి. ఎందుకంటే కాంగ్రెస్ ఓ జాతీయ పార్టీ. జాతీయ పార్టీలో పెత్తనం రకరకాలుగా ఉంటుంది. కాంగ్రెస్‌లో స్వేచ్ఛగా బాధ్యతలు నిర్వహించే అవకాశం ఉండదు. సీనియర్లు కావచ్చు..జూనియర్లు కావచ్చు...పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ట పెరేందుకు అవసరమైన మేరకు మాత్రమే నడుచుకుంటే తప్ప ముమ్మందు కాంగ్రెస్ మరిన్ని విజయాలు సాధించలేదు. బీఆర్‌ఎస్ పాలనకు.. కాంగ్రెస్ పార్టీ పాలనకు తేడా అన్నది పనుల్లో చూపాలి. ప్రాంతీయ పార్టీ కావడం వల్ల అక్కడ పార్టీ చీఫ్ కేసీఆర్ చెప్పిందే వేదం.. చేసిందే చట్టం. ఆయన ఎవరి మాటా వినాల్సిన పని లేకుండా నిరంకుశంగా పదేళ్లు పాలించారు. పదేళ్లలో ఏం చేశారో ఇప్పుడు చూస్తున్నాం. కరువు వచ్చిందంటే కాంగ్రెస్ తెచ్చిందని బుర్రలేని మాటలు మాట్లాడుతున్నారు. ఇది రైతులు కూడా అర్థం చేసుకోగలరు. సిఎం రేవంత్ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు, చేయాల్సిన పనులు లక్ష్యంగానే ముందుకు సాగాలి. వ్యక్తిగత వ్యవహారాలకు ప్రాధాన్యం ఇవ్వరాదు. మంత్రులు కావచ్చు.. లేదా ఎమ్మెల్యేలు కావచ్చు ప్రజాభీష్టం మేరకు నడుచుకోవాలి. బిఆర్‌ఎస్ అవినీతిని ఎండగట్టడమే పాలన కాదు. పనులు కూడా చేస్తూ పోవాలని గుర్తించాలి. ఎపిలో జరుగుతున్న అభివృద్ధి పనుల వేగాన్ని గుర్తించాలి. చంద్రబాబు ప్రజల సంక్షేమం కోరి ముందుకు అడుగేస్తున్నారు. పెండింగ్ పనుల్లో వేగం పెంచారు. ఇచ్చినహామీలను అమలు చేస్తూనే ఇవ్వని అనేకానేక పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే ప్రయత్నాలు చేపట్టారు. సాగు,తాగునీటి రంగాలను చక్కదిద్దే ప్రయత్నాలను ముమ్మరం చేశారు.వేగంగా సమస్యల పరిష్కారానికి చర్యలకు పూనుకుంటున్నారు. ఈ క్రమంలో వచ్చే వర్షాకాలం నాటికి నీటి నిల్వలు పెంచడం, సాగునీటి రంగాన్ని ఆధునీక రించడం వంటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.

# పర్యావరణ విధ్వంసం మానాలి

- ప్రకృతి వైపరీత్యాలతో అతలాకుతలం

**న్యూఢిల్లీ,ఏప్రిల్3( వెలుతురు):**




పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం,ప్యారిస్ ఒప్పందానికి అనుగుణంగా నడచుకోక పోవడం వంటి కారణాలతో దేశంలో ఏటేలా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ప్లాస్టిక్ వాడకం కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి. దీంతో కాలువలు, నదులు, సముద్రాలు మురికి కూపాలుగా మారాయి. హిమానీ నదాలు కరగి పోతున్నాయి. దీంతో ప్రతికూల వాతావరణ పరిస్థితులు సాధారణం అయ్యాయి. దేశంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు ఏటేటా నమోదవుతున్నాయి. దేశంలో భానుడు భగ్గు మంటున్నాడు. పచ్చదనానికి ప్రాధాన్యం లేకుండా పోయింది. ఏటా మే వచ్చిందంటే గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటుతుండటంతో ఇండ్ల నుంచి బయటికొచ్చేందుకు జనం జంకుతున్నారు. వేడిగాలుల తీవ్రత అధికంగా ఉంటోంది. ఏటేటా భారీ వర్షాలు కురిసినా లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలు కాక తప్పలేదు. సముద్రం పాలు కాకుండా నీటిని ఒడిసి పట్టి తరవాతి కాలంలో ఉపయోగించే ప్రణాళికలు ఇంకా రూపుదిద్దు కోవడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తరహా ఆలోచనలు చేయక పోవడంతో ఏటా వరదల్లో ప్రజలు మునిగిపోతున్నారు. నదులు ఉప్పొంగినప్పుడు వేలాదిగ్రామాలు వరదల్లో చిక్కుకుంటున్నాయి. వర్షాలు కురిసిన ప్రతిసారీ కృష్ణా,గోదావరి జలాలు మళ్లీ సముద్రం పాలు కాక తప్పడంలేదు. వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఉత్తరాదిలో వరదలు ముంచెత్తుతున్నాయి. బీహార్,గుజరాత్,అసోం ,కేరళ తదితర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు, పట్టణాలు వరదనీటిలో మునిగిపోతున్నాయి. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోతోంది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచెరువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేశాయి. దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. దీనిని అధిగమించే ప్రణాళికలు చేయాలి. పర్యావరణంపై ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలి.

# శోభాయాత్రను శాంతియుతంగా జరుపుకోవాలి

- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్

**హైదరాబాద్, ఏప్రిల3( వెలుతురు):**



శ్రీరామనవమి సందర్భంగా 6వ తేదీన నిర్వహించే శోభాయాత్రను శాంతియుతంగా, సంతోషంగా జరుపుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం శ్రీరామ శోభాయాత్ర కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేషన్ కమిటీకి సీపీ సీవీ ఆనంద్ కీలక సూచనలు జారీ చేశారు. తారాం భాగ్ నుంచి శ్రీరామనవమి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు శోభాయాత్ర ప్రారంభం అయ్యేలా నిర్వహకులు చూడాలని సూచించారు. శోభాయాత్రలో పెద్దపెద్ద డీజే శబ్దాలు లేకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శోభాయాత్రలో పాటలు వేరే వర్గాలను కించ పరిచేలా ఉండకూడదని సీపీ సీవీ ఆనంద్ చెప్పారు. శోభాయాత్రలో ఇబ్బంది లేకుండా రోడ్డుకు ఇరువైపులా వేదికలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జాయింట్ కంట్రోల్ రూమ్ ఐసీసీసీలో ఏర్పాటు చేసి శోభాయాత్ర తీరును పర్యవేక్షిస్తామని చెప్పారు. శోభాయాత్ర దారులు చిన్నగా ఉంటాయని.. భారీ టస్కర్ వాహనాలు వెళ్లే అవకాశం ఉండదని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. అందుకే టస్కర్ వాహనంతో ముందు ట్రయల్స్ నిర్వహించాలని సూచించారు. విగ్రహాల ఎత్తు కూడా చిన్నగా ఉండేలా చూసుకోవాలని సలహా ఇచ్చారు. డ్రోన్స్ ఎగుర వేయాలి అంటే ముందుగా తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. డీజే సౌండ్‌తో అనర్థాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. శోభాయాత్రలో డీజే సౌండ్స్ తక్కువగా ఉండేలా చూడాలని అన్నారు.24 గంటలు కరెంట్, బ్యాక్ అప్ కోసం జనరేటర్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆర్టీసీ నుంచి డ్రైవర్లు, కండక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రసాదాల వితరణ కేంద్రాలను శోభాయాత్రకు అడ్డు లేకుండా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. శోభాయాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతం చేయడానికి అన్ని ప్రభుత్వ విభాగాలు చర్యలు తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు.

## బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

**హైదరాబాద్, ఏప్రిల3( వెలుతురు):**

ప్రధాని మోదీ పాలనలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని, బీజేపీ ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు కల్గిన ప్రతి ఒక్కరికీ ఐదు కిలోల బియ్యం మూడు సంవత్సరాల నుంచి ఉచితంగా అందిస్తోంది నరేంద్ర మోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం' అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోలన్ శంకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మైనారిటీ మోర్చానాయకుడు ముహ్మద్ నయీమ్ అన్నారు. మామిడిపల్లి గ్రామంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పథకంలో కూడా బీజేపీ ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ఇస్తుందని, ఇప్పటి వరకు అందించిన ఉచిత బియ్యంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఎంత అంటే తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 76 లక్షల తెల్లరేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. వీటి ద్వారా 2.80 కోట్ల పేద ప్రజలకు లబ్ధిచేకూరుతుందన్నారు. కేంద్రప్రభుత్వం సుమారు 56 శాతం బరిస్తోందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 44 శాతం మాత్రమే బరిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని రేషన్ షాపుల్లో ఎక్కడ కూడా మోదీ పేరు కానీ, ఆయన ఫొటో కానీ పెట్టలేదన్నారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకంలో కూడా కేంద్ర ప్రభుత్వం వాటా 41శాతం ఉందని, ఈ పథకం ద్వార రాష్ట్ర ప్రభుత్వానికి భారం అధికంగా పడుతుందన్నారు. దీనికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ పార్టీ నాయకులు చేసే హడావిడి అంతాఇంతా కాదన్నారు. మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే ఇచ్చినట్టే ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పెరమోని నరేష్‌యాదవ్, గురజాని గణేష్‌గౌడ్, గుజ్జుల పద్మారావు, యాతం మహేందర్‌యాదవ్, యాతం శ్రీకాంత్, చిల్కూరి శంకర్, కర్ణకోట జగదీష్, ఆదిల అర్జున్, ఆదిల నర్సింహ, ఆదిల బలరాజ్, పాల్గొన్నారు.

## వేసవి ఎండల్లో అగ్నిప్రమాదాలు

- అడవుల్లో మంటల నివారణకు చర్యలు




**ఆదిలాబాద్,ఏప్రిల్3( వెలుతురు):**

వేసవి ఎండలు తీవ్రం అవుతున్నందున అగ్నిప్రమాదాలు జరక్కుండా గ్రామాల్లో జాగ్రత్తలు పాటించాలని అధికారులు క్షేత్రస్థాయిలో అధికారులను ఆదేశించారు. అలాగే అడవుల్లో మంటలు చెలరేగకుండా అటవీ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అన్నారు. రైతులు వరి పొలాల్లో చెత్తను కాలబెట్టే సమయంలో సమీప అటవీ సంపదకు నష్టం కలగకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. వేసవి కాలంలో అటవీ సంపద అగ్నికి ఆహుతి అవుతుందని, దానిని కాపాడేందుకు స్థానిక వీఆర్వోలు చర్యలు తీసుకోవాలని గ్రామ సంరక్షణ కమిటీలు, వీఆర్వోలు గ్రామంలోని వారందరికీ అటవీసంపద కాపాడుకునే అంశాన్ని వివరించాలన్నారు. ఇకపోతే ఎండాకాలంలో విద్యుత్ వైర్లు ఒకదానికొకటి రాపిడి కావడంతో నిప్పురవ్వలు ఎగిసి పడి ఎండిన ఆకులపై పడి మంటలు వ్యాపించే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇలాంటి ఘటనలపై గతంలోనూ ముందస్తు హెచ్చరికలుచేశారు. గ్రామ పటాలు, రైతుల భూములు తదితర వివరాలు దగ్గర పెట్టుకుని ప్రమాదం జరిగిన వెంటనే వెళ్లేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు తహసీల్దార్లకు తెలియజేయాలని సూచించారు. ఆ తర్వాత మండల నివేదికలను డీఆర్వోకు సమర్పించాలని ఆదేశించారు.

# వెట్టి చాకిరిలో ప్రైవేట్ టీచర్లు

- సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

**హైదరాబాద్,ఏప్రిల్3( వెలుతురు):**



ప్రైవేట్ రంగంలో విద్యారంగ పటిష్టతకు పాటుపడుతూ సామాజిక సేవ చేస్తున్న ప్రైవేట్ టీచర్లను కార్మికులుగా గుర్తించి వారికి పెన్షన్,పిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని, వారిని కార్మికులగా గుర్తించాలని ప్రైవేట్ పాఠశాలల టీచర్లు కోరుతున్నారు. ఇప్పుటు ప్రైవేట్ టీచర్లు అనేక వృత్తిగతమైన ఇబ్బందులు ఎదుర్కొటున్నారు. ఈ క్రమంలో మళ్లీ విద్యావ్యాపారం మొదలయ్యింది. పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే పెద్ద బాధ్యతను మోస్తున్న ప్రైవేట్ టీచర్లు అంతకుమించిన సమస్యలనూ భరిస్తున్నారు. పనిగంటలు పెంచి, ఇతర పనులను కూడా విధుల్లో చేర్చి ప్రైవేట్ టీచర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ముఖ్యంగా వేసవిసెలవుల్లోనూ విధులు నిర్వహించాలని యాజమాన్యాలు హుకూం జారీ చేస్తున్న తీరు తమను వెట్టి కార్మికులుగా చేస్తోందని అన్నారు. టీచర్లనే సేల్స్ మ్యాన్‌లను చేస్తూ ఇంటింటికి తిరిగి విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఒత్తిడి చేస్తున్నారు. ప్రైవేట్ టీచర్లకు నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన సెలవుల్లోనూ వివక్ష చూపుతున్నాయి వేసవి సెలవులను సైతం యాజమాన్యాలు సరిగా ఇవ్వకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. వేసవి సెలవుల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెంచే పనిని కూడా టీచర్లకే అప్పజెప్పడం దారుణం అన్నారు. వేసవిలో జీతాలుకూడా ఇవ్వడం లేదన్నారు. ధైర్యంచేసి ఏ టీచరైనా ప్రశ్నిస్తే ప్రైవేట్ అంటే ఇలానే ఉంటుందని, ఉంటే ఉండండి లేకుంటే వెళ్లిపోండని హుకూం జారీ చేస్తున్నాయని అంటున్నారు. ప్రైవేట్ టీచర్లు తెలంగాణ రాష్ట్రంలో 3 లక్షల మందికి పైగా ఉన్నారని దాదాపు తెలంగాణలోని 90 శాతం మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత వీరిపై ఉందన్నారు. ఉద్యోగం ఉండాలంటే ఇవన్నీ చేయాలని యాజమాన్యాలు ఆదేశాలు జారీ చేస్తున్నాయి. దీంతో తప్పని పరిస్థితిలో ప్రైవేట్ టీచర్లు అన్ని పనులు చేయాల్సి వస్తుందన్నారు. ప్రైవేట్ టీచర్ల ఉద్యోగ భద్రత గాలిలో దీపం లాంటిదని, ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఊడిగం చేస్తున్న ఉద్యోగభద్రత లేదన్నారు. దీంతో అభద్రతా భావంతో ప్రైవేట్ టీచర్ కొట్టుమిట్టాడుతున్నాడు. అసలే అర కొర జీతాలు ఇస్తూ, మరోవైపు అన్ని పనులు నెత్తిన వేస్తూ ఎదురు చెప్పితే ఉద్యోగాలు ఉండవని యాజమాన్యాలు బ్లాక్‌మేల్ చేస్తున్నాయని పలువురు ప్రైవేట్ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠాలు చెబుతూ, ఇతర రాత పనులు చేస్తూ క్లర్క్‌గా, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు క్యాన్వాసింగ్ కూడా చేస్తూ ప్రచారకర్తలుగా పనులు నిర్వహిస్తున్నారు. దీంతో పనుల ఒత్తిడిలో అసలు పని బోధన చేయలేక పోతున్నామని ప్రైవేట్ టీచర్లు వాపోతున్నారు. వేలరూపాయలను విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వివిధ ఫీజుల పేరుతో యాజమాన్యాలు వసూళ్లు చేస్తూ ఖజానా నింపుకుంటున్నాయి. పాఠశాల ఆస్తులను పెంచుకుం టున్నాయి. కాని అటు విద్యార్థులకు, ఇటు ఉపాధ్యాయులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. తమ సమస్యలను గతంలో అనేకసందర్భాల్లో అధికారులకు, మంత్రులకు వివరించినా పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా మహిళా టీచర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల సాధారణ సమయాలతో పాటు ప్రత్యేక తరగతుల పేరుతో గంటల కొద్దీ క్లాసులు ఏర్పాటు చేయడంతో మహిళా ఉపాధ్యాయులు శారీరక సమస్యలకు గురవుతున్నారు. పి.ఎఫ్, వైద్య, ఇతర సదుపాయాల నిమిత్తం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తమ సమస్యలపై ఆయన సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చిన అమలు కావడం లేదని అన్నారు.

## శంకర్పల్లి మున్సిపల్ మరియు మండలం లో దొడ్డి కొమురయ్య 98వ జయంతి



**శంకర్ పల్లి వెలుతురు ఏప్రిల్ 3**

రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మున్సిపల్ మరియు మండలంలోని అన్ని గ్రామాలలో దొడ్డి కొమరయ్య కురుమ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం శంకర్పల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో అన్ని గ్రామాల నుండి విచ్చేసిన కురుమ బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొని దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తొలి అమరుడు భగత్ సింగ్ గా పేరు పొందిన దొడ్డి కొమురయ్య కురుమను గుర్తు చేసుకుంటూ దొడ్డి కొమరయ్య కురుమ విగ్రహాన్ని శంకరపల్లి మండల కేంద్రంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసుకొని కురుమల ఐక్యతను చాటి చెప్పేలా ఉండాలని శంకర్పల్లి మున్సిపల్ మరియు మండల కురుమలు సూచించారు.

## వెంకట పాపయ్య నగర్ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..



**కూకట్ పల్లి ఏప్రిల్ 3 వెలుతురు:**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ లో డ్రైనేజ్, రోడ్లకు సంబంధించి పలు సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురావడంతో ఎ.ఇ శ్రావణి, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ గురువారం పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వెంకటపాపయ్య నగర్ కాలనీలో కొంతమేర డ్రైనేజీ లైన్, డ్రైనేజీ లైన్ పూర్తయిన సీసీ రోడ్లకు ప్యాచ్ వర్క్ పనులు పూర్తి చేయాల్సి ఉందని సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో పనులు పూర్తిచేస్తామని కాలనీ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, జూపల్లి జనార్దన్ రావు, దేవేందర్ రావు, నరసింహులు, జీవన్ రెడ్డి, విక్కీ, ఎల్లయ్య, వెంకటస్వామి గౌడ్, అశోక్, వెంకట్ రెడ్డి, అంకంరావు తదితరులు పాల్గొన్నారు.

## బండ్ల గూడ లో ఘనంగా జరిగిన కొమారయ్య జయంతి వేడుకలు




**వెలుతురు, హయత్ నగర్,ఏప్రిల్ 3:**

గురువారం నాడు బండ్లగూడ నవ చైతన్ బిల్డింగ్ లో దొడ్డి కొమురయ్య 98 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జోహార్లు అర్పించిన సీపీఐ పార్టీ అబ్దుల్లా పూర్ మెట్ నాయకులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, ఏఐటియుసి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జరిగిన 98 వ జయంతి వేడుక

- కార్య క్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులు



**వెలుతురు,రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 3:**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య చూపిన స్ఫూర్తిని కొనసాగించాలని రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అన్నారు.గురువారం నాడు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 98వ జయంతి ఉత్సవంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత పాల్గొనీ జ్యోతి ప్రజ్వలన చేసి దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సంగీత మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తు వచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని, తెలంగాణలో భూస్వామ్యపాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని ఆమె పేర్కొన్నారు. దొడ్డి కొమరయ్య జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో 1927 ఏప్రిల్ 3న జన్మించారని ఆమె తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమడానికి భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణమన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి బి.కేశురాం, కలెక్టరేట్ ఏఓ సునీల్, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు పి.రమేష్, వై.మాధవ రెడ్డి, కుల సంఘం నేతలు బీసీ ఫ్రంట్ చైర్మన్ జి.మల్లేష్ యాదవ్, సి. హెచ్. కొండయ్య, చిత్తరంజన్, కాటపల్లి శ్రీశైలం పొన్నాల సురేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### సనాతన ఎంటర్ ప్రెన్యూర్స్ అసోసియేషన్ సీ ఆధ్వర్యంలో

# శ్రీ సీతరామ కళ్యాణం - ఉగాది పురస్కారాలు...

- వివిధ రంగాలలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న ప్రముఖ వ్యక్తులకు సన్మానం
- టీపీసీసీ అధికార ప్రతినిధి, సీ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం.

**కూకట్ పల్లి ఏప్రిల్ 3 వెలుతురు:**



సనాతన ఎంటర్ ప్రెన్యూర్స్ అసోసియేషన్ సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కారాల 2025 ప్రధానోత్సవ బ్రోచర్ ని టీపీసీసీ అధికార ప్రతినిధి, ఎస్ ఇ ఏ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం ఇందుమతి శ్రీరంగం దంపతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రేపు ఉప్పల్ భాగయత్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతీ స్వామీజీ వారి మంగళ శాసనాలతో స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ సీతారామ స్వామి వారి కల్యాణ మహోత్సవం జరుగుతుందని అనంతరం శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఉగాది వేడుకల సంబరాలు పురస్కరించుకొని బ్రాహ్మణ సమాజానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు, సామాజిక కార్యకర్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు ఇతర రంగాలలో విజయం సాధించిన ప్రముఖ వ్యక్తులను సన్మానించనున్నారు. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ సోదరీ సోదరమణులందరు పెద్ద ఎత్తున హాజరై ఉగాది పురస్కారాలు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉగాది పురస్కారల కన్వీనర్ ఆర్ సి మూర్తి, సీ వ్యవస్థాపకులు ముళ్లపూడి అమ్రిత్, సీ తెలంగాణ అధ్యక్షులు సాయి ప్రసాద్, సమన్వయకర్త శరన్ కందల, జాతీయ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ పీసపాటి, శ్రీరంగం ఫౌండేషన్ కో- చైర్‌పర్సన్ ఇందుమతి శ్రీరంగం, మహిళా విభాగం కార్యదర్శి శిరీష పుల్లే, రాజ్య లక్ష్మి యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, శశి హరి, పవన్, లక్ష్మి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోంది...

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

**కూకట్ పల్లి ఏప్రిల్ 3 వెలుతురు:**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందనీ కూకట్ పల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలతో ఆయన తన క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు విస్తృతంగా తీసుకువెళ్లాలని కోరారు. ముఖ్యంగా నేడు శేర్లింగంపల్లి హెచ్ సి యు లో జరుగుతున్న విధ్వంసాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. ముఖ్యంగా ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఇప్పటికే ప్రజలు గమనిస్తున్నారని నాడు కెసిఆర్ ప్రకృతిని కాపాడుతూ హరితహారం పేరుతో చెట్లు నాటి జీవరాశులకు ,భవిష్యత్ తరాలకు ప్రాణాధారమైన ఆక్సిజన్ శాతాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా.. చెరువులు, కుంటలు ప్రాజెక్టులతో జలకళతో తెలంగాణ రాష్ట్రం పరిపూర్ణంగా ఉండేదని.. కానీ నేడు ఆ పరిస్థితి కానరావడం లేదని ఎక్కడ చూసినా ఎండిన చెరువులు, కుంటలు, అభివృద్ధి పేరుతో చెట్లు నరకడం వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఇవన్నీ కూడా ప్రజలకు తెలియ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా రాబోయే రోజుల్లో అధికారంలోకి వస్తుందని ప్రతీ కార్యకర్తను కూడా పార్టీ గుర్తుపెట్టుకుని వారి అభివృద్ధికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన జరుగు ప్లీనరీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు కూకట్పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కర్ రావు, ఎర్రబెల్లి సతీష్ రావు, భద్రయ్య, గిరిబాబు, సంతోష్, గోపరాజు శ్రీనివాస్ రావు, కలిదిండి రోజా, కిరణ్ యాదవ్, శ్రీనివాస్, సయ్యద్, మారబోయిన రవి యాదవ్, శ్రీకాంత్, సాయి, మిద్దెల మల్లారెడ్డి, ఆర్కె గౌడ్, తిరుమలేష్, శ్రీనివాస్ గౌడ్, సలీం పాషా, బాబు మియా, శ్రీకాంత్, పండరి శ్రీకాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే ను కలిసిన పలు కాలనీ వాసులు

**వెలుతురు, హయత్ నగర్,ఏప్రిల్ 3:**



రంగారెడ్డి జిల్లా ఎల్.బి. నగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నీ గురు వారం నాడుమాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని స్వాతి రెసిడెన్సీ సమీపంలో ట్రంక్ లైన్ పనులు ఆగిపోయిన కారణంగా బాలాజీ నగర్, ఫేస్-2, లక్ష్మీ భవాని కాలనీ, టీ నగర్, కె.వి.ఎన్. రెడ్డి కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీ, అంజలి రెసిడెన్సీ, స్వాతి రెసిడెన్సీ, లక్ష్మీ ప్రసన్న కాలనీ, ఆదర్శ్ నగర్, పవన్ గిరి, ఎల్లారెడ్డి ఫేస్-2 తదితర కాలనీల ప్రజలు (నివాసితులు ) ఎమ్మెల్యే ను కలిసి సమస్య పరిష్కారం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ట్రంక్ లైన్ నిర్మాణ పనులలో భాగంగా పక్కన ఉన్న ఓ ప్రైవేట్ స్థలంలో నుంచి డ్రైన్స్ వెళ్లే విధంగా ప్రణాళిక వేసినట్లు తెలిపారు. దీనికి సంబంధించి, ఆ ప్రైవేట్ స్థల యజమానిని ఒప్పించి ట్రంక్ లైన్ నిర్మాణం కోసం సహకారం అందించాలని కోరగా, వారు సానుకూలంగా స్పందించి స్థలం ఇచ్చేందుకు అంగీకరించారు. అయితే, కొందరు వ్యక్తులు ఆ స్థల యజమానిని బెదిరించి, స్థలం ఇవ్వొద్దని ఒత్తిడి చేయడంతో, ఆయన తన నిర్ణయాన్ని మార్చుకున్నారని వివరించారు.అయినప్పటికీ, కాలనీవాసులు ఏ విధమైన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మరోసారి సంబంధిత వ్యక్తులతో చర్చించి ట్రంక్ లైన్ ఔట్ లెట్ ఏర్పాటుచేసి, డ్రైనేజ్ సమస్యను పరిష్కరిస్తామని సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యమని, పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులకు తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, అనిల్ కుమార్ సహా పలు కాలనీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఇది ఇందిరమ్మ పాలన కాదు..

# రాక్షస పాలన

- సెంట్రల్ యూనివర్సిటీని కాపాడుకునేందుకు పోరాటం చేస్తున్న విద్యార్థులపై లాఠీఛార్జిని తీవ్రంగా ఖండిస్తున్నాం.
- BRSV నకిరేకల్ మాజీ అధ్యక్షులు జెట్టి శివ ప్రసాద్ యాదవ్

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 3**



రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అరాచక పాలన నడుస్తుంది. టార్గెట్ విద్యార్థులు ప్రభుత్వ విద్యా వ్యవస్థలు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. సోషల్ మీడియా, మీడియా, రైతులపై ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతుంది. విద్యార్థులు, యువత, మద్దతుతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. తెలంగాణ ఉద్యమం 1969లో వచ్చాక హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వచ్చింది. సెంట్రల్ యూనివర్సిటీని కాపాడుకునేందుకు విద్యార్థులు రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ అంటేనే కేసులు,లాఠీఛార్జిలు. మంత్రులు అక్కసు వెళ్లగక్కి విద్యార్థులను అవమానించి పెయిడ్ బ్యాచ్ అని మాట్లాడారు. పెయిడ్ బ్యాచ్ సీఎం,మంత్రులు, విద్యార్థులు పెయిడ్ బ్యాచ్ అయితే కేసులు, లాఠీఛార్జిలు భరిస్తారా. పీసీసీ,సీఎం,మంత్రి పదవులు పేమెంట్ తోనే అవుతున్నాయని ప్రజలకు తెలుసు. పేమెంట్ మీద పేటెంట్ కాంగ్రెస్ పార్టీకి దక్కుతుంది. పేమెంట్లతోనే కాంగ్రెస్ నేతలకు పదవులు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీలో ఉన్న మంత్రులు పేమెంట్లతో పదవులు పొందారు. అని అన్నారు. తక్షణమే విద్యార్థులకు క్షమాపణ చెప్పి విద్యార్థులపై చేస్తున్న, లాఠ్చార్జిని ఆపివేసి, విడుదల చేయాలని హెచ్చరిస్తూ డిమాండ్ చేశారు.

### శంషాబాద్ విమానాశ్రయంలో మధు యాష్కీ గౌడ్ కు స్వాగతం పలికిన నేతలు



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 3:**

అమెరికా విదేశీ పర్యటన ముగించుకొని గురు వారం నాడు స్వదేశానికి తిరిగివచ్చిన టీజీ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ కు శంషాబాద్ విమానాశ్రయం లో స్వాగతం పలికిన హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్ గౌడ్ ఇతర కాంగ్రెస్ పార్టీ నేతలు ఉన్నారు.

### కుబ్దుల్లాపూర్ లో జరిగిన పోతులూరి వీరబ్రహ్మం వేడుకలు



**వెలుతురు, అబ్దుల్లా పూర్ మెట్, ఏప్రిల్ 3:**

పెద్దఅంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుట్బుల్లాపూర్ గ్రామంలో గురు వారం నాడు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 76వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా జరిగిన స్వామివారి రాథోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈకార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ మాజీ జడ్పీటీసీ బింగి దాస్ గౌడ్,కుత్బుల్లాపూర్ మాజీ ఎంపీటీసీ భీమాగోని భాస్కర్ గౌడ్,బ్రహ్మచారి, భీమాగోని గౌరీ,సందుల బాలరాజ్ గౌడ్, సంబశివుడు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు,



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 3**

కొమ్మాయి గూడెం గ్రామంలో రామన్నపేట మండలం కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు ఎర్ర రవీందర్ పొలంలో పిడుగు పడి తాడిచెట్టు కాలిపోవడం జరుగుతుంది.

# సంక్షేమ పథకాలు అందక అడవి బిడ్డల ఆవేదన

- మారుమూల గిరిజన తండాలలో సైతం తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్న రేవంత్ సర్కార్
- బీజేపీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఏప్రిల్ 03:** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఏ ఒక్కటి నెరవేర్చకపోవడంతో నారాయణపురం మండలం పొర్లగడ్డ తండాలో భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా మండల అధ్యక్షులు ఆంబోతు హాతిరామ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన దరఖాస్తుల సేకరణ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ తండాలోని వృద్ధులను, మహిళలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న సందర్భంగా ఆ తండా ప్రజలు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలకు మోసపోయి మేము ఓట్లు వేసాము.గెలిచిన తర్వాత రేవంత్ రెడ్డి మాకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి మమ్మల్ని నట్టేట ముంచాడు. తాండలాల్లో వృద్దులు మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రాజుగౌడ్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 2500/- రూపాయలు,వృద్ధులకు ఆసరా పింఛన్ 4000/- రూపాయలు ఇస్తానని బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేశాడు. ఈ యొక్క పథకాలను వెంటనే అమలు చేసేదాకా అన్ని గ్రామాలలో పర్యటించి ప్రజల తరపున భారతీయ జనతా పార్టీ దరఖాస్తులు స్వీకరిస్తున్నామని దానికి ప్రజల తరపునుండి అనూహ్య స్పందన ఉన్నది. ఈరోజు మేము తీసుకున్న దరఖాస్తులను ప్రజల తరపున మండల తహసీల్దార్ కి, జిల్లా కలెక్టర్ కి భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ ఆధ్వర్యంలో అందజేస్తాము. ఆ రోజు ప్రతి గ్రామం నుండి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బూత్ అధ్యక్షులు ఆంగోత్ భగవాన్ నాయక్,ఉదావత్ శంకర్ నాయక్,BJYM మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ కొర్ర రాజేష్ నాయక్,అంగోత్ రాజేంధర్ నాయక్, బిజెపి సీనియర్ నాయకుడు,ఉదావత్ రామకోటి నాయక్,ఉదావత్ రవిబాబా,అంగోత్ అంజి నాయక్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దొడ్డి కొమురయ్య గారి విగ్రహం ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 30 :**
మండల పరిధిలో గురువారం రోజున శ్రీ దొడ్డి కొమురయ్య గారి 98వ జయంతి కురుమ సంక్షేమసంఘం చౌటుప్పల డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది యాదాద్రి జిల్లా కురుమసంఘం కోశాధికారి చిన్నం బాలరాజు కురుమ మాట్లాడుతూ ఆనాడు నిజాం నిరంకుశ పాలనలో ప్రజలు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం మహిళల పై జరుగుతున్న అరాచకాలకు వ్యతిరేకంగా ఆనాడు ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య ముందుండి పోరాడి నిజం సైనిక రజాకార్ల తుపాకుల గుండ్లకు ఎదురొడ్డి నిలిచి బలై సాయుధ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచినతొలి అమరుడు దొడ్డి కొమురయ్య గారు ఆ విప్లవ వీరున్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని నేటి సమాజంలో జరుగుతున్న బడుగు బలహీన వర్గాలను రాజకీయంగా ఆర్థికంగా అణిచివేత మహిళలపై దాడులు వివిధ సమస్యలపై ప్రజలను చైతన్యం చేసి రాజకీయంగా ఆర్థికంగా ఎదిగి రాజ్యాధికారం సాధించినరోజే ఆ విప్లవ వీరుని ఆశయాలు సాధించిన వాళ్ళం అవుతాం అన్నారు ఈ కార్యక్రమంలో GMPS రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు నరసింహకురుమ ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కంకల కృష్ణకురుమ, మండల అధ్యక్షులు కొండే శ్రీశైలంకురుమ, నాయకులు కడగంచి చలమందరాజుకురుమ, వల్లూరు భోగయ్య కురుమ, బచ్చ మల్లేశం కురుమ, నారి బాలరాజు అచ్చని కృష్ణ కురుమ, కంకల శేఖర్ కురుమ, కొండే నరసింహ కురుమ, బాలం బాలక్రిష్ణ కురుమ, డోకె వెంకటేష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు .

## ఎంపీడీవో కార్యాలయం నందు కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ 77 చెక్కుల పంపిణీ కార్యక్రమం.

- లాల్ బహదూర్ రామన్నపేట ఎమ్మార్వో



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 3**
మండలంలో 77 కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చే, శుక్రవారం( 4.4. 2025) రోజున మధ్యాహ్నం 3 గంటలకు ఎంపీడీవో ఆఫీసులో జరుగును. కావున, ఇట్టి కార్యక్రమనికీ అధికారులు, లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు,పత్రికా విలేకరులు హాజరు కావాలని మనవి. ఇట్లు లాల్ బహదూర్ రామన్నపేట ఎమ్మార్వో.

## ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 3**
మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద, దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు, గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

## దత్త గిరి మహారాజ్ స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 03:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరసంగం మండలం బర్దిపూర్ గ్రామంలోగల శ్రీ దత్తగిరి మహారాజ్ స్వామి వారిని మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు నిర్వాహకులు స్వాగతం పలికి తీర్థం ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి కృప నియోజకవర్గ ప్రజల పైన ఉండాలని ఆకాశించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎక్సిక్యూటివ్ మెంబెర్ ధనలక్ష్మి , మండల అధ్యక్షులు హన్మంతరావు పాటిల్ , మాజీ ఎంపీటీసీ శంకర్ పాటిల్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, శంకర్, సొసైటీ ఛైర్మెన్ గౌస్, ఝురసంగం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్, శ్రీకాంత్ రెడ్డి, మరియు గ్రామస్తులు,రమేష్ పటేల్, రసన్న, ఖాదర్, నర్సింలు, శ్యామ్, మనోహర్, బి.నర్సింలు పాల్గొన్నారు.

## పౌరులు సమాచార హక్కు ఆర్.టి.ఐ చట్టం గురించి తెలుసుకోవాలి

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 3**
సమాచార హక్కు చట్టం భారతదేశంలో ఒక మైలురాయి చట్టం, ఇది ప్రభుత్వ సంస్థలు మరియు ఇతర ప్రభుత్వ అధికారుల నుండి సమాచారాన్ని పొందేందుకు, పౌరులకు అధికారం ఇస్తుంది. 2005లో అమలులోకి వచ్చిన ఆర్.టి.ఐచట్టం దీని లక్ష్యం. కీలక నిబంధనలు సమాచార హక్కు ప్రతి పౌరుడికి ప్రభుత్వ అధికారుల నుండి సమాచారాన్ని పొందే హక్కు ఉంది.

సమాచార నిర్వచనం : సమాచారం అంటే ప్రభుత్వ అధికారుల వద్ద ఉన్న రికార్డులు, పత్రాలు, మెమోలు, ఇమెయిల్‌లు మరియు ఇతర సామగ్రి. ప్రజా అధికారులు : ప్రభుత్వ విభాగాలు, మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు మరియు ప్రభుత్వం నిధులు సమకూర్చే ఇతర సంస్థలు ప్రభుత్వ అధికారులుగా పరిగణించబడతాయి. సమాచారాన్ని అభ్యర్థించడం : పౌరులు సమాచారం కోసం అభ్యర్థనలను సంబంధిత ప్రభుత్వ అధికారికి సమర్పించవచ్చు.వారు30 రోజుల్లోపు స్పందించాలి. అప్పీళ్లు మరియు జరిమానాలు. అభ్యర్థన తిరస్కరించబడినా లేదా స్పందించకపోయినా, పౌరులు కేంద్ర సమాచార కమిషన్ సిఐసి లేదా రాష్ట్ర సమాచార కమిషన్ ఎస్ ఐ సి కి అప్పీల్ చేసుకోవచ్చు.వారు ప్రభుత్వ అధికారిపై జరిమానాలు విధించవచ్చు. ప్రభావం మరియు ప్రయోజనాలు

పారదర్శకత మరియు జవాబుదారీతనం : ఆర్టిఐ చట్టం ప్రభుత్వ పనితీరులో పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని ప్రోత్సహిస్తుంది. పౌర సాధికారత: పౌరులు సమాచారం పొంది, సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవచ్చు మరియు పాలనలో పాల్గొనవచ్చు. అవినీతి నిరోధక : ప్రభుత్వ అధికారుల అవినీతి మరియు తప్పులను బహిర్గతం చేయడానికి ఆర్.టి.ఐ చట్టం సహాయపడుతుంది.
మెరుగైన పాలన : ఈ చట్టం ప్రభుత్వ అధికారులను ఖచ్చితమైన రికార్డులను నిర్వహించడానికి మరియు వారి పనితీరును మెరుగుపరచడానికి ప్రోత్సహిస్తుంది.



విశ్లేషణ:
**శ్యామల నాగరాజు వంశరాజ్,**
B.Com,MA.రామన్నపేట మండలం-9948629113.

సవాళ్లు మరియు పరిమితులు అమలు : ఆర్.టి.ఐ చట్టం యొక్క ప్రభావవంతమైన అమలు ఒక సవాలుగా మిగిలిపోయింది, అనేక ప్రభుత్వ అధికారులు ప్రతిస్పందనలను వ్యతిరేకిస్తున్నారు. లేదా ఆలస్యం చేస్తున్నారు.
అవగాహన: చాలా మంది పౌరులకు ఆర్ టి ఐ చట్టం కింద తమ హక్కుల గురించి తెలియదు. మినహాయింపులు : జాతీయ భద్రత మరియు వ్యక్తిగత సమాచారం వంటి నిర్దిష్ట సమాచారం బహిర్గతం నుండి మినహాయించబడింది. భారతదేశంలో పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడంలో ఆర్.టి.ఐ చట్టం కీలక పాత్ర పోషించింది. అయితే, దాని ప్రభావం ప్రభుత్వ అధికారులు పాటించడానికి ఇష్టపడటం మరియు పౌరుల అవగాహన మరియు క్రియాశీలతపై ఆధారపడి ఉంటుంది.

## సీత రామయ్య కళ్యాణానికి తలంబ్రాలు తయారు చేస్తున్న మహిళలు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 3 :**
పట్టణ పరిధిలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం ఉత్సవం ఏర్పాట్లలో భాగంగా గురువారం రోజున దేవాలయంలో మహిళా భక్తులచే తలంబ్రాలు వడ్లు వలిచే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళ మణులు చౌటుప్పల రామయ్య కళ్యాణానికి తలంబ్రాలు వలిచే కార్యక్రమంలో మేమందరము పాల్గొని తలంబ్రాలు తయారు చేయడం మాకెంతో తృప్తినిచ్చిందని సీతారాముల ఆశీస్సులు మా కుటుంబం పై ఉండాలని చౌటుప్పల పట్టణంలోని ప్రజలందరినీ సుఖశాంతులతో సీతారాములు ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామనీ మహిళా భక్తులు ఆనందంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో వెన్ రెడ్డి సంధ్య, కదారి కల్పన డాక్టర్ ఉజ్జీలు మంజుల, బొబ్బిళ్ళ సంధ్య, వర్కాల వెన్నెల రవి గౌడ్ దేవాలయ ధర్మకర్త, కంశెట్టి శ్రీదేవి గుర్రం విమలమ్మ చింతల విజయలక్ష్మి వర్కాల మంజుల బొడ్డు నిర్మల, వీసం నిర్మల, గర్దాసు లక్ష్మి సింగిరెడ్డి రజిత డాక్టర్ మంచి కంటి రాజేశ్వరి, దాచేపల్లి లక్ష్మి ముటుకులోజు శమంత, ముటుకులోజు నీరజ, సురోజు రాణి, సువర్ణ లక్ష్మి, అనూష రమాదేవి, బొబ్బిళ్ళ జ్యోతి బొబ్బిళ్ళ అనూష, కాన్సెట్టి కావ్య మామిడి వెంకటమ్మ, జోర్రీగల లక్ష్మి, చింతల రాణి, వైశ్యరాజు భవాని ఉల్లగంటి లక్ష్మి, జొన్నదల రమాదేవి, సొల్లేటి పద్మ, శాలిని, అశ్విని, వనం అర్చన, గడ్డిపాటి విజయలక్ష్మి, జూకంటి రేవతి, దేవాలయ కమిటీ ఛైర్మన్ మరియు ధర్మకర్తలు బొబ్బిళ్ళ మురళి, కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేష్, వరకాల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

## సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మోరీల పరిశీలన



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 3**
మండల కేంద్రంలో గురువారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మోరీలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు మాట్లాడుతూ, మల్లికార్జున రైస్ మిల్ నుండి వెంకటరామయ్య చెరువు వరకు గత 5.సంవత్సరాల క్రితం 10 లక్షల రూపాయలతో, గ్రామ జ్యోతి నిధులతో 500 మీటర్లు మోర్ని నిర్మించడం జరిగింది. మొగిలయ్య ఇంటి నుండి తమ్మళ్ళ శంకరయ్య పొలం వరకు గత పది సంవత్సరాల క్రితం ఎంపీటీసీ నిధులతో ఐదు లక్షల రూపాయలతో 200.మీటర్లు మోరిని నిర్మించారు. గత రెండు సంవత్సరాల నుండి మోరీలను తీయక చేయకపోవడంతో, మట్టి పేరుకు పోయి మోరి యొక్క ఆనవాళ్లు చెడిపోయినాయి. అట్టి మట్టిని జెసిబి సాయంతో తీయడంతో, మోరి పూర్తిగా ధ్వంసం అయింది. మోకాళ్ళ సోమయ్య ఇంటి ముందట ప్రధాన రహదారికి అడ్డంగా ఉన్న మోరి పూర్తిగ ధ్వంసం కావడంతో, ప్రయాణికులకు బాటసారిలకు లారీలు ఆటోలకు ప్రమాద నిలయంగా మారింది. నీరు నిలిచిపోయి దోమలకు పందులకు నిలయంగా మారింది. కాలనీ వాసులకు బాటసారిలకు దుర్గంధం వెదజల్లుతుందినీ.. వారన్నారు పంచాయితీ కార్యదర్శి స్థానికంగా ఉండకపోవడం, ప్రజలు ఎవరికి విన్నవించుకోవాలో అర్థం కాని పరిస్థితి, అనాధలుగా మిగిలిపోతున్నారు. ప్రభుత్వ నిధులతో, నిర్మించినటువంటి , మోరీలను సకాలంలో తీయకపోవడం వలన జెసిపి సహాయంతో మోరీలు తీయడం వలన, మోరి పూర్తిగా ధ్వంసం అయింది. అధికారులు అసమర్ధత వలన ప్రజాధనం పూర్తిగా దుర్వినియోగం అవుతుందని, ఇకనైనా పంచాయతీ కార్యదర్శి స్థానికంగా ఉండి గ్రామంలో ఉన్నటువంటి మౌలికమైన సమస్యలని పరిష్కరించాలని, సిపిఎం పార్టీగా మేము డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి పీ ఎం పట్టణ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్, ఆముద ఆంజనేయులు, యాట విష్ణు, పల్లె లింగస్వామి రాకేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలవేర్చాలని బిజెపి నాయకులు ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 3 :**
గురువారం రోజున భారతీయ జనతా పార్టీ మందోల్ల గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సప్పిడొల్ల గూడెం, తూర్పుగూడెం గ్రామం లో బూతు నెంబరు 10 క్ , 11 అధ్యక్షులు నెట్టు అంజయ్య, సప్పిడి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం అనేక హామీలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చనందున బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మొదటి విడతగా చేయూత పథకం 2000 రూపాయల నుంచి 4000 రూపాయలకు, మహ లక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు ప్రతి ఒక్క మహిళకు అందించాలని దరఖాస్తుల స్వీకరణ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ చౌటుప్పల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, చినుకని మల్లేష్ యాదవ్, నాయకులు బోయ సంజీవ , ఇందిర , బిజేవైఎం నాయకులు దిండు భాస్కర్ , కాయితి ముత్యాలు, కొండూరి వికాస్, కిసాన్ మోర్చా నాయకులు మునగాల వెంకట రెడ్డి, సురుకంటి మోహన్ రెడ్డి, యాట సత్తయ్య, పగిళ్ల అంజి రెడ్డి, కాటం లింగస్వామి, పగిళ్ల వెంకటరెడ్డి, పగిళ్ల అనిల్ రెడ్డి, యాట రాజేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ న్యాయవాద బార్ అసోసియేషన్ ఎన్నికల ఫలితాలు

- చౌటుప్పల్ న్యాయవాద బార్ అధ్యక్షులుగా బాల్యం వెంకటచలం



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చి 27 :**
చౌటుప్పల్ న్యాయవాద బార్ అసోసియేషన్ గురువారం రోజున ఎన్నికలు నిర్వహించి ఫలితాలు ఎన్నికల అధికారులు కానుగుల వెంకటయ్య, చెన్నూరు రాధా కిషన్ రావులు ప్రకటించారు ఈ ఎన్నికలో అధ్యక్షులు బాల్యం వెంకటాచలం, ఉపాధ్యక్షులు రాపోలు వేణు, ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఆల్లి స్వాతి, కోశాధికారి జేల్లా రమేష్, లైబ్రరీ సెక్రెటరీ జెక్కర్తి శేఖర్, స్పోర్ట్స్ కల్చరల్ దేశ బోయిన శ్రీశైలం, మహిళా ప్రతినిధి నకిరేగంటి జ్యోతి, కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఖయ్యూం పాషా, పిల్లలమర్రి కిరణ్ గెలుపొందారు అని ఎన్నికల అధికారులు తెలిపారు ..

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు.

**రామన్నపేట వెలుతురు ఏప్రిల్ 3 న్యూస్**
ఏఐవైఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ ,హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్ సి యు భూముల్ని కాపాడాలని, హెచ్ సి యు విద్యార్థులపై లాఠీచార్జి నిరసిస్తూ, వామపక్ష విద్యార్థి,యువజన సంఘాలు ఛలో సెక్రటేరియట్ పిలుపు సందర్భంగా, కార్యక్రమానికి వెళ్ళనీయకుండా తెల్లవారు ఝామున 6:00 కి ఇంటి వద్దకు వచ్చి ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ని అయిన నన్ను కొమ్మాయిగూడెంలో పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని ఆయన తెలియజేసారు. హెచ్ సి యు యూనివర్సిటీ భూములను కాపాడాలని, ఆ భూముల అమ్మకాన్ని మేము వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వానికి ఆదాయం లేకపోతె ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని, లేదా యువతకు, నిరుద్యోగులకు నూతన పరిశ్రమలు నెలకొల్పడానికి అవకాశాలు కల్పించాలని, వస్తువుల ఉత్పత్తికి సంబంధించిన యూనిట్లకోసం ప్రొత్సహించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని, తద్వారా ప్రభుత్వానికి ట్యాక్స్ రూపంలో ఆదాయం సమకూరుతుందని, నిరుద్యోగులకు ఉఫాధి కల్పిచ్చునట్లు అవుతుందని, ప్రజల కొనుగోలు శక్తి కూడా పెరుగుతుందని , ప్రభుత్వానికి ప్రజలకు ఆదాయం కూడా పెరిగే అవకాశాలు మెండుగా ఉంటాయని , ఏవైనా దీర్ఘకాలిక అవసరాల కోసం నిర్ణయాలు తీసుకోవాలి. తప్ప, ప్రస్తుత అవసరాల కోసం ఉన్న ప్రభుత్వ భూములను అమ్మి భవిష్యత్తు అవసరాలకు ఇబ్బంది కలిగించవద్దని, ఎర్ర రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారన్నారు.



# భారత రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

- జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఏ.చంద్రశేఖర్





**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 03:**
భారత దేశ వ్యాప్తంగా జాతీయ కాంగ్రెస్, ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝూరసంగం మండలం బర్దిపూర్ గ్రామంలో "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఏ. చంద్రశేఖర్, టీపీసీసీ మెంబెర్ ధనలక్ష్మి, మండల అధ్యక్షులు హన్మంతరావు పటేల్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ అమలుకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేసారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. గ్రామస్థులతో కలిసి చేతిలో గాంధీ, అంబేద్కర్ చిత్ర పటం పట్టుకొని పాదయాత్రలో పాల్గొన్న ప్రజలందరికీ మాజీ మంత్రివర్యులు చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ.శంకర్ పాటిల్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు.నరేష్ గౌడ్, మండల అధ్యక్షులు. రాఘవేందర్, శ్రీకాంత్ రెడ్డి,సొసైటీ ఛైర్మెన్ గౌస్, గ్రామస్తులు రమేష్ పటేల్, రసన్న, ఖాదర్, నర్సింలు, శ్యామ్, మనోహర్, బి.నర్సింలు పాల్గొన్నారు.

# దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి

- జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఏ.చంద్రశేఖర్




**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 03:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగడంపల్లి మండల కేంద్రంలో ఏఐసీసీ పీసీసి పిలుపు మేరకు "జై బాపు,జై భీమ్,జై సంవిధాన్" రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని జహీరాబాద్ నియోజికవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఏ. చంద్రశేఖర్, టీపీసీసీ ఎక్సిక్యూటివ్ మెంబెర్ ధనలక్ష్మి, మండల అధ్యక్షులు మహమ్మద్ మాక్సూద్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పైన ఉందని గుర్తు చేశారు రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, మొడంపల్లి మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

- అయినా కాంగ్రెస్ అగ్రనేత మద్దతు ఉంది
- డిల్లీ బిసి గర్జాన సభపై పిసిసి చీఫ్

**హైదరాబాద్,ఏప్రిల్3( వెలుతురు):**
తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన బీసీ రిజర్వేషన్లపై టీపీసీసీ నేత మహేష్ గౌడ్ స్పందించారు. రాహుల్ గాంధీ బీసీ గర్జనకు హాజరవుతారని కాంగ్రెస్ ఎప్పుడు ప్రకటించ లేదని స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లుతో సంబంధం ఉన్న అంశాల కారణంగా రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. అయితే, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ పూర్తి మద్దతు ఇస్తారని హామీ ఇచ్చారు. అలాగే హైదరాబాదులోని సెంట్రల్ వర్సిటీ భూములపై ఇటీవల జరుగుతున్న చర్చ పై కూడా ఆయన స్పందించారు. ఐఈ÷ఖ భూములు ప్రభుత్వానికి చెందినవేనని, ఇది కోర్టు పరిధిలో ఉన్న అంశమని ఆయన తెలిపారు. విద్యాసంస్థల అవసరాల కోసమే ఈ భూములను వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో జరిగిన భూ అక్రమాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అవి నిరూపించగలమని మహేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమణకు గురైన వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు హైడ్రా తీసుకువచ్చామని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీ అడ్డుపడుతున్నాయని మహేష్ గౌడ్ విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటు-న్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ రెండు పార్టీలే ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ భూముల నుంచే మై హోమ్‌కు వంద అడుగుల రోడ్డు అనుమతి ఎలా ఇచ్చారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఇదే ఎలా జరిగిందో తమకు అనుమానం ఉందని, దానిపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. మూడేళ్లలో మేము అధికారంలోకి వస్తామని కేటీ-ఆర్ పగటి కలలు కంటు-న్నాడు అంటూ మహేష్ గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నదని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు తిరిగి అవకాశం కల్పిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం జరగాల్సిన మంత్రివర్గ విస్తరణలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య

- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03**



నిజాం నిరంకుశ పాలనలో ప్రజల సంక్షేమం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ ఉద్యమంలో దొడ్డి కొమురయ్య అలుపెరుగని పోరాటం చేశారని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, కుల సంఘాల నాయకులు, వెనుకబడిన తరగతుల కులాల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో అణిచివేతకు గురవుతున్న ప్రజల ఆత్మగౌరవం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం ఉద్యమంలో దొడ్డి కొమురయ్య వీరోచిత పోరాటం చేశారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులపై చైతన్యపరిచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేశారని తెలిపారు. దేశ స్వాతంత్రం, ప్రజల సంక్షేమం కోసం వీరోచితంగా పోరాడి, ప్రాణ త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, కుల సంఘాల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ ఇటీవలే వెలువడిన సర్క్యులర్ జీవో సెంట్రల్ యూనివర్సిటీని కాపాడుకునేందుకు పోరాటం చేస్తున్న విద్యార్థులపై లాఠీ-చార్జిని ఖండిస్తున్నాం

- బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు బోయపల్లి నాగరాజు


**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 03:**



రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తోంది సోషల్ మీడియా, మీడియా, రైతులపై ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతుంది విద్యార్థులు, యువత మద్దతుతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది తెలంగాణ ఉద్యమం 1969లో వచ్చాక హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వచ్చింది సెంట్రల్ యూనివర్సిటీని కాపాడుకునేందుకు విద్యార్థులు రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది కాంగ్రెస్ అంటేనే కేసులు,లాఠీఛార్జిలు మంత్రులు అక్కసు వెళ్లగక్కి విద్యార్థులను అవమానించి పెయిడ్ బ్యాచ్ అని మాట్లాడారు పెయిడ్ బ్యాచ్ సీఎం, మంత్రులు విద్యార్థులు పెయిడ్ బ్యాచ్ అయితే కేసులు, లాఠీఛార్జిలు భరిస్తారా పీసీసీ, సీఎం, మంత్రి పదవులు పేమెంట్ తోనే అవుతున్నాయని ప్రజలకు తెలుసు పేమెంట్ మీద పేటెంట్ కాంగ్రెస్ పార్టీకి దక్కుతుంది పేమెంట్లతోనే కాంగ్రెస్ నేతలకు పదవులు వచ్చాయి కాంగ్రెస్ పార్టీలో ఉన్న మంత్రులు పేమెంట్లతో పదవులు పొందారు కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేతలు ప్రజల నుండి వచ్చిన వాళ్ళు కాదు తమిళనాడు కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం హెచ్.సి.యూ విద్యార్థులకు అండగా నిలిచారు కార్తీ చిదంబరం పేమెంట్ తోనే మాట్లాడారా...? ప్రకాష్ రాజ్,ధృవ్ రాఠీ పేమెంట్ తోనే మాట్లాడారా 2012 సెప్టెంబర్ 16న హెచ్.సి.యూ భూములు ప్రయివేటు వ్యక్తులకు చంద్రబాబు ఇస్తే కాంగ్రెస్, బిఆర్ఎస్ అడ్డం పడుతున్నాయని టీడీపీలో ఉండి రేవంత్ రెడ్డి అన్నారు గురువు మొదలుపెట్టిన పేమెంట్ ను శిష్యుడు రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారు కేసీఆర్ హరితహారం చేస్తే కాంగ్రెస్ హరిత సంహారం చేస్తోంది సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న జంతువులు చిత్రహింసలకు గురి అవుతున్నాయి తమ బాధ్యత కాకపోయినా విద్యార్థులు పోరాటం చేస్తున్నారు బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే అధికారులతో మాట్లాడి పోలీసులను అడ్డుకోవచ్చు బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు కలిసి నాటకం ఆడుతున్నాయి కిషన్ రెడ్డి,బండి సంజయ్ కు చిత్తశుద్ధి ఉంటే సెంట్రల్ యూనివర్సిటీలోకి రాకుండా పోలీసులను అడ్డుకోవచ్చు సెంట్రల్ యూనివర్సిటీ అధికారిగా వీసీ ఉంటారు డ్రోన్ కేమెరాలతో జేసీబీ వీడియోలు తీస్తే ఐదుగురు విద్యార్థులను అరెస్టు చేశారు బీజేపీ సహాయంతోనే రేవంత్ రెడ్డి 400 ఎకరాల భూమిని తీసుకుంటున్నారు ప్రభుత్వ భూములపై రాష్ట్ర ప్రభుత్వానికి హక్కు వుంటుంది పార్కులను, అడవులను ప్రభుత్వం అమ్ముతుందా సెంట్రల్ యూనివర్సిటీపై రేవంత్ రెడ్డికి హక్కు లేదు సెంట్రల్ యూనివర్సిటీలో ఎన్ని ఎకరాలు ఉన్నాయో ఇప్పటి వరకు తెలియదు ఫోర్త్ సిటీలో,ఫ్యూచర్ సిటీలో భూమి ఇచ్చుకోవచ్చు కదా రేవంత్ రెడ్డి గురువు లాగా అద్భుతమైన ఫోర్త్ సిటీ కడతామని రేవంత్ రెడ్డి అంటున్నారు 400 ఎకరాలు ప్రభుత్వానిది అయితే దొంగల్లాగా అర్ధరాత్రి ఎందుకు వెళ్లారు 400 ఎకరాల భూముల్లో ప్రభుత్వ పెద్దల చీకటి కోణం ఉంది 400 ఎకరాల భూమిపై చీకటి ఒప్పందం ప్రభుత్వం చేసుకుంది ఐటీ పార్కులు ఫోర్త్ సిటీలో ఎందుకు కట్టకూడదు...? చాలా ఐటీ పార్కుల్లో స్థలం ఉంది గురువు రియల్ ఎస్టేట్ దందా కోసం భూమిని ప్రయివేటు వాళ్ళకు కట్టబెట్టారో ఇప్పుడు శిష్యుడు అదే బాటలో నడుస్తున్నారు సెంట్రల్ యూనివర్సిటీలో మూడు చెరువులు ఉన్నాయి హైడ్రా, రంగనాథ్ ఎక్కడికి వెళ్లారో తెలియడం లేదు సేవ్ హెచ్.సి.యూ అనే స్లోగన్ కు ఐదు లక్షల మంది మద్దతు తెలిపారు ఐదు లక్షల మంది పెయిడ్ బ్యాచేనా...? బిఆర్ఎస్,కేటీఆర్ పైన విషం కక్కడం ఎందుకు...? ప్రతిపక్ష పార్టీగా బిఆర్ఎస్ మద్దతు కోరడం విద్యార్థులు చేసిన తప్పా...? సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పోరాటం రాహుల్ గాంధీకి తెలియడం లేదా...? చెల్లింపుల కోసమే రాహుల్ గాంధీ మాట్లాడటం లేదా...? హెచ్. సి.యూ లో జరుగుతున్న మారణకాం డను ప్రభుత్వం ఆపాలి పదేళ్ళల్లో మేము కోర్టుల్లో ఫైట్ చేయకుండా తీర్పు వచ్చిందా కోర్టు తీర్పు వచ్చిన తర్వాత ప్రభుత్వం ఏం చేస్తోంది ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న గొప్ప పని ఏంటి...? రైతు బంధు పేరు చెప్పి తెచ్చిన 10 వేల కోట్ల డబ్బులను కమీషన్లకు వాడుకుంటు న్నారు మాట్లాడిన వాళ్లంతా గుంట నక్కలేనా...? గుంట నక్కలు అయితే జంతువులు కాదా...? తెలంగాణలో మీ లాంటి గుంట నక్కలు ఉన్నాయి.

# చిన్నారిలు మేఘన వర్షిని లకు చిలువేరు సమ్మి గౌడ్ ఆశీర్వాదాలు







**కేసముద్రం వెలుతురు ఏప్రిల్ 03:**
కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామానికి చెందిన గాదగోని వాణి-రమేష్, గాదగోని రవళి-నరేష్ దంపతుల కుమార్తెలు మేఘన,వర్షిని ల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. సమ్మిగౌడ్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.చిన్నారులకు నూతన వస్త్రాలు బహుకరించి ఆ దేవుడి ఆశీస్సులు నిండు నూరేళ్లు ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్,సురేష్ గౌడ్,కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ల కోసం పోరాడుతాం

- రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు రాహుల్ హామీ



**న్యూఢిల్లీ,ఏప్రిల్3( వెలుతురు):**
బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో కొట్లాడుతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. గురువారం పార్లమెంట్‌లో అగ్రనేతలు సోనియా,రాహుల్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల బృందం కలిసింది. బుధవారం జంతర్ మంతర్ లో బీసీ రిజర్వేషన్ల ధర్నా వివరాలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ అగ్రనేతలకు వివరించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వెన్నంటే ఉన్నారని అన్నారు. మేలు చేస్తే మరచిపోరని చెప్పారు. రిజర్వేషన్లు బడుగు బలహీన వర్గాల్లో జీవితాల్లో మార్పులు తెస్తాయని అన్నారు. మరింత కష్టపడి అందరికీ సంక్షేమ ఫలాలను పంచాలని సూచించారు. ఈ సందర్భంగా తనను కలిసి రాష్ట్ర నాయకులను సోనియా గాంధీ ఆప్యాయంగా పలకరించారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే డెలివరీ చేసుకునేలా గర్భిణీలను చైతన్యపర్చాలి

- గర్భిణీలు, బాలింతలకు నిరంతరం వైద్య సేవలు అందాలి
- నాన్ కమ్యూనికేబుల్ (దీర్ఘకాలిక )వ్యాధులను అరికట్టేందుకు కార్యచరణ రూపొందించాలి
- ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులను గుర్తించి ప్రజారోగ్యంపై అవాగాహన కల్పించాలి
- ప్రైవేట్ ఆసుపత్రుల్లో సి- సెక్షన్ డెలివరీ చేసిన వివరాలు ఆడిట్ చేయాలి
- సక్రమంగా విధులు నిర్వహించని ఆశా వర్కర్ లను విధుల నుండి తొలగించాలి
- ఏఎన్సి రిజిస్ట్రేషన్ సంఖ్య పెరగాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 03:**




గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు చేసుకునేలా గర్భిణీలను ఆశా, ఏఎన్ఎం, వైద్య సిబ్బంది చైతన్యపర్చాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ ప్రోగ్రామ్ అధికారులు, ఎస్ పి హెచ్ ఓ లు, వైద్య అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ఆ దిశగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని సూచించారు. ప్రతి పీహెచ్సీల్లో గర్భిణీల రిజిస్ట్రేషన్ సంఖ్య పెరగాలని, ప్రభుత్వ లక్ష్యాలను ఆస్పత్రి వైద్యాధికారులు నిబద్ధతతో బాధ్యతాయుతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీల నమోదు రిజిస్ట్రేషన్, ప్రసవాలు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, రాష్ట్రీయ బాల స్వస్తియ కార్యక్రమం, అసంక్రమిత వ్యాధులు, కుష్టు వ్యాధి నివారణ అలాగే క్షయ వ్యాధిపై వైద్య విభాగాల వారీగా సమీక్షించారు. గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్ లో ఆశా, ఏ ఎన్ ఎం ల పాత్ర ప్రముఖంగా ఉండాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో 68 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో అలాగే 42 శాతం ప్రసవాలు ప్రవేట్ ఆసుపత్రుల్లో జరిగాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో 72 శాతం వరకు పెంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో బీసీజీ 129%, ఓపివి 120 శాతం, హైపర్ టైటిస్ బి 94 శాతం అలాగే పెంటా వాక్సిన్ 129 శాతం చేపట్టడం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యక్రమాల నిర్వహణకు వచ్చే సంవత్సరం కూడా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆర్బిఎస్ కే కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 147 కేసులను రిఫరల్ ఆస్పత్రులకు పంపి న్యూరో, ఆర్తో, డెంటల్ అలాగే అనీమియా కేసులకు మెరుగైన వైద్యం అందించడం జరిగిందని అన్నారు. అసంక్రమిత వ్యాధులను నివారించుటకు ప్రజల్లో అవగాహన కల్పించాలని ధూమాపానం, మద్యం సేవించుట, ఆహారపు అలవాట్ల పై పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు మానసిక వ్యాధి నిపుణుల ద్వారా అవగాహన కల్పించి ఆత్మహత్యలు నివారణకు ప్రత్యేక కృషి, గతం కంటే నివారణ చర్యలు తెలిపారు. ఎన్ సి డి ద్వారా డయాబెటిస్, బ్లడ్ ప్రెషర్, క్యాన్సర్, హార్ట్ స్ట్రోక్,బ్రెస్ట్ కాన్సర్, లపై పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించే దిశగా కార్యచరణ చేపట్టాలని వైద్య అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయమాలిని , చల్లాదేవి డి డి సి ఓ డాక్టర్ సరస్వతి, I/C Addl DM&HO,AIDS/Leprosy చల్ల దేవి, , మాస్ మీడియా అధికారి, J.రాములు,. డిప్యూటీ డెమో నరసింహ , జిల్లాలోని అందరూ ప్రోగ్రాం ఆఫీసర్లు ,ఎస్పిహెచ్వోలు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**వెలుతురు, చారకొండ 02ఏప్రిల్ :**
మండలంలోని జేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నెమలిగుట్ట తండాకు చెందిన జరప్లావత్ జ్యోతి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది. ఈ విషయాన్ని తండాకు చెందిన మున్నా రాథోడ్ ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తక్షణమే స్పందించి తమ ట్రస్టు ద్వారా మృతురాలి కుటుంబానికి 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఆ తాండకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాత్లావత్ మున్నా, కొర్రవత్ గోపాల్, కేలవత్ శ్రీనులు బాధిత కుటుంబానికి 25కేజీల బియ్యం అందజేశారు.

## కుల, ఆదాయ ధ్రువీకరణ కోసం ఎవరూ దళారులను ఆశ్రయించవద్దు

- ఏ సమస్య ఉన్నా నేరుగా సంప్రదించండి
- చారకొండ తహాశీల్దార్ సునిత



**వెలుతురు,చారకొండ 03ఏప్రిల్:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన రాజీవ్ యువ వికా సం పథకం నిమిత్తం కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం ఎవరు ద ళారులను సంప్రదించవద్దని చార కొండ మండల తహాశిల్దార్ సునిత తెలిపారు. గురు వారం మండల కార్యాలయంలో వె లుతురు న్యూస్ ప్రతినిధితో ఆమె మాట్లాడారు. మండల కార్యాల యంలో పని నిమిత్తం లబ్ధిదారులు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవాలని, సకాలంలో పని జరిగేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. గడువు లోగా సర్టిఫికెట్లు, పథకాలు మంజూ రు కానిపక్షంలో, నేరుగా తనను కలిసి సమస్యను దృష్టికి తీసుకురా వాలన్నారు. మీ సేవా కేంద్రాల ని ర్వాహకులు ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే, అధిక డబ్బులు వసూలు చేస్తే తన దృష్టికి తీసుకురావాలని తహసిల్దార్ కోరా రు. కులం, ఆదాయం, నివాసం వం టి ధ్రువీకరణ పత్రాలను వెను వెంట నే జారీ చేస్తున్నామని, ఏవి కూడా పెండింగ్ లో లేవని చెప్పారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా సమర్థవంతమైన కార్యకలాపాలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03**



జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా సమర్థవంతమైన కార్యకలాపాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి జిల్లా అధికారులు, నూతనంగా ఏర్పాటు అయిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను పునర్వ్య వస్థీకరించడం జరిగిందని, నూతనంగా ఏర్పడిన సంఘాల సమన్వయంతో సమర్థవంతమైన కార్యక లాపాలు నిర్వహించాలని తెలిపారు. గోదాముల నిర్వహణ, స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాల నిర్వహణ, ఇతర సంఘ విధులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా సహకార అధికారి మోహన్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని వినతి

- జిల్లా కలెక్టర్ స్పందించాలి మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03**
మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆధార్ సెంటర్ లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ అన్నారు. ఈ సమస్య పై తాండూర్ డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ తాండుర్ మండల కేంద్రానికి 15 గ్రామ పంచాయతీలు ఉండగా ఒక్క ఆధార్ సెంటర్ కూడా లేదన్నారు.ఆధార్ సవరణ కొరకు బెల్లంపల్లి కి వెళ్లాలంటే రేచిని, అచలాపూర్ గ్రామాల నుండి 26 కిలోమీటర్లు, రేపల్లెవాడ, పేగడపల్లి, నర్సాపూర్, మాదారం, గ్రామాల నుండి 16 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుందన్నారు సర్టిఫికెట్స్ అన్ని తీసుకొని బెల్లంపల్లికి వెళ్లినా కూడా ఏదో ఒక ప్రాబ్లం తో మరల మరల ప్రజలు తిరగడం జరుగుతుందన్నారు. తద్వారా ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ సమస్యపై మండల ప్రజలు తెలుగుదేశం పార్టీ దృష్టికి దేవుడంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.

## బీసీల పట్ల సీఎం రేవంత్ రెడ్డి కపట ప్రేమ

- రాష్ట్రంలో త్వరలో చేపట్టనున్న మంత్రివర్గ విస్తరణలో బీసీలకు ఆరు మంత్రి పదవులు ఇవ్వాలి:
- తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె దశరథ్



**వెలుతురు, హైదరాబాద్ 03ఏప్రిల్ :**
బీసీల పట్ల సీఎం రేవంత్ రెడ్డి కపట ప్రేమ చూపిస్తున్నారని తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి జె.దశరథ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలపై నిజంగా ప్రేమ ఉంటే రాష్ట్రంలో త్వరలో చేపట్టనున్న మంత్రివర్గ విస్తరణలో బీసీలకు ఆరు మంత్రి పదవులు కేటాయించాలని ఆయన స్పష్టం చేశారు. నల్ల కుంటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఇటీవ ల డిల్లీలో జరిగిన బీసీ పోరు గర్జన సభలో సీఎం పాల్గొనడం స్వాగతి స్తున్నాం, కానీ గత మంత్రివర్గ విస్త రణ, కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ పోస్టుల్లో తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బిసిలను ఎందుకు చిన్న చూపు చూశారో సీఎం ఒక్కసారి పూనం పరిశీలన చేసుకోవాలని వ్యాఖ్యానించా రు. గతంలో రెండు మంత్రి పదవులు ఇచ్చారని, అవికూడా ప్రాధాన్యత లేని శాఖలు కేటాయించారని ఆరో పించారు. బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చిన్న చూపని, కార్పొరేషన్ చైర్మన్ పదవుల కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. జనాభా ప్రాతిప దికన సామాన వాటా ఇవ్వాల్సిం దిపోయి తీరని అన్యాయం చేస్తు న్నారని అన్నా రు. గత ఎన్నికల్లో బీసీల మద్దతుతోనే అధికారంలో వచ్చి బీసీలను కాంగ్రెస్ విస్మరిస్తుం దని, సీఎం రేవంత్‌రెడ్డి బీసీల పట్ల తన వైఖరి మార్చుకోవాలని సూచిం చారు. రాష్ట్రంలో త్వరలో చేపట్టను న్న మంత్రివర్గ విస్తరణలో బీసీలకు ఆరు మంత్రి పదవులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకు తెలుగుదే శం పార్టీ బిసిల తరపున న్యాయ పోరా టానికి సిద్ధం గా ఉంటుందని ఆయన ప్రభుత్వా న్ని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో పార్టీ నేతలు ఎస్ కృష్ణ, భాను ప్రకాష్, భవాని శ్రీను తదితరులు పాల్గొ న్నారు.

## మైనారిటీ నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03**
ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని జిల్లాలోని జిల్లాలోని మైనారిటీ నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5వ తేదీ వరకు ఉన్న దరఖాస్తు గడువును ఈనెల 14వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని, ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు సమర్పించడంలో ఏదైనా సమస్యలు తలెత్తినట్లయితే మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం / మున్సిపల్ కార్యాలయంలో ఆఫ్ లైన్ దరఖాస్తు ఫారం ను పొంది సమర్పించవచ్చని తెలిపారు. ఒక రేషన్ కార్డులో ఉన్న ఒకే లబ్ధిదారునికి ఈ అవకాశం వర్తిస్తుందని తెలిపారు. వ్యవసాయేతర కార్మికుల అర్హత వయసు జూలై 2025 నాటికి 21 నుండి 55 సంవత్సరాలు, ఇతర రంగాలకు చెందిన వారి వయోపరిమితి 21 నుండి 60 సంవత్సరాలు ఉండాలని, గ్రామీణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. 50 వేల వరకు ఉన్న మొత్తాలపై 100 శాతం రాయితీ, 1 లక్ష రూపాయల వరకు 90 శాతం రాయితీ, 10 శాతం బ్యాంకు రుణం, 2 లక్షల రూపాయల వరకు 80 శాతం రాయితీ, 20 శాతం బ్యాంకు రుణం, 4 లక్షల రూపాయల వరకు 70 శాతం రాయితీ, 30 శాతం బ్యాంకు రుణం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు / ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం (క్రైస్తవులు అయితే బాపిస్ట్ సర్టిఫికెట్/బి. సి.- సి, ముస్లిం, సిక్కులు, జైన్, పార్సి, బౌద్ధులు తమ మత పెద్దల ద్వారా జారీ చేసిన ధ్రువపత్రం), డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు సమర్పించాలని తెలిపారు. ఆన్ లైన్ లో సమర్పించిన దరఖాస్తు ప్రతిని సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి/మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఆన్ లైన్ లో tgobmms.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తులు సమర్పించవచ్చని, ఈ నెల 14వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## సంస్థాన్ నారాయణపురం మండలంలో అకాల వర్షం

- పంట నష్టం- రైతుల ఆందోళన
- రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్
- మేళ్ళ చెర్వు కు భారీగా వచ్చి చేరుతున్న వరద నీరు





(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 3:**
రాష్ట్రంలో కురిసిన అకాల వర్షానికి అనేక జిల్లాలో పంట నష్టపోయింది,యాదాద్రి భువనగిరి జిల్లాలోని సంస్థాన్ నారాయణపురం మండలంలోని మేళ్లచెరువు కు భారీ వరద రావడంతో మండలంలో భారీ ఎత్తున పంట నష్టం జరిగింది దీంతో రైతులు వరిపంటలను తీవ్రంగా నష్టపోయారు కాగా సంస్థాన్ నారాయణపురం మండలం మేళ్ల చెర్వు సమీపంలోని వ్యవసాయ సాగు చేసుకొనే వరి చేను ను సభావట్ రఘు నాయక్ తన పొలంలో వరి పంట నీట మునగడంతో వరి పంట పూర్తిగా దెబ్బతినడంతో వరి పంట పూర్తిగా దెబ్బతింది దీంతో ఆయన తన ఆవేదనను తెలియజేశారు, మండల అధికారులు స్పందించి తన పంట పొలంలో వరి పంట పూర్తిగా దెబ్బతిందని తనకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందించాలని రఘు నాయక్ డిమాండ్ చేశారు,అలాగే జిల్లా తో పాటు రాష్ట్రంలో అనేక చోట్ల అకాల వర్షం కారణంగా పంటలు దెబ్బతిన్నాయి రైతులు ఆందోళన వ్యక్తం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాలని సూచించారు, అలాగే ఇప్పటికే పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని సీఎం పేర్కొన్నారు, అలాగే రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారుల సమీక్ష సమావేశం కూడా సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించగా రైతులు ఆందోళన చెందవద్దని సీఎస్ సూచించారు,ఆయా ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎస్ శాంతి కుమారి అధికారులను ఆదేశించారు,

## ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ సమస్యను పరిష్కరించండి



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 03:**
గురువారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లోని షంషీర్బాగ్ లో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ మరియు ఒక స్తంభం విషయం తెలుసుకున్న హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ వెంటనే కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ గారికి అక్కడికి పంపించి సుల్తాన్ బజార్ ఏఈ విశ్వలిక తో కలిసి అక్కడున్న సమస్యను చూసి వారిని వెంటనే ఒక లెటర్ ఇచ్చి దాన్ని సరి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు నాయకులు జెకె శీను ప్రభు బాబు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి

- వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు కలెక్టర్ సత్య శారద విజ్ఞప్తి



**వరంగల్ వెలుతురు ఏప్రిల్ 03:**
తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సత్య శారద సూచించారు. జాబ్ మేళాకు సంబంధించిన సన్నాహక సమావేశం గురువారం వరంగల్ లోని ఎంకే నాయుడు ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి పలు కంపెనీల ప్రతినిధులు, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు... డిఆర్డిఓ జిఎం, జడ్పీ సీఈవో, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రామేశ్వర్, మెప్మా ప్రతినిధులు సుమారు 200 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. నిర్వాహకులు విడుదల చేసిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. ఏప్రిల్ 11వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభం అవుతుందని కలెక్టర్ గుర్తు చేశారు.

## ఢిల్లీలో ఘనంగా దొడ్డి కోమరయ్య జయంతి

**న్యూఢిల్లీ వెలుతురు ఏప్రిల్ 03:**



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కోమరయ్య జయంతి కార్యక్రమం అంబెడ్కర్ ఆడిటోరియం న్యూఢిల్లీ తెలంగాణ భవన్ లో పాల్గొని నివాళులు అర్పించిన మేకపోతుల నరేందర్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, ఆళ్ల రామ కృష్ణ జాతీయ ఓబీసీ మేధావులు ఫోరం అధ్యక్షులు, దేశగాని సాంబ శివ గౌడ్ బీసీ ఉద్యమ వేదిక అధ్యక్షులు, ఎర్ర శ్రీహరి గౌడ్ ఉపాధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, గిరగాని భిక్షపతి గౌడ్, వ్యవస్థాపకులు పేదల రిజర్వేషన్ల పోరాట సమితి, విష్వక్ సేన్ మహరాజ్ తదితరులు పాల్గొన్నారు

## యాదగిరి గుట్ట ఎం ఎం టీ ఎస్ ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తి అవుతుందో

### లోకసభలో రైలు ప్రాజెక్ట్ పై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 3:**



హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ ప్రాజెక్టు ఎప్పటిలోపు పూర్తవుతుందని పార్లమెంట్లో ప్రశ్నించిన యాదాద్రి భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి గురు వారం జరిగిన లోక్ సభలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు,ఎంఎంటీఎస్ ప్రాజెక్టుతో ఘట్కేసర్ యాదాద్రి వాసులకు ఉద్యోగాలతో పాటు ప్రాంతం అభివృద్ధి చెందుతుందనీ ఎంపీ తెలిపారు, కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రాజెక్టు నిర్మాణం కోసం పూర్తి నిధులను మంజూరు చేసి తరగతిని పూర్తి చేయాలని కోరిన చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఈ ప్రాజెక్టును ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం బడ్జెట్లో కేటాయించిన నిధులు పూర్తి చేయడానికి కావలసిన నిధులు ఎన్నో వివరాలు తెలపండి అంటూ ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి కేంద్రాన్ని ప్రశ్నించారు ,గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిధులు వెజిస్తామని కేంద్రానికి ఏమైనా హామీ ఇచ్చిందా..? అని పార్లమెంటులో ప్రశ్నించిన చామల , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సమాధానం ఇచ్చారు ,1:2 నిష్పత్తిలో రైల్వే మంత్రిత్వశాఖ తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలతో 2016 లో ఎంఎంటీఎస్ ప్రాజెక్టు ప్రారంభించిందనీ 279 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇంకా చెల్లించలేదని అశ్విని వైష్ణవ్ సమాధానం ఇచ్చారు ఘట్కేసర్ నుంచి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిఎస్ ప్రాజెక్టుకు 2016లో కేంద్రం నిధులు మంజూరు చేసిందనీ కేంద్ర మంత్రి చెప్పారు కానీ రాష్ట్ర ప్రభుత్వం తమ వాటా నిధులు చెల్లించకపోవడంతో ప్రాజెక్టు పెండింగ్లో ఉందని కేంద్ర మంత్రి తెలిపారు,కేంద్ర ప్రభుత్వమే పూర్తి నిధులతో ఘట్కేసర్ యాదగిరిగుట్ట ఎంఎంటీఎస్ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలనీ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఎల్ఆర్ఎస్ ద్వారా రూ.వెయ్యి కోట్లు

- మరో నెల గడువు పెంచిన ప్రభుత్వం



**హైదరాబాద్, ఏప్రిల్ 3, ( వెలుతురు)**

లేఅవుట్ల క్రమబద్ధీకరణ ఎల్ఆర్ఎస్ గడువు ముగిసింది. ఎల్ఆర్ఎస్ ఆదాయం, అప్లికేషన్లపై అధికారులు ప్రకటన చేశారు. ఎల్ఆర్ఎస్ ద్వారా రూ.వెయ్యి కోట్లకు పైగా ఆదాయం వచ్చిందని ప్రకటించారు. 6.87 లక్షల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ప్రాసెస్ చేశామని తెలిపారు.అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ తెలంగాణ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ అమలు చేస్తుంది. మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన వారి 25 శాతం రాయితీ కూడా కల్పించింది. ఎల్ఆర్ఎస్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.వెయ్యి కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. ఈ మేరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలను అధికారులు ప్రకటించారు. కాగా మరో నెల రోజుల పాటు ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించారు

ఎల్ఆర్ఎస్ వివరాలు
మున్సిపాలిటీలలో మొత్తం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు- 15.27 లక్షలు
రిజెక్ట్ అయిన దరఖాస్తులు- 15,894
ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు- 6.87 లక్షలు
ఎల్ఆర్ఎస్ ఫీజు పెండింగ్ ఉన్న దరఖాస్తులు- 8.65 లక్షలు
ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు- 2.6 లక్షలు
ప్రొసీడింగ్స్ ఇచ్చిన దరఖాస్తులు- 58,032

రాయితీపై ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినా ఆశించినంత మేర రిజిస్ట్రేషన్లు జరగలేదు. ప్రజల నుంచి ప్రభుత్వం అనుకున్న మేర స్పందన కూడా రాలేదు. దీనిలో భాగంగానే.. మరో సారి ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు గడువును పొడిగించింది.ఇప్పటి వరకు 4 లక్షల మంది దరఖాస్తుదారులు రూ.1200 కోట్ల వరకు ఫీజు చెల్లించారు. పథకం అమలు తర్వాత కొన్ని సాంకేతిక సమస్యలు కూడా ఎదురయ్యాయి. దీనిని అధికారులు పరష్కరించేలోపే గడువు తేదీ సమీపించింది. దీంతో వరుసగా ఉగాది, రంజాన్ పండుగల నేపథ్యంలో చివరి రెండు రోజులు కార్యకలాపాలు సాగలేదు. ఈ నేపథ్యంలో గడువు పొడిగించాలని ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తడంతో.. వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఓటీఎస్‌ను మరో నెల రోజులు పొడిగించింది.2024-25 ఆర్థిక సంవత్సరం చివరి రోజున అంటే మార్చి 31న 43,700 మంది ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఫీజు చెల్లించారు. ఆ ఒక్క రోజే ఫీజు కింద దాదాపు రూ.124 కోట్ల మేర ఆదాయం వచ్చినట్లు అధికారాలు తెలిపారు. అయితే ఈ గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నేడు నిర్ణయం తీసుకోగా.. ఏప్రిల్ 1వ తేదీన కూడా ఎల్ఆర్ఎస్ కింద ఫీజు చెల్లించిన దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీని వర్తింపజేశారు.ఇదిలా ఉంటే లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) గడువు మార్చి 31తో ముగిసింది. దీంతో వన్ టైమ్ సెటిల్మెంట్ పథకాన్ని ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈసారి గడువు పెంచినప్పటికీ ఫీజులో రాయితీ 25 శాతం కాకుండా తగ్గించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఎల్ఆర్ఎస్ స్కీమ్ 2020లో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. గత ఉత్తర్వుల ఆధారంగా దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీతో ఫీజు చెల్లించేందుకు ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది.ఈ పథకం అమలులో కొన్ని సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. అధికారులు వీటిని పరిష్కరించే లోపు గడువు సమయం ముగిసింది. దీంతో గడువు పొడిగించాలని వినతులు వస్తున్నాయి. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లోనూ పలువురు ఎమ్మెల్యేలు ఎల్ఆర్ఎస్ ఓటీఎస్ గడువును ఏప్రిల్ చివరి వరకూ పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో పాటు ప్రభుత్వానికి ఆశించిన స్థాయిలో రెవెన్యూ రాకపోవటంతో గడువు మరోసారి పొడగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. కొన్ని పరిమితులతో గడువు మరోసారి పొడిగించారు. ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## విస్తరణ మరింత ఆలస్యం...



**హైదరాబాద్, ఏప్రిల్ 3, ( వెలుతురు)**

తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మళ్లీ వాయిదా పడే అవకాశాలే ఉన్నట్లు తెలుస్తోంది. కొత్త మంత్రుల ఎంపిక విషయంలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నెల 3న విస్తరణ జరుగుతుందని అందరూ ఊహించినప్పటికీ, చివరి నిమిషంలో ఢిల్లీ నుంచి కొత్త ట్విస్ట్‌లు తెరపైకి వచ్చాయి. మంత్రుల జాబితా ఖరారైనట్లు పార్టీ ముఖ్య నేతలు భావించినా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కొన్ని పేర్లపై అభ్యంతరం వ్యక్తం చేయడంతో పరిస్థితి మారింది. దీంతో, కొత్త జాబితా కోసం పార్టీ నేతలు మళ్లీ కసరత్తు ప్రారంభించారు, మరో ఇద్దరి పేర్లు చర్చలోకి వచ్చాయి.రాష్ట్ర కేబినెట్‌లో ఆరు స్థానాలు ఖాళీగా ఉండగా, సామాజిక, ప్రాంతీయ సమీకరణల ఆధారంగా నలుగురిని ఎంపిక చేసేందుకు గత నెలలో ఢిల్లీలో నిర్ణయం జరిగింది. ఉగాది సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిగవర్నర్‌తో సమావేశంలో కూడా విస్తరణ గురించి సూచనలు ఇచ్చారు. కానీ, రాహుల్ గాంధీ కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ఇప్పటికే కొమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా ఉండగా, ఆయన సోదరుడికి మరోసారి అవకాశం ఇవ్వడం ఎందుకని రాహుల్ ఆరా తీశారు. అయితే, రాజగోపాల్‌కు పార్టీలో చేరినప్పుడే మంత్రి పదవి హామీ ఇచ్చామని నేతలు వివరించినప్పటికీ, తుది నిర్ణయం కోసం వేచి చూడాలని రాహుల్ సూచించినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే.. సీనియర్ నేత జానారెడ్డి హైకమాండ్‌కు రాసిన లేఖ సంచలనంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్‌జిల్లాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదని, వాటికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. సామాజికవర్గాల వారీగా కూడా పలువురు నేతలు ఢిల్లీలో లాబీయింగ్‌ను తీవ్రతరం చేశారు. ఇప్పటివరకు సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, వట్టిక శ్రీహరి, వివేక్ పేర్లు ఖరారైనట్లు ప్రచారం జరిగినా, రాహుల్ అభ్యంతరంతో ఈ జాబితాలో మార్పులు సంభవించే సూచనలు కనిపిస్తున్నాయి.సీనియర్లు, సామాజిక అంశాలు, జిల్లాల ప్రాతినిధ్యం వంటి అంశాలు తెరపైకి రావడంతో విస్తరణ జరగడం అనుమానంగా మారింది. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డితో పాటు పార్టీ ముఖ్య నేతలు ఢిల్లీలోనే ఉన్నారు. దీంతో, ఈ రోజు మంత్రివర్గ విస్తరణపై ఢిల్లీలో కీలక నిర్ణయాలు జరిగే అవకాశం ఉంది.

# ఆర్థిక వనరుగా మారిన ఇప్పపువ్వు

- మన్ కీ బాత్ లో మోడీ ప్రస్తావన





**అదిలాబాద్, ఏప్రిల్ 3, ( వెలుతురు)**

ఇప్పపువ్వు.. వేసవి కాలంలో మాత్రమే లభించే ప్రత్యేకమైన పువ్వు. ఈ పువ్వు ఆదివాసీలకు ఆర్థిక వనరుగా మారి జీవనోపాదినిస్తోంది. గత దశాబ్దం క్రితం ఈ ఇప్పపూలతో నాటు సారా తయారుచేసే వారే గిరిజనులు. ప్రభుత్వం సహయ సహకారాలు అందించడంతో గిరిజన మహిళల రక్తహీనతను తగ్గించేందుకు ఇప్ప పువ్వుతో లడ్డూలను తయారు చేసేందుకు ముందుకొచ్చారు ఆదివాసీ గిరిజన మహిళలు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలో దేశంలోనే తొలిసారిగా 2020లో పైలట్ ప్రాజెక్టు కింద భీంబాయి సహాకార సంఘం పేరిట ఇప్పపువ్వు లడ్డూల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో 1,845, కుమురం భీం అసిఫాబాద్ జిల్లాలో 817 మంది గిరిజన గర్భిణులకు ఈ ఇప్పపువ్వు లడ్డూలను అధికారులు అందించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆశ్రమ స్కూళ్లలో చదువుతున్న గిరిజన విద్యార్థినులకు ఈ లడ్డూలను సరఫరా చేస్తున్నారు. అధికారులు నెలకు దాదాపు 20 క్వింటాళ్ల ఇప్పపువ్వు లడ్డూలను భీంబాయి సంఘం నుంచి కొనుగోలు చేసి విద్యార్థినులకు అందిస్తున్నారుమన్ కీ బాత్‌లో ఈ విషయాన్ని మోదీ ప్రస్తావించడంతో సర్వత్ర ఇప్పపువ్వు లడ్డూ చర్చనీయాంశమైంది. ఆదిలాబాద్ జిల్లా సోదరీమణులు ఇప్పపువ్వుతో కొత్త ప్రయోగం చేశారన్నారు మోడీ. రకరకాల వంటలు చేస్తున్నారని.. వీటిని ప్రజలు చాలా ఇష్టంగా తింటున్నారని%ొ% వారి వంటల్లో ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయం, కమ్మదనం కనిపిస్తుందని ప్రదాని మోదీ ప్రశంసించారు. ప్రధాని ప్రశంసించడంపై భీంబాయి ఆదివాసీ మహిళా సంఘం అధ్యక్షురాలు కుమ్ర భాగుబాయి, ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పరిశ్రమను విస్తరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.ఇప్పపువ్వుతో తయారు చేస్తున్న లడ్డూలను గిరిజన గర్భిణులు, బాలింతలు, రక్తహీనతతో బాధపడుతున్న వారికి కూడా అందజేస్తున్నారు. ఒక లడ్డూ 20 గ్రాముల బరువుంటుండగా.. కిలో లడ్డూల ధర రూ.300గా నిర్ణయించారు. కిలో లడ్డూ తయారీకి 400 గ్రాముల ఇప్పపువ్వులు, 190 గ్రాముల బెల్లం, 190 గ్రాముల పల్లీలు, 190 గ్రాముల నువ్వులు, 30 గ్రాముల కిస్మిస్, మంచి నూనెను కలిపి తయారు చేస్తారు. లడ్డూల తయారీ కోసం ముందుగా ఇప్పపువ్వును సేకరిస్తారు. సేకరించిన ఇప్పపువ్వును ఆరుబయట ఎండలో ఆరబెడతారు. ఆ తర్వాత వాటిని నూనెలో వేయిస్తారు. వేయించిన నువ్వులు, పల్లీలను దానికి జత చేసి చల్లబడ్డాక బెల్లం కూడా కలుపుతారు. ఈ పదార్థాలతో పాటు కిస్మస్, యాలకులు, మిరియాలపొడి కలిపి ఉండలుగా చుట్టి లడ్డూలు తయారు చేస్తున్నారు.ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని ఎక్స్ రోడ్ లో ఆదివాసి ఆహారం పేరిట ఆదివాసీ మహిళలు ఇప్పపువ్వ లడ్డు తయారీ కేంద్రాన్ని నడిపిస్తున్నారు. భీంబాయి ఆదివాసీ మహిళ సహకార సంఘం అధ్వర్యంలో ఈ లడ్డూ కేంద్రాన్ని 12 మంది ఆదివాసీ మహిళలు కలిసి నడిపిస్తున్నారు. టీం లీడర్ గా కుమ్ర భాగుబాయి దీన్ని ముందుకూ తీసుకెళ్తున్నారు. గత ఐదేళ్ల కిందట అప్పటి జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ ఈ లడ్డూ కేంద్రానికీ సహకారం అందించారు. దీంతో ఆదివాసీ మహిళలు స్వయం ఉపాధిని పొందుతూ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసి మహిళలలు నెలకొంటున్న రక్త హీనత సమస్యను సైతం దూరం చేస్తున్నారు. ఇప్పపువ్వ ఈ వేసవిలో వస్తుంది. వేసవిలో లభించే ఈ ఇప్పపువ్వులను ఆదివాసి మహిళలు వేకువజామున వెదురుబుట్టలలో సేకరించి ఇంటికి తీసుకొచ్చి ఎండలో ఆరబెట్టి ఈ ఇప్ప పూలతో రక రకాల వంటకాలు తయారు చేసుకొని తింటారు.ఈ ఇప్పపువ్వులను లడ్డు కేంద్రానికి సైతం విక్రయిస్తూ ఆదివాసీ మహిళలు ఉపాధిని సైతం పొందుతున్నారు. ఈ లడ్డులను ఆర్డర్లు ఉన్న చోట బాక్సులలో పెట్టి విక్రయిస్తున్నారు. ఈ లడ్డు తినడానికి ఎంతో కమ్మగా రుచికరంగా ఉంటుంది. ఈ రుచికరమైన ఇప్ప పువ్వు లడ్డులను తింటే మంచి బలం వస్తుంది, ఆరోగ్యానికి ఎంతో బాగుంటుంది. ముఖ్యంగా మహిళలకు ఉన్న రక్త హీనత సమస్య బాగుపడుతుంది. ఈ లడ్డూ తింటే రక్తం వృద్ధి చెందుతుంది. ఆదివాసీ మహిళల స్వయం కృషిని అభినందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పలు సంస్థలు అవార్డులను సైతం అందించారు. 2023లో ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆది మహొత్సవ్ నేషనల్ ట్రైబల్ ఫెస్టివల్ కార్యక్రమంలో.. స్కిల్ డెవలప్‌మెంట్.. ఇక్రిశాట్, జిల్లా కలెక్టర్ ఐటిడిఏ పిఓలు అవార్డులను అందజేశారు.ఇదే విషయాన్ని ఉగాది పర్వదినం సందర్భంగా ప్రదాని నరేంద్ర మోదీ ఇప్పపువ్వ లడ్డూపై ప్రశంసలు కురిపించారు. ఇటివలే రాష్ట్ర ప్రభుత్వం తరపున జార?ండ్ రాష్ట్రానికి వెళ్లి ఇప్పపువ్వ లడ్డు వంటకాల తయారీ గురించి అక్కడి ప్రజలకు అవగాహన కలిగించారు భీంబాయి సంఘం సభ్యులు. ఇప్పపువ్వులతో శరీరానికి ఎంతో మేలని, ఈ లడ్డు తినడం వల్ల కండరాలు బలంగా ఉండడంతో పాటు మోకాళ్ళ నొప్పులు రక్తహీనత మొదలైన వ్యాధులను నియంత్రిస్తుందని రక్తం వృద్ధి చెందుతుందని ఇక్రిశాట్ పరిశోధనలోను వెల్లడైందని తెలిపారు.ఆదివాసీ మహిళల కృషిని, వారు తయారుచేసిన పోషకమైన లడ్డూలను ప్రధానమంత్రి మోదీ ప్రశంసించారు. ఇది వారి స్వయం ఉపాధికి ఉదాహరణ మాత్రమే కాదు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఆదిలాబాద్‌కు చెందిన ఈ గిరిజన మహిళల విజయగాథ స్థానిక వనరులను ఉపయోగించడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను ఎలా సృష్టించవచ్చో, సమాజంలో సానుకూల మార్పును ఎలా తీసుకురావచ్చో చూపిస్తుందని ప్రధాని మోదీ కొనియాడారు.

# తీవ్రరూపం దాలుస్తున్న హెచ్ సీయూ భూముల వివాదం




**హైదరాబాద్, ఏప్రిల్ 3, ( వెలుతురు)**

సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే.. ప్రభుత్వానికి భూముల వేలం వేయక తప్పని పరిస్థితి. ఎప్పటి నుంచో ఈతతంగం జరుగుతుంది. ఇది కొత్తేమీ దకాదు. కాకుంటే ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అని విద్యార్థులు ఆందోళనకు దిగడం, దీనికి రాజకీయ రంగు పులుము కోవడంతో ఒకింత ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ హెచ్.ఎం.డీ.ఏ పరిధిలోని భూములను విక్రయించడంతో పాటు వేలం వేయడం ద్వారా వచ్చిన అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా వినిపిస్తుంది. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హాఆమీలను అమలు చేయాలంటే అవసరమైన నిధులు అవసరం. హెచ్.సి.యూ భూములను ఇంచు కూడా తీసుకోలేదు కేంద్రం నుంచి నిధులు అందక.... ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో కేంద్రం నుంచి అంత సహకారం అందదన్నది అందరికీ తెలిసిందే. ప్రత్యేక నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలయ్యే అవకాశాలు లేవు. ఇక ఆదాయాన్ని పెంచుకునేందుకు కూడా ప్రజలపై పన్నుల భారాన్ని పెంచాలన్నా అది ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందన్న భావన కాంగ్రెస్ నేతల్లో ఉంది. ఇటు ప్రజలపై ఛార్జీల భారం మోయలేక, అటు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాక పోవడంతో హామీలను అమలు చేయాలన్నా ప్రభుత్వానికి భూముల వేలం తప్పని సరి. అయితే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి పక్కనే ఉన్న భూముల జోలికి పోవడమే ఇప్పుడు ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. కొద్ది రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. వారంతా హెచ్.సి.యూకి చెందిన భూములను ఎలా విక్రయిస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. అయితే ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందని భూములు కావని, గతంలోనే ప్రభుత్వానికి ఈ భూముల బదలాయింపు జరిగిందని, న్యాయస్థానాల్లో కూడా కేసులు నడిచాయని ప్రభుత్వ గుర్తు చేస్తుంది. గత రెండు రెండో రోజుల నుంచి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో జేసీబీలు చదును చేస్తుండటంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. వీరికి బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తోడయ్యారు. దీంతో ఇది ప్రభుత్వానికి తలనొప్పిగా మారి చికాకును కల్గిస్తుంది. అందువల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులుతో సమావేశమయై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంపై ఆయన సమీక్ష జరిపారు. ప్రజా సంఘాలతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా సమావేశమై వారికి ఈ భూముల బ్యాక్ గ్రౌండ్ ను వివరించే ప్రయత్నం చేశారు. ఇవి ప్రభుత్వానికి చెందిన భూములు కావడంతోనే తాము వేలం వేయడానికి నిర్ణయించామని, కంచె గచ్చిబౌలిలో గతంలో ఈ స్థలం ప్రభుత్వానికి హెచ్.సి.యూ స్వాధీనం చేయడంతో దానికి ప్రత్యామ్నాయంగా భూమిని కూడా కేటాయించినట్లు గుర్తు చేశారు. మొత్తం మీద ఆదాయం పెంచుకోవాలన్న కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నానికి రాజకీయ పార్టీలు గట్టిగానే అడ్డుకుంటున్నాయి. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# జగన్ చేసిన తప్పే రేవంత్ చేస్తున్నారా...




**హైదరాబాద్, ఏప్రిల్ 3, ( వెలుతురు)**

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఎనుముల రేవంత్ రెడ్డి.. ఇద్దరూ రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతలే. ఒకరు ఆంధ్రప్రదేశ్ సీఎంగా పని చేయగా.. మరొకరు ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి. ఇద్దరూ తమ ఇమేజ్‌తో తమ తమ పార్టీలను అధికారంలోకి తెచ్చినవారే. అయితే ఇద్దరూ భిన్న ధ్రువాల్లాంటి వారు. తాను సీఎం అయ్యాక జగన్ కనీసం ఫోన్ చేసి విష్ చేయలేదని ఆ మధ్య రేవంత్ స్వయంగా చెప్పారు. రేవంత్ గతంలో టీడీపీలో పని చేయడం.. చంద్రబాబు శిష్యుడనే ముద్ర.. తెలుగుదేశం అనుకూల మీడియా సపోర్ట్ ఉండటంతోపాటు.. జగన్, కేసీఆర్ మధ్య మంచి సంబంధాలు ఉండటమే దీనికి కారణం కావచ్చు.ఇక ఇద్దరి మధ్య సారూప్యతల విషయానికి వస్తే.. ఇద్దరూ జగమొండిగా పేరు తెచ్చుకున్నవాళ్లే. ఎన్ని ఆటంకాలు వచ్చిన తమకు నచ్చిన పని చేసుకుంటూ ముందుకెళ్లే స్వభావం ఉన్న నేతలే వీరిద్దరూ. అదే వీరి బలం, అదే వీరి బలహీనత కూడా.తాజాగా కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం తెలంగాణ వ్యాప్తంగా దుమారం రేపుతున్న వేళ.. రేవంత్ రెడ్డి చేస్తున్న పని జగన్‌ను గుర్తుకు తెచ్చింది. జగన్ అధికారంలో ఉన్నప్పుడు.. మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకొచ్చి.. విశాఖపట్నాన్ని ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌గా ప్రకటించిన సంగతి తెలిసిందే కదా. మరోసారి అధికారంలోకి వస్తే విశాఖ నుంచే పాలన వ్యవహారాలు చక్కబెట్టాలని జగన్ భావించారని.. అందుకే రుషికొండపై ప్యాలెసులు నిర్మించారని చెబుతుంటారు.ఈ ప్యాలెస్‌ల నిర్మాణం కోసం సముద్రపు ఒడ్డున పచ్చల హారంలా ఉండే రుషికొండకు గుండుకొట్టినట్టుగా చేశారంటూ గతంలో ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టాయి. రుషికొండ ప్యాలెస్ వ్యవహారం ఎన్నికల ప్రచారంలో టీడీపీకి, కూటమికి ఓ అస్త్రంలా పనికొచ్చింది. ఈ వ్యవహారం వైసీపీని ఇరుకునపెట్టింది. విశాఖపట్నంతోపాటు ఉత్తరాంధ్రలో వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది.ఇప్పుడు కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలోనూ రేవంత్ రెడ్డి సర్కారు పట్ల జనంలో వ్యతిరేకత కనిపిస్తోంది. న్యూట్రల్‌గా ఉండేవారు సైతం సోషల్ మీడియాలో ఈ విషయమై గళం విప్పుతున్నారు. ఇక బీఆర్ఎస్, బీజేపీ సంగతి చెప్పక్కర్లేదు. కంచ గచ్చిబౌలి ప్రభుత్వ భూమే కావచ్చు.. దానికి హెచ్‌సీయూకి సంబంధం లేని మాట నిజమే కావచ్చు. కానీ ఆ 400 ఎకరాల భూమి కాలక్రమంలో ఓ చిట్టడివిలా మారింది. ఈ చిట్టడివిలో రకరకాల చెట్లు, పక్షులు, వన్యప్రాణులు ఉన్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అక్కడ నీటి వనరులు కూడా ఉన్నట్లు వీడియోలను బట్టి తెలుస్తోంది. జేసీబీలు చదును చేస్తున్నప్పుడు నెమళ్లు రోదిస్తున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి.

## పీపీఎఫ్ ఖాతాదారులకు ప్రభుత్వం శుభవార్త

- ఇక ఉచితంగా నామినీ చేర్పులు,మార్పులు




**న్యూఢిల్లీ,ఏప్రిల్3( వెలుతురు):**
ప్రావిడెంట్ ఫండ్ పీపీఎఫ్ ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పీపీఎఫ్ ఖాతాలో నామినీ పేరును అప్ డేట్ చేయడానికి లేదా జోడించడానికి ఇకపై ఎటువంటి ఫీజు ఉండదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పీపీఎఫ్ లో నామినీ మార్చుకునేందుకు ఇకపై ఛార్జీలుండవు అని దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ను కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. ఖాతాలలో నామినీ వివరాలను సవరించడం కోసం ఆర్థిక సంస్థలు ఛార్జీలు విధిస్తున్నాయని ఇటీవల తమ దృష్టికి వచ్చిందని ఆర్థిక మంత్రి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వ పొదుపు ప్రమోషన్ జనరల్ రూల్స్, 2018లో ఏప్రిల్ 2, 2025 నాటి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అవసరమైన మార్పులు చేయబడ్డాయి, ఖాతాలకు నామినీల మార్పుపై ఛార్జీని తొలగించడం జరిగింది. గెజిట్ నోటిఫికేషన్ ద్వారా.. చిన్న పొదుపు పథకాలకు నామినేషన్ రద్దు లేదా మార్పు కోసం రూ. 50 రుసుము రద్దు చేయబడిందని నిర్మలా సీతారామన్ అన్నారు. పార్లమెంటు-లో ఆమోదించబడిన బ్యాంకింగ్ సవరణ బిల్లు 2025 నిబంధనల ప్రకారం, ఇప్పుడు బ్యాంకు ఖాతాదారుల డబ్బు, లాకర్ల చెల్లింపు కోసం నలుగురు వ్యక్తులను నామినీలుగా చేర్చుకోవడానికి అనుమతిస్తుందని ఆర్థిక మంత్రి అన్నారు.

## తిరుపతిలో టీడీఆర్ బాండ్ల జారీ

- నేడు స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్న మున్సిపల్ అధికారులు

**తిరుపతి,ఏప్రిల్3( వెలుతురు):**
తిరుపతిలో టీడీఆర్ బాండ్ల జారీకి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ సిద్ధమైంది.. దీనికోసం శుక్రవారం మున్సిపల్ శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు .. మాస్టర్ ప్లాన్, రోడ్ల నిర్మాణంలో భాగంగా స్థలాలు కోల్పోయిన వారికి టీడీఆర్ బాండ్లను త్వరితగతిన జారీ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఉదయం నుంచి తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్ లో టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత పాల్గొననున్నారు.. టీడీఆర్ బాండ్ల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేయించడం, ఇతర సమస్యలు పరిష్కరించడం కోసం స్వయంగా డ్రైవ్ లో పాల్గొననున్నారు టౌన్ ప్లానింగ్ డైరెక్టర్.. టీ-డీఆర్ బాండ్లు పొందాల్సిన వారు స్పెషల్ డ్రైవ్ కు తగిన డాక్యుమెంట్లతో హాజరుకావాలని మున్సిపల్ శాఖ సమాచారం చేరవేసింది.. కాగా, టీడీఆర్ బాండ్ల జారీలో ఆలస్యం లేకుండా నిర్దిష్టమైన గడువు విధిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే.. టీడీఆర్ జారీలో మాన్యువల్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు-.. ఇక నుంచి టీ-డీఆర్ బాండ్ల ధరఖాస్తులు, బాండ్ల జారీ కూడా ఆన్‌లైన్‌లో చేయాలని మున్సిపల్‌శాఖ నిర్ణయం తీసుకున్న విషయం విదితమే.

## గులాబీ నేతల్లో కొత్త జోష్..



**హైదరాబాద్, ఏప్రిల్ 3, ( వెలుతురు)**
బీఆర్ఎస్ నేతల్లో ప్రస్తుతం ఆనందం కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల్లో వచ్చేది తమ ప్రభుత్వమేనని భావిస్తున్నారు. అందుకే నేతలతో పాటు రోడ్డు మీదకు క్యాడర్ చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలియజేస్తుంది. కాంగ్రెస్ ఇచ్చి ఆరు గ్యారంటీలే తమను ఈసారి అధికారానికి తెస్తాయని నమ్ముతున్నారు. గ్యారంటీలు అందరికీ అందకపోవడంతో పాటు కేసీఆర్ తన హయాంలో అమలు చేసిన పథకాలను ఇప్పటివరకూ అమలు చేయకపోవడం తమకు ప్లస్ పాయింట్ గామారుతుందని అంచనా వేస్తున్నారు. ప్రధానంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటివి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ ఇంత వరకూ అమలు చేయకపోవడంపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని గమనించింది. జిల్లాల్లో, మండలాల్లో బీఆర్ఎస్ నేతలకు ప్రజల నుంచి వస్తున్న స్పందన ఇందుకు కారణమని చెప్పారు. కల్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయల నగదు, తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికలకు ముందు వాగ్దానం చేయడం, ఇప్పటికే అనేక పెళ్లిళ్లు జరిగిపోవడంతో వారు తమకు రావాల్సిన డబ్బులు రాలేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అనేక పథకాలు అమలు చేసినా అవి కొందరికే అమలుకావడం కూడా తమకు కలసి వస్తుందని నమ్ముతున్నారు ఇక హ్యాపీస్ సోషల్ మీడియాలో కూడా… దీంతో పాటు సోషల్ మీడియాలో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ రెండు అడుగుల ముందే ఉంది. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని తప్పుపడుతూ బీఆర్ఎస్ సోషల్ మీడియా వింగ్ పోస్టులు పెడుతుంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వివాదంపై కూడా బీఆర్ఎస్ సోషల్ మీడియాదే పైచేయిగా మారింది. దీంతో పాటు ఇటీవల కొన్ని సర్వే సంస్థలు వెల్లడిస్తున్న నివేదికలు కూడా తమకు అనుకూలంగా ఉన్నాయని, తమ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందా? అని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని గులాబీ పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం జరిగిన తర్వాత కేసీఆర్ కూడా ప్రజల్లోకి వచ్చే అవకాశముందని ఇక కాంగ్రెస్ పార్టీకి చుక్కలు కనిపిస్తాయంటున్నారు.

## స్క్రాప్ తో 500 కోట్ల ఆదాయం

**హైదరాబాద్,ఏప్రిల్ 2, ( వెలుతురు)**
2024 ఆర్థిక సంవత్స రంలో స్క్రాప్ అమ్మకం ద్వారా గతం లో ఎన్నడూ లేని విధంగా దక్షిణ మ ధ్య రైల్వే ఆదాయం గడిచింది. రూ. 430 కోట్ల లక్ష్యాన్ని దాటి రికార్డు స్థాయిలో రూ.501.72 కోట్ల ఆదా యాన్ని పొందింది. గత ఆర్థిక సంవ త్సరంలో స్క్రాప్ అమ్మకం ద్వారా రూ.411.39 కోట్లు రాగా ఈ ఏడాది గణనీయ మార్పు కనిపించిందిఈహూ ద్వారా ఆన్ లైన్‌లో నిర్వహించిన ఈ అత్యంత పారదర్శకంగా స్క్రాప్ అమ్మకాలు సాగించినట్టు ద.మ.రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ తెలిపా రు. ద.మ. రైల్వే మెటీరియల్స్ మేనే జ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ మిషన్‌లో భాగంగా జీరో స్క్రాప్ ప్రాజెక్ట్ లక్ష్యా న్ని అమలు చేస్తోంది.ఇందులో భా గంగా తుక్కును వెంటనే గుర్తించ డంతో పాటు సాధ్యమైనంత త్వరగా ఒక ట్రక్ లోడ్ పరిమాణంలో స్క్రాప్ పేరుకుపోకుండా చర్యలు తీసుకొం టోంది. దీంతో పాటు స్క్రాప్ సామ గ్రి అమ్మకం ద్వారా ఖజానాకు ఆర్థిక వనరుగా దోహదపడుతున్నది.కేం ద్రం చేపపట్టిన స్వచ్ఛ భారత్ అభి యాన్ ప్రాజెక్టుకు కూడా ఈ స్క్రాప్ విధానం ఎంతగానో దోహదపడిం దని జీఎం తెలిపారు. ఈ ఘనత సా ధించేందుకు కారణమైన మెటీ రియ ల్స్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ బృందం చేసిన కృషిని జీఎం ప్ర శంసించారు.


# 8.7 లక్షల కోట్ల ఆస్తులతో వక్ఫ్ బోర్డు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3, ( వెలుతురు)**
భారత్ లో అతి ఎక్కువ భూమి ఎవరి అధీనంలో ఉందో తెలుసా..? భారతీయ రైల్వే బోర్డు వద్ద..ఆ తర్వాతి స్థానం సాయుధ దళాలది.ఇక మూడో అతి పెద్ద భూస్వామిగా వక్ఫ్ బోర్డ్ ఉంది.వక్ఫ్ బోర్డ్ వద్ద మొత్తం 8.7 లక్షల స్థిర, చరాస్తులు ఉన్నాయి. వీటిలో 9.4 లక్షల ఎకరాల భూమి ఉంది. దీని మొత్తం విలువ రూ.1.2 లక్షల కోట్లు. అంత భారీ ఆస్తులున్న వక్ఫ్ బోర్డ్ విషయంలో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. వక్ఫ్ చట్టానికి సవరణ తీసుకొస్తోంది. ఈ సవరణ విషయంలో ఇప్పుడు వివాదం నెలకొంది. సవరణ బిల్లు పార్లమెంట్ లో పాసవ్వడంతో వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు వస్తాయి.ప్రస్తుతం అమలులో ఉన్న వక్ఫ్ చట్టాన్ని 1995లో రూపొందించారు. ఆ తర్వాత ఇప్పుడు సవరణ చేపట్టారు. వక్ఫ్ సవరణ బిల్లు -2024 పార్లమెంట్ ముందుకొచ్చింది. సవరణ బిల్లు పాసయితే ముస్లిం సమాజానికి నష్టం జరుగుతుందని ఆయా సంఘాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. ప్రతిపక్షాలు కూడా ఈ బిల్లుని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అసలు 1995 వక్ఫ్ చట్టంలో ఏముంది..ఇస్లాం సంప్రదాయం ప్రకారం ముస్లిం సమాజ ప్రయోజనం కోసం చేసే దానాన్ని, ఇచ్చే విరాళాన్ని వక్ఫ్ గా పరిగణిస్తారు. వక్ఫ్ ఆస్తులు భగవంతుడికి చెందుతాయని వారు నమ్ముతారు. ఢిల్లీ సుల్తానులనుంచి వక్ఫ్ సంప్రదాయం మొదలైంది. ఆ తర్వాత దాన్ని కొనసాగిస్తున్నారు. వక్ఫ్ భూముల్ని.. మసీదులు, మదర్సాలు, షాదీమంజిల్ లు, అనాథ ఆశ్రమాలు, శ్మశాన వాటికలకోసం వినియోగిస్తున్నారు. అయితే వక్ఫ్ ఆస్తులు చాలా వరకు అన్యాక్రాంతం అయ్యాయనేది ప్రధాన ఆరోపణ. వక్ఫ్ బోర్డ్ సమర్థంగా వాటిని నిర్వహించలేకపోవడం వల్లే అవి అన్యాక్రాంతం అయ్యాయని ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై 2006లో అప్పటి యూపీఏ ప్రభుత్వం సచార్ కమిటీ వేసింది. ఆ కమిటీ నివేదిక ప్రకారం సుమారు 58,889 వక్ఫ్ స్థలాలు ప్రస్తుతం అన్యాక్రాంతంలో ఉన్నాయి. 13వేల ఆస్తులపై కోర్టు కేసులున్నాయి. ఇక 4.35 లక్షల ఆస్తుల గురించి తగిన సమాచారమే లేదు. సో.. ఇంత నష్టం జరుగుతున్నా చూస్తూ ఊరుకోవాలా అనేది ఎన్డీఏ ప్రభుత్వం వేస్తున్న ప్రశ్న. వక్ఫ్ ఆస్తుల్ని పరిరక్షించేందుకు కొత్త




చట్టం పనికొస్తుందని అంటున్నారు నేతలుప్రస్తుతం దేశవ్యాప్తంగా 30 వక్ఫ్ బోర్డ్ లు ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్లోని బోర్డులు వక్ఫ్ ఆస్తులని నిర్వహిస్తుంటాయి. అయితే కొత్త చట్టం అమలులోకి వస్తే బోర్డు సభ్యుల నియామకంలో ప్రభుత్వ పాత్ర గణనీయంగా పెరుగుతుంది. ఇప్పటి వరకు సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ సభ్యులందరూ ముస్లింలు ఉండేవారు. ఇకపై ఇద్దరు ముస్లిమేతరులకు సభ్యత్వం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ సభ్యుల్లో ఇద్దరు ముస్లిం మహిళలు కూడా ఉండాలని ప్రభుత్వం బిల్లులో ప్రతిపాదించింది. ఈ సవరణలను ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.వక్ఫ్ వివాదాలపై ఇప్పటి వరకు వక్ఫ్ ట్రిబ్యునల్ తీర్పు అంతిమం. కానీ ఇకపై ఆ ట్రిబ్యునల్‌లో జిల్లా జడ్జితో పాటు రాష్ట్ర ప్రభుత్వం నియమించే అధికారి కూడా ఉండాలని బిల్లులో ప్రతిపాదించారు. వక్ఫ్ ట్రిబ్యునల్ తీర్పులను హైకోర్టులో సవాలు చేసే అవకాశం కూడా ఇచ్చారు. కొత్త చట్టంగా అమలులోకి వచ్చాక 6 నెలల లోపు దేశంలోని ప్రతి వక్ఫ్ ఆస్తినీ సెంట్రల్ పోర్టల్ లో విధిగా నమోదు చేయించాలి. ఇక వక్ఫ్ ఆస్తుల విషయంలో జిల్లా కలెక్టర్లకు కూడా అధికారాన్నిస్తోంది కొత్త బిల్లు.కొత్త బిల్లు వల్ల వక్ఫ్ ఆస్తులపై ప్రభుత్వ పెత్తనం పెరిగిపోతుందని, ఆ ఆస్తుల్ని క్రమక్రమంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఇవి వట్టి అపోహలేనంటున్నారు కేంద్ర మంత్రులు. బిల్లుని సమగ్రంగా పరిశీలించాలంటున్నారు. ఇప్పటి వరకు వక్ఫ్ ఆస్తులు ముస్లింలలో కొంతమంది పెద్దవారి చేతుల్లో ఉన్నాయని, వాటిని పేదవారి దగ్గరకు తెచ్చేందుకే ఈ బిల్లు అని అంటున్నారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా వక్ఫ్ ఆస్తుల్ని అన్యాక్రాంతం చేసి వారి సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారని, అలాంటి పనులకు ఇప్పుడు చెక్ పెట్టినట్టవుతుందని కేంద్రం వాదిస్తోంది.వక్ఫ్ బోర్డ్ ఆధీనంలో ఉన్న భూములను సరిగా వినియోగించుకుంటే వాటిపై ప్రతి ఏటా 1.2 లక్షల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందనేది సచార్ కమిటీ నివేదిక చెబుతోంది. కానీ ప్రస్తుతం కేవలం ఏడాదికి 200 కోట్ల రూపాయలు మాత్రమే ఆదాయం వస్తోందట. తాజా సవరణ వల్ల ముస్లిం సమాజానికి భారీ నష్టం తప్పదని విశ్లేషకులు అంటున్నారు. అందుకే, ప్రతిపక్షలు తమ వాదనను బలంగా వినిపిస్తున్నాయి.

# స్థానిక సంస్థల ఎన్నికల నమోదుకు అవకాశం




**హైదరాబాద్, ఏప్రిల్ 3, ( వెలుతురు )**
త్వరలో స్థానిక సంస్థల ఎన్నిక లకు నగారా మోగనుంది. ఎన్నికల సంఘం ఓటరు నమోదును నిరంతర ప్రక్రియగా చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ నాటికి కటాఫ్ తేదీని ఖరారు చేసి తుది ఓటరు జాబితాను ప్రకటించనుంది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 1 నుంచి 18 ఏళ్ళు నిండిన వారికి ఓటుగా నమోదుకు అవకాశం కల్పిస్తున్నారు.గతంలో ఓటర్ల నమోదుకు జనవరి1 తేదీ మాత్రమే ప్రామాణికంగా తీసుకునేవారు. సదరు తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారికి ఓటరుగా అర్హత లభించేది. సదరు విధానానికి స్వస్తి పలికారు. జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 తేదీలను సైతం ప్రామాణికంగా తీసుకోవాలని ఎన్నికల సంఘం నిర్దేశించింది. జాబితాలో లాజికల్ పొరపాట్లు, డెమోగ్రాఫికల్ పొరపాట్లను పూర్తిస్థాయిలో సవరించాలని అధికారులను ఎన్నికల సంఘం ఆదేశించింది.ఏప్రిల్ లో చేపట్టే కార్యక్రమాలకు సంబంధించి యంత్రాంగం సిద్ధమై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి తగు సూచనలు స్వీకరించడమే కాకుండా నమోదుకు సంబంధించిన నిబంధనలు వివరించారు. ఈ క్రమంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త ఓటర్లను నమోదు చేయించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ముఖ్యంగా గ్రామం, వార్డు, డివిజన్ స్థాయిలో ఉండే ఆయా పార్టీల నాయకులు తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ఓట్ల నమోదుపై దృష్టి సారిస్తున్నారు.అరచేతిలోనే ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. ముందుగా అధికారిక వెబ్ సైట్లోకి వెళ్లాలి. సర్వీస్ పోర్టల్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయాలి. అందులో మొబైల్ నంబర్ సెల్ఫ్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అనంతరం లాగిన్ అవ్వాలి. ఆన్లైన్లో కొత్త ఓటుకు రిజిస్ట్రేషన్ చేసు కోవడం, తప్పులను సరిచేసుకోవడానికి, ఓటు హక్కును ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి బదిలీ చేసుకోవడానికి, జాబితాలో రెండు ఓట్లు ఉంటే ఒకదాన్ని తొలగింపు, ఇతర అంశాలకు సంబంధించి వేర్వేరుగా ఫారం-6, ఫారం-7, ఫారం-8 కనిపిస్తాయి. వాటిలో మీకు కావాల్సిన దానిపై క్లిక్ చేసి అందులో పొందుపర్చాల్సిన వివరాలు నమోదు చేసి సబ్మిట్ చేయాలి. వివరాలు ఏఈఆర్వోకు వద్దకు వెళ్తాయి. పరిశీలించి ఆమోదిస్తారు.వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకోలేని పరిస్థితుల్లో మీ వద్ద ఉన్న మొబైల్లో https: voters. eci. gov. in యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి. దానిపై క్లిక్ చేయగానే పోర్టల్ ఓపెన్ అవుతుంది. కొత్తగా ఓటు నమోదు చేసుకోవచ్చు. జాబితాలో పేరుందా లేదా చూసుకునే అవకాశం కల్పించారు.ఓటరు గుర్తింపు కార్డు కావాలనుకునేవారు వెబ్ సైట్ లోకి వెళ్లాలి. అందులో ఈ-ఎపిక్ కార్డు డౌన్లోడ్ అని కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి మొబైల్, ఎపిక్ కార్డు నంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. గుర్తింపు కార్డుకు ఫోన్ నంబర్ అనుసంధానం అయితే ఓటీపీ వస్తుంది. లేకుంటే కాదు. ఫారం-8 ద్వారా ఫోన్ నంబర్ అనుసంధానం చేసుకోవచ్చు. తర్వాత గుర్తింపు కార్డును డౌన్లోడ్ చేసుకోవచ్చు.

ఏయే ఫారం.. ఎందుకంటే…

ఫారం-6: కొత్తగా ఓటరు నమోదు చేసుకునేందుకు ఈ దరఖాస్తును పూరించాలి. ఒక ఫొటో, వయసు నిర్ధారణ పత్రం(ఎస్సెస్సీ మెమో), చిరునామా ధ్రువీకరణ ఉండే కరెంట్ బిల్లు, నల్లా బిల్లు, ఇంటి పన్ను వంటి వాటిని జతచేయాలి.

ఫారం-6ఏ: విదేశాల్లో ఉన్న వారి కోసం ప్రత్యేకంగా ఫార్మాట్ రూపొందించారు. ఎన్నారైలకు రాష్ట్ర ఎన్నికల సంఘం 2018 నుంచి ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించింది.

ఫారం-7: ఓటరు జాబితాలో అభ్యంతరాలకు ఈ ఫారంను పూరించాలి. ఓటరు మరణించినా, ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డా వారిని జాబితా నుంచి తొలగించాలని ఈ పారం ద్వారా ఫిర్యాదు చేయొచ్చు.

ఫారం-8ఏ: పట్టణాల్లో చాలామంది ఒక కాలనీ నుంచి మరో కాలనీకి మారుతుంటారు. ఈ క్రమంలో ఓటు వేసేటప్పుడు ఇబ్బందులు పడుతుంటారు. వారి కోసం ఈ ఫారం ఉప యోగపడుతుంది. ఒక పోలింగ్ బూత్ నుంచి మరో సమీప పోలింగ్ బూత్ కు మారేందుకు దరఖాస్తు చేయాలి.ఇక ఓటరు నమోదు, ఎన్నికలకు సంబంధించి 1950 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. ఫిర్యాదు కూడా చేయొచ్చు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సేవలు అందిస్తారు. అంతేకాకుండా ఇంటర్ నెట్ నుంచి ఈమెయిల్ ద్వారా ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు.కరీంనగర్ జిల్లాలో ప్రస్తుతం 5,30337 మంది పురుషులు, 5.52.358 మంది మహిళలు, 61 ట్రాన్స్ జెండర్స్ మొత్తం 10,82,751 ఓటర్లు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు జాబితాలో మహిళలే ఎక్కువగా నమోదయ్యారు. ఈసారి సైతం వారి సంఖ్య పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. యువత.. ఓటు నమోదుకు ముందుకు రావాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## ఇన్ స్టంట్ బీర్ కేఫ్ లు...

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ( వెలుతురు)**
తెలంగాణ ప్రభుత్వానికి 11 ఏళ్లుగా మద్యం అమ్మకాలు మంచి ఆదాయమార్గంగా మారాయి. దీంతో ఎంత తాగితే అంత మంచిది అన్నట్లు పాలకులు కూడా మద్యం షాపులు పెంచుతున్నారు. అన్నిరకాల మద్యం అందుబాటులో ఉంచుతున్నారు. ఇక వేసవిలో బీర్ల ధరలు పెంచుతూ వస్తున్నాయి. దీంతో మద్యం అమ్మకాల్లో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచింది. ఇక తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఇన్‌స్టంట్ బీర్ కేఫ్‌ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలిస్తోందని సమాచారం. ఈ ఆలోచన ఇన్‌స్టంట్ కాఫీ షాపుల తరహాలో ఉంటుం., అంటే వినియోగదారులు త్వరగా బీర్‌ను పొందే విధంగా ఈ కేఫ్‌లు రూపొందించబడతాయి. ఈ పథకం ద్వారా ప్రభుత్వం తన ఆదాయాన్ని పెంచుకోవాలని భావిస్తోంది, ఎందుకంటే తెలంగాణలో బీర్ వినియోగం చాలా ఎక్కువగా ఉంది. నెలకు 45 లక్షల నుంచి 55 లక్షల కేసుల బీర్ అమ్ముడవుతుందని అధికారిక డేటా చెబుతోంది.ఈ కేఫ్‌లు సాధారణంగా రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా హైదరాబాద్ వంటి నగరాల్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇవి



మైక్రో బ్రూవరీలకు భిన్నంగా ఉంటాయి. మైక్రో బ్రూవరీలు బీర్‌ను ఉత్పత్తి చేస్తాయి, కానీ ఇన్‌స్టంట్ బీర్ కేఫ్‌లు డ్రాఫ్ట్ బీర్‌ను వేగంగా సరఫరా చేయడంపై దృష్టి సారిస్తాయి. ఈ కేఫ్‌లు యువత మరియు బీర్ ప్రియులను ఆకర్షించేలా ఆధునిక వాతావరణంతో రూపొందించబడతాయని అంచనా. అలాగే, ఈ కేఫ్‌లు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఉపాధి అవకాశాలు, ఆతిథ్య రంగంలో వృద్ధి వంటి ప్రయోజనాలను తీసుకురావచ్చు. 2025 ఫిబ్రవరిలో తెలంగాణ ప్రభుత్వం బీర్ ధరలను 15% పెంచింది. దీనివల్ల ఒక బాటిల్ ధర సుమారు రూ.30 నుంచి రూ.50 వరకు పెరిగింది. ఈ నేపథ్యంలో ఇన్‌స్టంట్ బీర్ కేఫ్‌లు వస్తే, ధరలు సరసమైన స్థాయిలో ఉంచే అవకాశం ఉంది, తద్వారా ఎక్కువ మంది వినియోగదారులను ఆకర్షించవచ్చు. అయితే, ఈ కేఫ్‌ల ఏర్పాటుకు సంబంధించిన అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

- తెలంగాణలో ఇప్పటికే 9 డిస్టిలరీలు, 6 బీర్ ఫ్యాక్టరీలు ఉన్నాయి, 51 కంపెనీలు 1,031 రకాల లిక్కర్ మరియు బీర్‌లను విక్రయిస్తున్నాయి.
- రాష్ట్రంలో 2,620 లిక్కర్ షాపులు, 1,117 బార్‌లు, పబ్‌లు ఉన్నాయి, ఇవి ఏటా రూ.36 వేల నుంచి రూ.40 వేల కోట్ల ఎక్సైజ్ రెవెన్యూను రాష్ట్రానికి అందిస్తున్నాయి.
- ఇన్‌స్టంట్ బీర్ కేఫ్‌లు వస్తే, వీటిలో స్థానికంగా తయారైన 50 బీర్ బ్రాండ్‌లు మరియు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే 36 బ్రాండ్‌లు అందుబాటులో ఉండవచ్చు.

# రాహుకేతు పూజలో పాల్గొన్న పూజాహెగ్డే

శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని సినీ నటి పూజా హెగ్డే దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి ఆమె రాహుకేతు సర్ప దోష నివారణ పూజలు చేశారు. అనంతరం శ్రీ వాయు లింగేశ్వర స్వామి సమేత శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక దేవిని దర్శించుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే అనతి కాలంలోనే దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించిన ఈ అమ్మడుకి ఇప్పుడు తెలుగు సినిమాలలో అవకాశాలు తగ్గాయి. ఎంత త్వరగా తెలుగులో మార్కెట్ వచ్చిందో అంతే త్వరగా తన ఫేమ్ కూడా పోగొట్టుకుందని చెప్పాలి. హెగ్డే దాదాపు రెండున్నరేళ్ల నుంచి తెలుగు సినిమాలో కనిపించలేదు. ఇక ఇలా తెలుగు సహా సౌత్ సినిమాల్లో కనుమరుగు అయిపోయింది అనుకున్న పూజా హెగ్డే, మళ్ళీ ఇపుడు వరుస సినిమాలు లైన్ లో పెట్టింది. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న 'రెట్రో' లో హీరోయిన్ గా కనిపిస్తుంది. అలాగే, రజినీకాంత్ 'కూలీ' సినిమాలో పూజా స్పెషల్ సాంగ్ చేయనుంది. రాఘవ లారెన్స్ 'కాంచన 4' మూవీలో కూడా నటించనున్నట్లు సమాచారం. అలాగే హిందీలో కూడా ఓ మూవీ చేస్తోంది. అయితే అవకాశాలు వచ్చాయి కానీ అవి ఎంతవరకు హిట్ అనేది విడుదల అయిన తర్వాత తెలుస్తుంది. దీంతో తాజాగా ఈ అమ్మడు తన కెరీర్ కోసం ప్రత్యేక పూజలో పాల్గొంటుంది. తాజాగా ఇవాళ పూజా హెగ్డే తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్ని స్వామి, అమ్మవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంది. దర్శనం అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులు శేష వస్త్రం తో సత్కరించి, వేద ఆశీర్వచనాలు... తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి.



# సిద్ధార్థ్....భాస్కర్ మధ్య గ్యాప్

## అదంతా సినిమాలో మామూలే అని వివరణ

సిద్ధార్థ్ జొన్నలగడ్డ హీరోగా నటిస్తూ, బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో 'జాక్' అనే సినిమా



రూపొందింది. ఈ నెల 10న విడుదల కానున్న ఈ చిత్రం చిత్రీకరణ సమయంలో వీరిద్దరి మధ్య గ్యాప్ పెరిగిందని, సిద్ధార్థ్, దర్శకత్వంలోనూ ఆసక్తి చూపిస్తూ సృజనాత్మక పనుల్లో ఎక్కువగా పాల్గొంటున్నాడని, ఇది భాస్కర్‌కు అసంతృప్తి కలిగించిందని, ఒక పాటను భాస్కర్ లేకుండా చిత్రీకరించారని సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వ్యాపించాయి. ట్రైలర్ విడుదల కార్యక్రమంలో సిద్ధార్థ్ మరియు భాస్కర్ ఈ అంశంపై స్పష్టత ఇచ్చేందుకు ప్రయత్నించారు. సినిమా అనేది టీం వర్క్ తో కూడిన పక్రియ, అందరూ చిత్రం కోసం శ్రమిస్తారు, తమ డిస్కషన్ గదిలోకి వెళ్తే అది ఒక యుద్ధ రంగంలా అనిపిస్తుందని, సినిమా కోసం తాము వాదించుకుంటాం, తిట్టుకుంటాం కొట్టుకునేదాకా వెళ్తాము, కానీ ఆ గది నుంచి బయటకు వచ్చిన తర్వాత అన్నీ మర్చిపోతామని భాస్కర్ అన్నారు. సిద్ధార్థ్‌కు అన్ని విషయాలపై లోతైన అవగాహన ఉందని, అది సినిమాకు ఒక బలంగా మారుతుందని, ఒక సన్నివేశాన్ని అతనికి అప్పగించి నిశ్చింతగా ఉండవచ్చని, కెమెరా వద్ద 'రోలింగ్..కట్' అని చెప్పడమే సరిపోతుందని భాస్కర్ అభిప్రాయపడ్డారు. సిద్ధార్థ్ కూడా గండిపేట వద్ద ఒక పాటను దర్శకుడు లేకుండా తీశామని, అయితే ఆ సమయంలో భాస్కర్ ఎడిటింగ్ పనుల్లో నిమగ్నమై ఉన్నారని అన్నారు, 'మీరు ఏసీ గదిలో పని చేయండి, మేము ఎండలో కష్టపడతాం' అని ఇద్దరూ సరదాగా మాట్లాడుకున్నామని, భాస్కర్‌కు తెలియకుండా లేదా ఆయన అనుమతి లేకుండా సాంగ్ షూట్ ఎలా సాధ్యమవుతుందని సిద్ధూ జొన్నలగడ్డ మీడియాను ప్రశ్నించారు.




# హిట్-3లో కార్తీ ఎంట్రెన్స్

అగ్ర కథానాయకుడు నాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమాలో తమిళ నటుడు కార్తీ అతిథి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. కొందరు ఏమో కార్తీ నానితో కలిసి కనిపిస్తాడని ప్రచారం చేస్తుండగా.. మరికొందరు కార్తీ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించవచ్చని అంటున్నారు. 'హిట్ 3' క్లైమాక్స్ లో కొత్త హీరో ఎంట్రీ ఇస్తాడని ఆ హీరో పాత్రలోనే కార్తీ రాబోతున్నాడని.. ఇది 'హిట్ 4' కి లీడ్ ఇస్తుందని కూడా టాక్ నడుస్తుంది. కాగా దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక హిట్ 3 విషయానికి వస్తే.. -క్రై-మ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌తో రానున్న ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నారు. కన్నడ బ్యూటీ- శ్రీనిధి శెట్టి ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఆ మధ్య రిలీజ్ చేసిన హిట్ 3 -ట్రైలర్ విశేషంగా ఆకట్టు-కుంది. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ గా వచ్చిన హిట్ 3 -ట్రైలర్ అందరిని ఆశ్చర్యపరిచింది. నేచురల్ స్టార్ కాస్త మోస్ట్ వైలెంట్ స్టార్ గా మారాడనే కామెంట్స్ వినిపించాయి. ఈ సినిమాలో నాని తో పాటి మరొక స్టార్ హీరో కూడా నటిస్తున్నాడట. కోలీవుడ్ స్టార్ హీరో అయిన కార్తీకి టాలీవుడ్ లో మంచి మార్కెట్ ఉంది. ఈ స్టార్ హీరో సినిమాలు తమిళ్ తో పాటు తెలుగులోను మంచి కలెక్షన్స్ రాబడతాయి. కాగా సర్దార్, వా వాతియార్ వంటి సినిమాలో పోలీస్






రోల్ లో అదరగొట్టిన కార్తీ ఇప్పుడు హిట్ 3 లో ఓ ముఖ్య పాత్రలో కనిపించబోతున్నాడని సమాచారం. త్వరాలోనే అందుకు సంబంధించి త్వరలోనే అధికారకే ప్రకటన రానుంది. భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ సినిమాను వరల్డ్ వైడ్ గా మే 9 న రిలీజ్ కానుంది




# ఆహాలో హోంటౌన్ వెబ్ సీరిస్


## పాతరోజులు గుర్తుకు వచ్చాయన్న రాజీవ్ కనకాల

రాజీవ్ కనకాల, ఝాన్సీ ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'హోం టౌన్' మనసుని హత్తుకునే కుటుంబ కథతో రూపొందింది. ఈ సిరీస్‌కు శ్రీకాంత్ దర్శకత్వం వహించారు. ఆహా వేదికగా శుక్రవారం నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం మీడియా వాళ్ల కోసం ప్రత్యేకంగా సిరీస్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాజీవ్ కనకాల మాట్లాడారు. ఇది తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సిరీస్ చూసిన తర్వాత ప్రేక్షకులకు చిన్ననాటి రోజులు గుర్తుకు వస్తాయన్నారు. మేము కూడా ఇప్పుడే ఈ సిరీస్‌ను పూర్తిగా చూశాం. కొన్ని ఎపిసోడ్స్ చూస్తుంటే 35 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయాను. నా చిన్ననాటి లవ్‌స్టోరీలు, స్నేహితులతో చేసిన అల్లరి అన్నీ గుర్తుకువస్తున్నాయి. నటీనటులందరూ చక్కగా యాక్ట్ చేశారు. శ్రీకాంత్ దీనిని ఎంతో హృద్యంగా రూపొందించారు. మాతోపాటు- సిరీస్ చూసిన వారి రియాక్షన్స్ చూసి ఆనందంగా అనిపించింది. సిరీస్‌ను రూపొందించడంలో నిర్మాత మాకెంతో సపోర్ట్‌గా నిలిచారని రాజీవ్ తెలిపారు. అనంతరం నిర్మాత నవీన్ మాట్లాడుతూ.. తర్వాత సంస్థ నుంచి వస్తోన్న వెబ్ సిరీస్ ఇది. అందులో యాక్ట్ చేసిన ముగ్గురు పిల్లలు ఓవర్ నైట్‌లో స్టార్స్ అయ్యారు. అదే ఇప్పుడు రిపీట్ కావాలని కోరుకుంటు-న్నా. ఈ సిరీస్‌లో రాజీవ్ గారి పాత్ర.. మొదటి నుంచి లాస్ట్ వరకూ ఉంటుంది. ఆ సిరీస్‌కు ఎంతటి పాపులారిటీ వచ్చిందో ఈ సిరీస్‌కూ వస్తుందని భావిస్తున్నా అని అన్నారు.

# స్పిరిట్‌లో రామ్‌గోపాల్ వర్మ ?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబోలో 'స్పిరిట్' అనే భారీ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా ? అని ఎదురుచూస్తున్నారు ఫ్యాన్స్. అయితే రీసెంట్ గా ఉగాది పండుగా వేడుకలలో పాల్గోన్న సందీప్ మాట్లాడుతూ.. ప్రభాస్ స్పిరిట్ సినిమా షూటింగ్‌ను మెక్సికోలో జరుపబోతున్నట్లు- ప్రకటించాడు. ఇంతకంటే ఏం అప్‌డేట్ ఇవ్వలేమని తెలిపాడు. ఇదిలా ఉంటే ఈ మూవీలో స్పెషల్ క్యారెక్టర్ చేయబోతున్నారనే వార్తలపై తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ స్పందించాడు. వర్మ ఇంతకు ముందు ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో స్పెషల్ క్యామియో చేసిన సంగతి తెలిసిందే. చీఫ్ చింటు అనే స్ట్రీట్ ఫుడ్ వ్యాపారిగా ఆయన ఈ మూవీలో కనిపించాడు. ఆయన కనిపించిన సీన్స్ కొద్ది సేపే అయిన థియటర్లో ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో సందీప్ రెడ్డి తీస్తున్న 'స్పిరిట్' సినిమాలోనూ ఆర్జీవీ నటిస్తారని టాక్ నడిచింది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వర్మ.. ప్రభాస్ తో మరోసారి కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం పై క్లారిటీ- ఇచ్చాడు.. ' 'స్పిరిట్' సినిమాలో నేను ఓ క్యారెక్టర్ ప్లే చేస్తున్నాననే వార్త చాలా రోజులుగా వింటు-న్నాను. కానీ ఇందులో ఏమాత్రం నిజం లేదు. ఎందుకంటే అసలు నేను సందీప్ వంగాని ఎప్పుడూ అడగలేదు. దాని గురించి నాకు ఏమీ తెలియదు. నాకు అశ్వినీ దత్, ప్రభాస్ తెలుసు. సరదాగా 'కల్కి' లో చేయమని అడిగారు.. చేశాను అంతే. దాని కోసం పెద్దగా ఆలోచించి చేసిందేమీ లేదు. కానీ 'కల్కి' సినిమాలో నా పాత్రకి జనాల నుంచి వచ్చిన రియాక్షన్ చూసి సర్ప్రైజ్ అయ్యాను' అని క్లారిటీ- ఇచ్చారు వర్మ.






# సినిమాలలో ఇంటర్నేషనల్ ప్లేయర్స్..

# ఒరిగేదేమి లేదుగా..!






రాను రాను సినిమాల స్టైల్ మారుతుంది. ఒకప్పుడు నటీనటులు మాత్రమే సినిమాలలో అద్భుతమైన నట ప్రదర్శన కనబరిచి ప్రేక్షకులని అలరించేవారు. కాని ఇప్పుడు వారికి తోడు ప్లేయర్స్ కూడా సినిమాలలో కనిపించి మెప్పించే ప్రయత్నం చేస్తున్నారు. అప్పట్లో అశ్విని నాచప్ప.. ఆ తర్వాత వివిఎస్ లక్ష్మణ్.. ఇలా పలువురు ప్లేయర్స్ సినిమాలలో నటించి అలరించారు. ఆ మధ్య వెంకటేష్ హీరోగా రూపొందిన గురులో నటించిన రితిక సింగ్ కూడా ప్రొఫెషనల్ బాక్సరే. అయితే ఇప్పుడు మన దర్శకులు ఇంటర్నేషనల్ ప్లేయర్స్ పై దృష్టి పెట్టారు. వారికి తమ సినిమాలో ఏదో ఒక క్యారెక్టర్ ఇచ్చి సినిమాపై హైప్ పెంచే ప్రయత్నం చేస్తున్నారు. అయితే సినిమాకి హైప్ అయితే వస్తుంది కాని రిజల్ట్ తేడా కొట్టడంతో మేకర్స్‌ని దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. ఇటీవల విడుదలైన రాబిన్ హుడ్ సినిమాలో డేవిడ్ వార్నర్ కీలక పాత్రలో నటించారు. ఈ క్యారెక్టర్ గురించి చాలా బిల్డప్ ఇవ్వడమే కాకుండా ప్రమోషన్స్ కోసం అతనిని చాలా వాడుకున్నారు. ఇవన్నీ చూసిన ప్రేక్షకులు సినిమాలో వార్నర్ పాత్ర చాలా కీలకంగా ఉంటుందేమో, చాలా సేపు కనిపించి అలరిస్తాడేమో అని అనుకున్నారు. కాని తీరా సినిమా చూస్తే వార్నర్ పాత్రకు స్కోప్ లేదు.. ఓ ఇంటర్నేషనల్ క్రికెటర్‌ను మరీ కమెడియన్‌లా చూపించడమేంటని తిట్టిపోస్తున్నారు. ఇక సినిమా కూడా పెద్దగా సక్సెస్ కాలేకపోయింది. మరోవైపు రెండేళ్ల కింద పూరీ జగన్నాథ్.. విజయ్ దేవరకొండ హీరోగా లైగర్ అనే సినిమా చేశారు. ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తోనే తెరకెక్కించారు. మరోవైపు ఈ సినిమా కోసం మైక్ టైసన్‌ని రంగంలోకి దింపారు. మా సినిమాలో టైసన్ ఉన్నాడంటూ చిత్ర బృందం బాగా ప్రమోట్ చేసుకుంది.. తీరా సినిమా విడుదలయ్యాక చూస్తే మైక్ టైసన్‌ను చాలా దారుణంగా చూపించారంటూ తిట్టిపోసారు. ఇంటర్నేషనల్ ప్లేయర్స్‌ని సినిమాలలోకి తీసుకొచ్చి వారి పరువు తీస్తున్నారు, ఇది మీకేమైన కరెక్ట్ అనిపిస్తుందా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి అప్పుడు టైసన్.. ఇప్పుడు వార్నర్.. అలా మన దర్శకుల దగ్గర బుక్ అయిపోయారు.

# జైలర్2 క్రేజీ అప్‌డేట్.. బాలయ్య, సూర్య మధ్య బీభత్సమైన సన్నివేశాలా?

సూపర్ స్టార్ రజినీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన జైలర్ చిత్రం మంచి విజయం సాధించడంతో ఇప్పుడు జైలర్ 2 చిత్రాన్ని మొదలు పెట్టారు. ఈ మూవీ షూటింగ్ ఇప్పుడు చెన్నైలో జరుగుతుంది. గత కొద్ది రోజులుగా ఈ మూవీకి సంబంధించి అనేక ఆసక్తికర విషయాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఇందులో పలువురు స్టార్ హీరోలు కూడా భాగం కానున్నారని ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే మోహన్ లాల్, శివరాజ్ కుమార్ లాంటి స్టార్లు గెస్ట్ అప్పియిన్స్ తో అదొరగొట్టనున్నారని చెప్పడంతో ఫ్యాన్స్ కి ఈ మూవీపై అంచనాలు పెరిగాయి.



ఇక ఇటీవల ఈ సినిమాలో చిరంజీవి, బాలయ్య ఇద్దరు కూడా నటించనున్నారని ప్రచారం జరిగింది. దీంతో తెలుగు ఫ్యాన్స్ ఈ వార్త నిజమైతే బాగుండు అని అనుకుంటున్నారు. అయితే జైలర్ 2 కోసం టాలీవుడ్ నుంచి నటసింహా బాలకృష్ణ పవర్ ఫుల్ రంగంలోకి దిగనున్నాడని, ఆయన తన పాత్రతో అదరగొట్టడం ఖాయం అంటున్నారు. బాలయ్య మాస్ ఇమేజ్ కి ఏ మాత్రం తగ్గకుండా తెరపై కనిపించినంత సేపు ఆయన పాత్రని విధ్వంసంగానే చూపించబోతున్నారని సమాచారం. తాజాగా మరో సంచలన నటుడి పేరు తెరపైకి వస్తోంది కోలీవుడ్ విలక్షణ నటుడు సూర్య కూడా ఇందులో ఓ కీలకపాత్ర పోషిస్తున్నట్లు టాక్ నడుస్తుంది. ఇందులో బాలయ్యది పాజిటివ్ రోల్ అని, సూర్యది నెగెటివ్ రోల్ అని అంటున్నారు. ఇద్దరి మధ్య భీకర యుద్ధం సాగనుందని, ఇది ఫ్యాన్స్‌కి మాంచి కిక్ ఇస్తుందనే టాక్ అయితే గట్టిగా నడుస్తుంది. ఇద్దరి మధ్య భారీ యాక్షన్ ప్లాన్ చేస్తే సూపర్ స్టార్ ఇమేజ్ సైతం కొట్టుకుపోయే పెర్ఫార్మెన్స్ తో అదర గొడతారు. నెల్సన్ ఆలోచనలు ఎలా ఉన్నాయో, ఏయే హీరోలతో ఈ ప్రాజెక్ట్‌ని మరింత ఇంట్రెస్టింగ్‌గా మారుస్తాడో అన్నది రానున్న రోజులలో తెలియనుంది.

## పవన్ కళ్యాణ్‌తో నాగబాబు భేటీ

- అన్నకు శుభాకాంక్షలు తెలిపిన తమ్ముడు



**అమరావతి,ఏప్రిల్3( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను గురువారం జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలో వీరిద్దరూ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అయితే, ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత నాగబాబుకు డిప్యూటీ సీఎం పవన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా, ఇటీవల ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఎన్నికైన కొణిదెల నాగబాబు.. ఏప్రిల్ 2వ తేదీ నాడు ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం నాడు మధ్యాహ్నం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబుకు మెగాస్టార్ చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ విధాన పరిషత్ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన తమ్ముడు నాగబాబుకి అన్నయ్య, వదిన ఆత్మీయ అభినందనలు, ఆశీస్సులు తెలియజేస్తున్నామని ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.

## హైకోర్టులోనూ కొనసాగిన విచారణ

- 7వతేదీకి వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్,ఏప్రిల్3( వెలుతురు):**
కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. 400 ఎకరాల్లో చెట్ల నరికివేత పనులు ఆపాలని దాఖలైన పిటిషన్లపై హైకోర్టు స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కేసు విచారణను ఈ నెల 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దని ఆదేశించిన కోర్టు.. అప్పటిలోగా కౌంటర్ దాఖలు చేయాలని సూచించింది. హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై కౌంటర్ దాఖలు చేసేందుకు ఏజీ హైకోర్టును గడువు కోరారు. ఈ మేరకు కోర్టు కేసును వాయిదా వేసింది. ఇదిలా ఉండగా.. ఈ భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టులోనూ విచారణ జరిగిన విషయం తెలిసిందే. సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉన్న 400 ఎకరాల్లోని చెట్లను నరికి వేస్తున్నారని.. అడ్డుకోవాలంటూ సుప్రీంకోర్టులోనూ పిటిషన్ దాఖలైంది. పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని పిటిషనర్ తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టును కోరారు. ప్రభుత్వం పనులు చేపడుతున్న స్థలాన్ని సందర్శించి నివేదిక ఇవ్వాలని హైకోర్టు రిజిస్ట్రార్‌ను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అప్పటి వరకు చెట్లను నరికివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ విషయంపై ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. దీనిపై హైకోర్టులో విచారణ జరుగుతోందని సుప్రీంకోర్టుకు తెలుపగా.. హైకోర్టులో జరిగే విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని జస్టిస్ బీర్ గవాయ్ స్పష్టం చేశారు.

## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

- విద్యార్థులకు అండగా ఉంటామన్న రఘునందన్

**హైదరాబాద్,ఏప్రిల్3( వెలుతురు):**
హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని బిజెపి ఎంపి రఘునందన్ రావు అన్నారు. ఓవైపు విద్యార్థులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. విద్యార్థులకు భాజపా అండగా ఉంటుందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ తీరుపై హెచ్‌సీయూ విద్యార్థుల పోరాట ఫలితంగానే కోర్టు తీర్పు వచ్చిందన్నారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం మేం కూడా పోరాడతాం. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నడుచుకోవాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లు- కొట్టవద్దని వాల్టా చట్టం చెబుతోంది. ఒక్క చెట్టు- కొట్టడానికే అనుమతి అవసరమైతే.. వందల చెట్లు ఎలా కొట్టారు? మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని అనుకున్న ప్రభుత్వానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ వంటిదని రఘునందన్ పేర్కొన్నారు.

## 400 ఎకరాల్లో చెట్ల నరికివేతపై స్టే

- సుప్రీం తీర్పు కనువిప్పు కావాలి
- మాజీమంత్రి హరీష్ రావు



**హైదరాబాద్,ఏప్రిల్3( వెలుతురు):**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల్లో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలకు ఇది చెంపపెట్టు లాంటిది అని తెలిపారు. నిన్న పార్టీ ఫిరాయింపుల విషయంలో మొట్టికాయలు, నేడు హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం అక్షింతలు వేసిందన్నారు. అధికారం ఉంది కదా అని ఏది పడితే అది చేస్తామంటే, చట్టం చూస్తూ ఊరుకోదు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పర్యావరణాన్ని కాపాడడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందినపుడు న్యాయస్థానం మార్గదర్శకంగా ఉండడం శుభ పరిణామం. ఇది విద్యార్థుల విజయం, పర్యావరణ ప్రేమికుల విజయం, సామాజిక వేత్తల విజయం. హెచ్‌సీయూ భూములు కాపాడుకునేందుకు ఎంతగానో పోరాటం చేసిన విద్యార్థులకు, తెలంగాణ సమాజానికి హరీశ్‌రావు అభినందనలు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను సుప్రీంకోర్టుకు పంపింది. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా కోర్టు చేర్చింది. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని కోర్టు ఆదేశించింది. ఇది చాలా తీవ్రమైన అంశం అని జస్టిస్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నెల 16న తదుపరి విచారణ చేపట్టనుంది.

# మంగళగిరిని అద్భుతంగా అభివృద్ధి చేస్తా

- క్రమంగా వరుసగా అభివృద్ధి కార్యక్రమాలు
- ఉండవల్లిలో మన ఇల్లు -మన లోకేష్ కార్యక్రమం
- దంపతులకు తొలిగా శాశ్వత నివాస పట్టా అందచేత
- అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని లోకేశ్ హామీ



**గుంటూరు,ఏప్రిల్3( వెలుతురు):**
యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి మండలం ఉండవల్లిలో సీతామహాలక్ష్మికి మంత్రి నారా లోకేష్ ఇంటి పట్టా అందించారు. గురువారం మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో మన ఇల్లు మన లోకేష్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రాజమండ్రి గోవిందు, సీతామహాలక్ష్మి దంపతులకు ఉండవల్లిలో తొలి శాశ్వత ఇంటి పట్టాను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుప్పం, హిందూపూర్ లాగా మంగళగిరిని టిడిపి కంచుకోటగా నిర్మిస్తానని అన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వంలో పేదలందరికీ ఉచితంగా ఇంటి పట్టాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న చోటే పట్టాలు ఇవ్వాలని కోరారు.. మొదటి విడతగా మూడు వేల మందికి ఇంటి పట్టాలు ఇస్తున్నామన్నారు. అయితే, తాను మొదటిసారి మంగళగిరిలో పోటీచేసి ఓడిపోయా.. మొదటి రోజు బాధపడినా మరుసటి రోజు నుంచి ప్రజల మనసులు గెలవాలని పని చెయ్యడం మొదలు పెట్టానని మంత్రి లోకేష్ వెల్లడించారు. 2024లో నన్ను గెలిపించాలని కోరా.. ఎవరూ ఊహించని విధంగా రికార్డు మెజారిటీతో నన్ను గెలిపించారు అని మంత్రి నారా లోకేష్ తెలిపారు. స్వచ్ఛ మంగళగిరి పేరుతో దేశంలో ఈ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా తయారు చేయాలని పని చేస్తున్నాను.. మంగళగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంగళగిరిలో అత్యంత ఆధునిక వసతులతో వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తాం.. ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారంతో అభివృద్ధి పనులు చేపడతానని అన్నారు. మంగళగిరి చేనేతలు, స్వర్ణకారుల కోసం ప్రత్యేక నిర్మాణాలు చేపడతామని నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో జేసీబీ పాలన పోయి పేదలకు పట్టాలిచ్చే ప్రభుత్వం వచ్చిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10నెలల్లో మంగళగిరిలో తొలి పట్టాకు శ్రీకారం చుట్టామన్నారు. లోకేష్ గెలిస్తే మంగళగిరిలో ఉన్న ఇళ్లు పీకేస్తారంటూ చేసిన అసత్య ప్రచారం నోర్లు 10 నెలల్లో మూయించామని తెలిపారు. మూడు దశల్లో అన్ని సమస్యలు పరిష్కారం చేసి తీరుతామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే కీలక హామీ మంగళగిరి నుంచి ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తొలిదశలో 3 వేల మందికి మంగళగిరిలోనే ఇళ్ల పట్టాలు, బట్టలు పెట్టి మరీ అందిస్తున్నామన్నారు.

అధికారంలో లేనప్పుడే సొంత ఖర్చులతో 26 సంక్షేమ పథకాలు అందచేశామని అన్నారు. స్వచ్ఛ మంగళగిరి పేరిట స్వచ్ఛతలో మంగళగిరి దేశంలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తున్నామన్నారు. ఇటీ-వల మంత్రివర్గంలో ఆమోదం పొందిన 100 పడకల ఆసుపత్రికి త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల సాయంతో 50కి పైగా పథకాలు మంగళగిరిలో అమలయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. అన్ని రంగాల్లో మంగళగిరిని నెంబర్ 1 స్థానంలో నిలబెట్టేందుకు స్థానిక ఎమ్మెల్యేగా కృషి చేస్తున్నానని తెలిపారు. రెడ్ బుక్ కోసం పోలీసులు పనిచేస్తే తప్పేముందని మంత్రి ప్రశ్నించారు. చట్టవిరుద్ధంగా పని చేసిన వారిని రెడ్ బుక్‌లో చేర్చుతామని నాడు చెప్పా.. ఇప్పుడు పోలీసులు చట్ట ప్రకారం పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పోయి తిరిగి అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోందన్నారు. రెడ్ బుక్ దెబ్బకి ఒకరికి గుండెపోటు వస్తే మరొకరు చెయ్యి విరకొట్టుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ కుట్రల పట్ల ప్రభుత్వంతో ప్రజలూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కుల, మత ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టడంలో వైసీపీ నేతలు ఆరితేరారని మండిపడ్డారు.

అందుకే ఫాస్టర్ ప్రవీణ్ మరణం దర్యాప్తుపై ఆయన కుటుంబసభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నా, వైసీపీ రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కుట్రలకు ఆ పార్టీ వెనుకాడదన్నారు. సొంత తల్లి, చెల్లికి సమాధానం చెప్పుకోలేని జగన్ ఇక ప్రజలకు ఏం చెప్తారని ప్రశ్నించారు. విజనరీ, పిజనరీకి తేడా ప్రజలు గమనిస్తున్నారన్నారు. విజనరీ భవిష్యత్తు తరాలు గురించి ఆలోచించి ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందిస్తారన్నారు. నాడు కంప్యూటర్‌లు అన్నం పెడతాయా అని విమర్శించిన వాళ్ళు ఉన్నారని అన్నారు. 90వ దశకంలో చంద్రబాబు ఏం చేశారో ఇప్పుడు చాలా మంది సమీక్షిస్తున్నారన్నారు. పీజనరీ చూపు ఎప్పుడు జైలు వైపు, విధ్వంసం వైపే ఉంటు-ంది కాబట్టి పీ4 ఫలాలు తెలియవంటూ మంత్రి లోకేష్ వ్యాఖ్యలు చేశారు. కాగా.. మంగళగిరిలో దశాబ్దాల సమస్యకు 10 నెలల్లో పరిష్కారం చూపారు మంత్రి లోకేష్. మొదటి విడతలో ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న 3 వేలమందికి శాశ్వత పట్టాలు అందజేయనున్నారు. స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందచేసేలా లోకేష్ ప్రణాళికలు రూపొందించారు. 12వ తేదీ వరకు నియోజకవర్గంలో మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమాన్ని మంత్రి లోకేష్ స్వయంగా చేపట్టనున్నారు.

# వైసీపీ తాడేపల్లి ఆఫీస్ ఫర్ రెంట్...




**విజయవాడ, ఏప్రిల్ 3, ( వెలుతురు)**
వైనాట్ 175. ముప్పై ఏళ్ల పాటు అధికారంలో మనమే ఉంటాం. జీవితాంతపు అధ్యక్షుడ్ని నేనే. నాకెవ్వరూ అక్కర్లేదు. నాకు నేనే రాజూ మంత్రి.. అంటూ ఇటు బంధు వర్గాన్ని అటు కార్యవర్గాన్ని లెక్కలేనట్టుగా వ్యవహరించిన వైసీపీ అధినేత జగన్ పరిస్థితి ఏంటో చెప్పడానికి ఇదొక్కటి చాలట. ఈ బిల్డింగ్ కి ఆ %టూలెటు% బోర్డు పెట్టేశారు. ఇదీ ప్రస్తుతం వైసీపీ గురించి వినిపించే మాట. తాజాగా ఈ లిస్టులోకి మరో డైమండ్ లాంటి సీనొచ్చి చేరింది.. ఈ టూలెట్ బోర్డును గమనించారుగా.. ఇది సాదా సీదా బిల్డింగ్ కి వేలాడుతున్న టులెట్ బోర్డు కాదు. ఒకప్పుడు 151 సీట్లతో రాష్ట్ర రాజకీయాలనే శాసించిన ఫ్యాను పార్టీ కేంద్ర కార్యాలయంగా పని చేసిన భవనం. ఇదీ ప్రస్తుతం దీని ముందు కనిపిస్తోన్న దృశ్యం. అదేంటి అధికారంలో ఉండగా.. అంతా మాదే అన్నారుగా. ఇటు పార్టీకి పర్మినెంట్ అధ్యక్షుడ్ని నేనే అనడంతో పాటు, అటు రాష్ట్రాన్ని శాశ్వతంగా పాలించేది కూడా నేనే.. అంటూ వీర ధీర శూర రేంజ్ లో పలికిన డైలాగులేమై పోయాయి? అంటూ ఒక్కొక్కరూ ఈ బోర్డు చూసినంతనే నోళ్లు నొక్కుకుంటున్నారట. 151లోంచి ఐదు ఎగిరిపోయే సరికి.. ఏకంగా ఇక్కడి నుంచి పార్టీ కూడా ఎగిరిపోయిందా? ఇదెక్కడి విడ్డూరం. ఇది దేనికి సంకేతం? అయినా పార్టీ ఆఫీసు ను కూడా కొనసాగించలేక పోతే ఎలా? దీన్నెలా అర్థం చేసుకోవాలి? వచ్చే రోజుల్లో పార్టీకి కూడా ఇలాగే టులెట్ పెట్టేస్తారన్న అర్థం రాదా.. హవ్వ హవ్వ అంటూ ఈ సీన్ చూసిన వెంటనే.. ఘాటైన వ్యాఖ్యానాలే చేస్తున్నారట. తాడేపల్లి బైపాస్ లో మెయిన్ రోడ్డుపై ఉన్న ఈ ఆఫీసు వచ్చి పోయే కార్యకర్తలతో ఎంతో కోలాహాలంగా ఉండేది. తమ తమ ఇబ్బందులు చెప్పుకునేందుకు ఇదొక వేదికగా నిలిచేది. పార్టీ ఓటమి తర్వాత వాస్తు కలసి రాలేదనో లేక అద్దె కట్టడం ఎందుకనుకున్నారో ఏమో తెలీదు కానీ.. ఇక్కడి నుంచి అధినేత జగన్ అయితే పార్టీ జెండా పీకేశారట. పార్టీ కార్యాలయం ఇక్కడి నుంచి ఖాళీ చేయించి.. క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేశారట. మరికనేం.. పార్టీ ఆఫీసైతే ఎక్కడో ఒక చోట ఉండనైతే ఉందిగా అంటూ అనుకోడానికి వీలు లేకుండా పోతోందట. కారణం ఇక్కడికి వెళ్లాలంటేనే సెక్యూరిటీ ప్రాబ్లం. ఒక వేళ వెళ్లినా తమ గోడు వినేందుకు ఏ ఒక్కరూ ఉండరన్న నిర్వేదం. ఇక్కడి నుంచి జగన్ తన పార్టీ ఆఫీసు తీసెయ్యడంతో ఈ భవనానికి టులెట్ బోర్డు పెట్టారు యజమాని. అంతే కాదు.. అద్దె కూడా బకాయి పడ్డట్టు సమాచారం. మరి అధికారంలో ఉన్న ఇన్నాళ్ల పాటు వెనకేసింది ఏమై పోయింది? కనీసం పార్టీ ఆఫీసు రెంటు కూడా కట్టకుంటే పరిస్థితేంటి? కార్యకర్తల్లోకి ఇదెలాంటి సందేశాన్ని తీస్కుళుతుంది? మరీ ఇంత దివాలాకోరు తనమేంటని గుసగుసలాడుతోన్నారట ఫ్యాను పార్టీ కేడర్. పార్టీ అధికారం లేక పోవడంతో ఆఫీసు రెంటు కూడా కట్టినంత స్వార్ధ పరుడు జగన్. అలాంటివాడు తమకు ఇంకెలాంటి న్యాయం చేస్తారు? ఇవాళ పార్టీ ఆఫీసు తీసేశాడు. వచ్చే రోజుల్లో పార్టీ తీసెయ్యడన్న గ్యారంటీ ఏంటీ? అన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారట.. కార్యకర్తలు. అధికారమున్న రోజుల్లో ముప్పై ఏళ్లు మనమే అధికారంలో ఉంటామని బీరాలు పలికిన జగన్.. నేడిలాంటి దుస్థితికి చేరుకోవడంతో ఏమనాలో అర్థం కావడం లేదట సగటు కార్యకర్తకు. ఔన్లే.. పార్టీ పేరు చూస్తే శివకుమార్ అనే ఒకరు పెట్టింది. కార్యాలయం చూస్తే అద్దెకున్నది. అంటే పార్టీ మనది కాదు. ఇక అదుండే భవనమూ మనది కాదు. ఇంకేముందిక్కడ.. ఏమున్నదన్నో.. అంటూ ఆర్ నారాయణమూర్తి పాట పాడుకుంటూ పొలోమని తిరిగెళ్లిపోతున్నారట కార్యకర్తలు..

## హెచ్ సీ యూలో ఏం జరుగుతోంది

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ( వెలుతురు)**
ప్రభుత్వం చాలా క్లియర్‌గా చెబుతోంది. కంచ గచ్చిబౌలిలోని ఆ 400 ఎకరాలు సర్కారువేనని. అయినా, HCU తిరకాసు పెడుతోంది. విద్యార్థి సంఘాలు రెచ్చిపోతున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ మరింత అగ్గి రాజేస్తున్నాయి. మంగళవారం ఆందోళనలు, అరెస్టులతో వర్సిటీ ఉద్రిక్తంగా మారింది. HCU దగ్గరికి వెళ్లకుండా రాజకీయ పార్టీల నేతలను ఉదయం నుంచే పోలీసులు అడ్డుకున్నారు. హైదర్‌గూడ MLA క్వార్టర్స్‌లోనే బీజేపీ ఎమ్మెల్యేలను హౌజ్ అరెస్ట్ చేశారు. మహేశ్వర్‌రెడ్డి, పాయల్ శంకర్ తదితరులు పోలీసులతో గొడవకు దిగినా.. వారిని కంట్రోల్ చేశారు. అటు.. కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి దగ్గర కూడా పోలీసులు భారీగా మోహరించారు. బడా లీడర్లను ఇంటి నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నా.. ద్వితీయ శ్రేణి నాయకులు మాత్రం HCU కు భారీ సంఖ్యలో చేరుకున్నారు. బీజేవైఎం నేతలు వర్సిటీ గేటు ముందు ఆందోళనకు దిగారు. జంతు ప్రేమికుడిని అంటూ బీజేపీ నేత చికోటి ప్రవీణ్ తన అనుచరులతో హెచ్‌సీయూ ముందు హంగామా చేశారు. పోలీసులు వారందరినీ అదుపులోకి తీసుకుని వేరే వేరే పోలీస్ స్టేషన్లకు తరలించారు. యూనివర్సిటీ ముందు పెద్ద సంఖ్యలో పోలీసులు కాపలా కాస్తున్నారు. మరోవైపు, 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం హైకోర్టును చేరింది. ఆ భూమిని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలంటూ 'వట ఫౌండేషన్' కోర్టులో పిల్ వేసింది. ఇలా.. ఆ భూములపై పెద్ద స్థాయిలో రచ్చ నడుస్తోంది. వరుస పరిణామాలపై కాంగ్రెస్ సర్కారు సీరియస్‌గా ఉంది. అభివృద్ధి కోసం, ఐటీ కంపెనీల కోసం ప్రభుత్వ భూమిని అమ్మితే ఇంతలా రచ్చ చేయడం ఏంటని ముఖ్యమంత్రి మండిపడుతున్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం భూములు అమ్మలేదా? అని నిలదీస్తున్నారు. సెంట్రల్ యూనివర్సిటీ కేంద్రం పరిధిలో ఉంది కాబట్టి.. బీజేపీ పార్టీ ఈ ఇష్యూను కావాలనే రచ్చ చేస్తోందని తప్పుబడుతున్నారు. ఆ 400 ఎకరాలు గవర్నమెంట్ ల్యాండేనని పక్కాగా పత్రాలు, ఆధారాలు చూపిస్తున్నా ఇంకా ఈ గొడవేందని ఫైర్ అవుతున్నారు. సర్కారుకు సపోర్ట్‌గా కాంగ్రెస్ నేతలు సైతం గొంతు విప్పుతున్నారు. బీఆర్ఎస్, బీజేపీలు ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారంటూ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. 2004లో ఉమ్మడి ఏపీకి సీఎంగా ఉన్న చంద్రబాబు ఆ 400 ఎకరాల భూమిని IMG సంస్థకు కేటాయించారు. ముఖ్యమంత్రులు మారినా ఆ ల్యాండ్ IMG వద్దే ఉంది. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక.. సుప్రీంకోర్టులో పోరాడి ప్రభుత్వ భూమిని తిరిగి దక్కించుకున్నారు. 20 ఏళ్లుగా భూమి వివాదంలో ఉంది కాబట్టి అక్కడ చెట్లు పెరిగాయి. అంతే కానీ అవి అటవీ భూములు కాదని.. కావాలనే ప్రతిపక్ష పార్టీలు తప్పుదారి పట్టిస్తున్నాయని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. జింక చనిపోయిందని ఫేక్ పోస్టులు పెట్టి.. ఆ తర్వాత ట్వీట్లు డిలీట్ చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో అభివృద్ధిని ఆపే ప్రయత్నం చేస్తున్నారని.. పర్యావరణ వేత్తలను తప్పుదారి పట్టిస్తున్నారు ఆరోపించారు. హెచ్‌సీయూ కేంద్రం చేతిలో ఉంది కాబట్టి.. వర్సిటీ రిజిస్ట్రార్ బీజేపీ పెద్దలు చెప్పినట్టు చేస్తున్నారని ఎంపీ చామల విమర్శించారు. 400 ఎకరాల భూమిని యూనివర్సిటీ భూమిగా చెబుతూ విద్యార్థులను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com